ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 9 : సంచిక 68 | విజయవాడ, సెప్టెంబరు 8, 1968 అదివారం | 8 పేజీలు : 15 పైసలు



సుభిక్షమైన పంటలకు! అధిక లాభాలకు!
గ్రోమోర్ ఎరువులు ఫోన్ నెం. 28260
మీకు కావలసిన గ్రోమోర్ ఎరువులు ఈ పోర్టు ప్రదర్శించే మా రిప్రెజెంటేటివ్‌తో నేరే సంప్రదించండి.
కోరమండల్ గ్రోమోర్ ఎరువులు

తూర్పు యూరప్ పరిణామాలపట్ల అమెరికా ఆందోళన

ఆ ప్రాంతంలో సంభవిస్తున్న సంఘటనలను ఆసక్తితో పరిశీలిస్తున్నట్లు ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 7—

తూర్పు యూరప్ పరిణామాలపట్ల అమెరికా ఆందోళన చెందుతున్నదని ప్రెసిడెంట్ జాన్సన్ వెల్లడించారు. ఆ ప్రాంతంలో సంభవిస్తున్న సంఘటనలను ఆసక్తితో పరిశీలిస్తున్నట్లు కూడా ఆయన వివరించారు

జాన్ ఆండోనియో ప్రసంగం అనంతరం తూర్పు యూరప్ పరిణామాలపై రష్యా ఏదైనా హామీనిచ్చిందా అని పత్రికా విలేకరులు ప్రెసిడెంట్ జాన్సన్‌ను ప్రశ్నించారు.

"తూర్పు యూరప్ పరిణామాలు మాకు తీవ్రమైన ఆందోళన కలిగించినవి" అని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

"జాన్ ఆండోనియో ప్రసంగం అనంతరం మాకు హామీనివ్వడం జరిగింది. అయినప్పటికి ఆ ప్రాంతంలో జరిగే పరిణామాలను ఆసక్తితో పరిశీలిస్తున్నాము" అని ప్రెసిడెంట్ జాన్సన్ అన్నారు.

చెకోస్లొవాకియాపై దాడి జరిగినట్టు తూర్పు యూరప్‌లో మరేదేశం పైన దాడి జరపడం ఎట్ల ప్రెసిడెంట్ జాన్సన్ జాన్ ఆండోనియో ప్రసంగంలో రష్యాను తీవ్రంగా హెచ్చరించారు.

అన్యాక్రాంత వ్యాప్తి పరిమితం చేసే లక్ష్యంతో రష్యాతో శిఖరాగ్ర స్థాయిలో సంప్రతింపులు జరపాలని ప్రెసిడెంట్ జాన్సన్ నిర్ణయం గైకొన్నారని, అయితే చెకోస్లొవాకియాపై రష్యా దాడి జరపడంతో ఇట్టి సమావేశం జరిగి అవకాశం దెబ్బతిన్నదని తెలుస్తున్నది.

అయితే ఇంకా తుది నిర్ణయం జరగలేదని దౌత్యవర్గాలవారు అంటున్నారు.

జినీవాలో శిఖరాగ్రసభ

ప్రెసిడెంట్ జాన్సన్ ప్రధాని కోసిగిన్ శిఖరాగ్ర సమావేశం ఏర్పాటుచేయడం గురించి మాస్కో పరిశీలిస్తున్నట్టు తెలుస్తున్నది.

చెకోస్లొవాకియాపై జరిగిన దాడివంటిది పునరావృత్తంకాదని రష్యా హామీ

మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం సమస్య

భోపాల్‌లో శ్రీ సాదిక్ అలీ చర్చలు

భోపాల్, సెప్టెంబరు 7— మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో మార్పు తీసుకురావాలనే ప్రతిపాదనపై కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడు పెక్కు మంది రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు జరిపారు.

ఈ సమస్యపై శ్రీ సాదిక్ అలీ పార్టీ నాయకుల అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో శ్రీ శ్యామచరణ్ శుక్లా ముందుగు శ్రీ సాదిక్ అలీని కలుసుకున్నారు

ఆయన తరువాత మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి పి మిశ్రా అనుయాయులు శ్రీ సాదిక్ అలీతో చర్చలు జరిపారు.

పార్టీ నాయకత్వంలో మార్పు తీసుకురావాలనే దృఢ సంకల్పంతో వున్నట్టు శ్రీ డి పి. మిశ్రా అనుయాయుల ప్రతినిధి వ్యక్తిగతంవారితో మాట్లాడుతూ తెలిపారు.

మహబూబాబాద్ పంచాయతీ సమితి ఒకటవ స్థాయి సంఘం ఇటీవల సమావేశమై పశువుల మందుల సమిత్తం ఏడు వేల రూపాయలు, ఉత్తమ వ్యవసాయదారులకు బహుమతులు యిచ్చేందుకు రెండు వందలు మంజూరు చేసింది.

నల్గురు మిజో దుండగుల లొంగుబాటు

షిల్లాంగ్, సెప్టెంబర్ 7— అస్సాంలోని మిజో కొండ జిల్లా తూర్పు ప్రాంతంలోని ఖార్యులియాన్‌వద్ద భద్రతా దళాలకు అయిదవ లేదీన నల్గురు మిజో నాయకులు లొంగిపోయారు.

లొంగిపోయిన వారిలో ఒక మిజో తిరుగుబాటుదారుల వర్కింగ్ కమిటీ సభ్యుడు దలియానా మిజో తిరుగుబాటుదారుల పరిపాలనా యంత్రాంగంలో డిప్యూటీ కమిషనర్‌గా చెప్పబడుతున్న లుంగ్లూలా, రెవిన్యూ ఉద్యోగి ఖానాలియా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ధాంధువామా అనే అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

దేశంపై ఆంధ్రప్రదేశ్ దుర్భిక్షం ప్రభావం

ఈఏడాది బియ్యం ఉత్పత్తి నూటికి నలభై వంతులు తగ్గగలదని కె. ఎల్. రావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) రాజమండ్రి, సెప్టెంబర్ 7—

ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినందువల్ల ఇండియాలో మొత్తం బియ్యం ఉత్పత్తిలో సుమారు 40శాతం మేరకు తగ్గుదల వుండగలదని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్ రావు నే డిక్కడ తెలియజేశారు.

రాష్ట్రంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులేర్పడిన దృష్ట్యా సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి కేంద్రం నుంచి వెంటనే సహాయం లభ్యం కాగలదని డాక్టర్ కె. ఎల్. రావు సూచించారు.

డాక్టర్ కె.ఎల్. రావు ప్రస్తుతం రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో పర్యటిస్తున్నారు.

విశాఖపట్నంలోని దిగువ ప్రాంతాలలో ప్రస్తుత పంటలకు వివరీతంగా నష్టం వాటిల్లినట్టు ఆయన చెప్పారు.

తూర్పు గోదావరి జిల్లాలో తమ పర్యటన అనుభవాలను వివరిస్తూ జిల్లాలో అన్ని జలాధారాలు ఎండిపోయినట్టు, పరిణామంగా మంచినీటికి కూడా కొరత ఏర్పడినట్టు డాక్టర్ రావు వివరించారు.

డాక్టర్ కె. ఎల్. రావు ధవళేశ్వరం రాక

డాక్టర్ కె. ఎల్. రావు నిన్నరాత్రి విశాఖపట్నం నుంచి కారులో ధవళేశ్వరం వచ్చారు, నేడు ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ, పెక్కు ప్రాంతాలలో అనావృష్టివల్ల నాట్లు కూడా ఎడలేకని ఆయన చెప్పారు.

ఈ ఏడాదిలో రాష్ట్రంలో ఇటీవల ఎన్నడూ కనీవినీ ఎరుగనివిధంగా క్లిష్టంగా వుండగలదని, ముఖ్యంగా విశాఖలో ఏర్పడిన స్థితి తీవ్రంగా వుండగలదని డాక్టర్ రావు చెప్పారు.

విశాఖపట్నానికి గోదావరి నీరు

గోదావరి నది నుంచి త్రాగునీరు

(మిగతా 7 వ పేజీలో)

స్వాజీల్యాండ్ రాజు సౌభుజా సతీమణులు

112 మంది స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారట

బిజినే, స్వాజీల్యాండ్ సెప్టెంబర్ 7 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో స్వాజీల్యాండ్ రాజు సౌభుజా సతీమణులు 112 మంది. 60 వేల మంది ప్రజల సమక్షంలో పెరేడ్ జరుపుతూ జాతీయ స్పోర్ట్స్ స్టేడియంలో ఆశీసులయ్యారు.

వారంతా కార్లలో వచ్చారు. తరువాత అందరూ ఒకేరకం దుస్తులను ధరించి (నీలి, ఆరంజి రంగు వస్త్రాలు) ఒకరి వెనుక ఒకరు నడుచు వారికి కేటాయించిన సీట్లలో ఆశీసులయ్యారు.

శ్రీ కె. ఎల్. రావుకు నోటీసు

రాజమండ్రి, సెప్టెంబర్ 7— కేంద్ర ఇరిగేషన్‌శాఖ స్టేట్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుకు నేడు నోటీసు చేసింది. రెండురోజుల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవలసిందిగా డాక్టర్లు సలహాయిచ్చారు.

రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాలలో డాక్టర్ రావు పర్యటిస్తున్నారు. ఆయనను కేంద్ర మాజీమంత్రి డాక్టర్ డి.ఎస్. రాజు పరీక్షించారు.

11 కోట్లతో నిర్మించిన థర్మల్ విద్యుత్ కేంద్రం

పంకిపద్ద ప్రధానిచే ప్రారంభోత్సవం

యుగోస్లావ్ సహకారానికి శ్రీమతి గాంధి అభినందన

కాన్పూర్, సెప్టెంబరు 7—

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడకు 20 మైళ్ళ దూరంలో వున్న పంకిథర్మల్ విద్యుత్ కేంద్రానికి నేడు ప్రారంభోత్సవం చేశారు

ఈ విద్యుత్ కేంద్రాన్ని 220 కె. వి. గ్రిడ్ సబ్‌స్టేషన్‌ను 11.8 కోట్ల వ్యయంతో నిర్మించారు.

ఈ పథకాన్ని యుగోస్లావియా సహకారంతో అమలుజరిపారు, కాన్పూరు ప్రాంతంలోని పరిశ్రమలకు, రైల్వేవిద్యుదీకరణకు ఈ పథకంనుంచి విద్యుచ్ఛక్తి సమకూరగలదు.

ప్రధాని ఇందిరా గాంధి ఇంజనీర్లను, కార్మికులను అభినందించారు. ఆమె యుగోస్లావియా సహాయానికి ప్రెసిడెంట్ టిటోకు ధన్యవాదాలు తెలిపారు.

ఇండో యుగోస్లావియా సంబంధాలలో ఇది చరిత్రాత్మక ముఖ ఘట్టం అని ఆమె అభివర్ణించారు.

రాష్ట్రప్రభుత్వాల ఋణాలకు వసూళ్ళ ముగింపు

బొంబాయి, సెప్టెంబరు 7— కేరళ రాష్ట్రప్రభుత్వం అయిదుకోట్ల ఋణం నేడు పూర్తిగా వసూలుకాగా, విరాళాలసేకరణను నిలుపుదలచేసినట్టు రిజర్వుబ్యాంకు ప్రకటించింది.

దీనితో మొత్తం 116.50 కోట్ల రూపాయలమేరకు 15 రాష్ట్రప్రభుత్వాలు ప్రజల నుంచి సేకరించిన ఋణాలకు విరాళాల వసూళ్ళు పూర్తి అయ్యాయి.

ఉస్మానియా మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ సస్పెన్షన్

విద్యార్థుల ఎన్నికలో అవినీతి చర్యలకు పాల్పడినారన్న ఆరోపణలపై

('ఆంధ్రజ్యోతి' ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 7—

వైద్య కళాశాలలో విద్యార్థులను చేర్చుకొనడంలో అవినీతి చర్యలకు పాల్పడినారన్న ఆరోపణలపై ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆఫీసు సూపరింటెండెంట్‌ను సస్పెండ్ చేశారు

ఈ విషయాన్ని ఆరోగ్యశాఖ డైరెక్టర్ బి. భూషణరావు పత్రికా గోష్ఠిలో ప్రకటిస్తూ వైద్య కళాశాలలో ప్రవేశానికి విద్యార్థులు పెట్టుకొన్న దరఖాస్తులను తిరిగి పరిశీలించడానికి సర్వీసెస్ అడిషనల్ డైరెక్టర్ అధ్యక్షతన ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేసినట్టు చెప్పారు.

ఈ కమిటీలో డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ సెక్రటరీ సభ్యులుగా వుంటారు. ఇంతకుముందు ప్రకటించిన తాత్కాలిక జాబితాను రద్దు చేశారు. ఈ ఏడాది 300 సీట్లకు మూడువేల దరఖాస్తులు వచ్చినవి.

సస్పెండ్ చేయబడిన ఆఫీసు సూపరింటెండెంట్‌పై ఆరోపణలను అవి పీఠి నిరోధక శాఖ దర్యాప్తు చేస్తుంది.

మెడికల్ కాలేజీలో ప్రవేశానికి పెట్టుకొన్న అభ్యర్థుల మార్కులను తారుమారు చేయడానికి ఒకముఠా ఏర్పడినట్టు ఆ ఆరోపణలలో పేర్కొన్నారు.

శాసనసభ్యుల నుంచి కులానికి సంబంధించిన దొంగ సర్టిఫికెట్లు కూడా కొంత మంది తీసుకొన్నట్టు కనుగొన్నారు.





1968 సెప్టెంబర్ 8 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద బహుళ విదియ
విదియ: రా॥ 3.37 ఉత్తరాభాద్ర: రా॥ 3.14
వర్జ్యం: సా॥ 12.16 నుంచి 1.56 వరకు

1968 సెప్టెంబర్ 9 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
భాద్రపద బహుళ తదియ
తదియ తె॥ 4.33 రేవతి తె॥ 4.46
వర్జ్యం: సా॥ 4.00 నుంచి 5.42 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మధ్యప్రదేశ్ కాంగ్రెసు

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటీ ఒక పెద్దసమస్యగా, కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి ఒక తలనొప్పిగా తయారైంది పోటీని వారించాలని అధిష్ఠాన వర్గం యత్నిస్తున్నట్టు కనబడుతుంది

లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఆదివారం నాడు జరగవలసివుంది దీన్ని వాయిదావేసే విషయమై అధిష్ఠాన వర్గం ఆలోచిస్తున్నదట అంటే పోటీని వారించి, ఎన్నికను ఏకగ్రీవంగా జరిపించడానికి ప్రయత్నించనున్నదనే అర్థం చేసుకోవాలి.

ఇది సాధ్యమైతే మంచిదే కాని, పార్టీ సభ్యులను బలవంతాన ఒప్పించి ఏకగ్రీవాభిప్రాయాన్ని సాధించామంటే సాధించామనుకోవడం అంత మంచి పద్ధతికాదు పార్టీలో విభేదాలున్న మాట నిజమైనప్పుడు నాయకత్వానికి పోటీ జరిగిందా, లేక ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందా అనేది అర్థంలేని విషయం

పార్టీ ప్రస్తుత నాయకుడైన శ్రీ ఎస్. సి. శుక్లాపట్ల ఎక్కువమంది సభ్యులలో వైముఖ్యం వున్నట్టు తోస్తుంది 122 మంది సభ్యులుగల లెజిస్లేచర్ పార్టీలో 75 మంది కొత్త నాయకుని ఎన్నుకోవాలని భావిస్తున్నట్టు స్పష్టమైంది వీరిందరు శ్రీ డి. పి. మిశ్రా నాయకత్వానికి అనుకూలంగా వున్నట్టే భావించవచ్చు. అటువంటి సందర్భంలో ఆయన తిరిగి నాయకత్వం వహించడానికి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి అభ్యంతరం వుండనక్కరలేదు

సమర్థుడైన ముఖ్యమంత్రిగా శ్రీ డి. పి. మిశ్రా పేరు తెచ్చుకున్నారు ఆయన పరిపాలనా కాలంలో ఆశ్రిత పక్షపాతం, లంచగొండితనం, ఇతరవిధాల అవినీతి అంతగా కానవచ్చేది కాదని ప్రతీతి అయితే, ఆయన పతనానికి కారణమైన లోపం ఒకటి లేకపోలేదు వ్యక్తిగా ఆయన చాలా అహంకారి అని చెబుతారు పార్టీ సభ్యులనే కాదు, తోటి మంత్రులను కూడా ఆయన చులకనగా, నిరసనగా చూసేవాడట మంత్రులకైనా ఆయన దర్శనం సులభంగా దొరికేదికాదట సీజర్ పతనానికి అతని అహంకారం కారణమైనట్టు శ్రీ మిశ్రా అధికారచ్యుతుడు కావడానికి ఆయన అహంకారమే కారణమైనదని అంటారు

ఈ విషయం శ్రీ డి. పి. మిశ్రాకు కూడా ఈ పాటికి తెలిసేవుండాలి అధికారంలో లేని ఈ ఏడాది కాలంలో ఆయన ఆత్మశోధన చేసుకుని తన లోపాలను గ్రహించి వుండవచ్చు ఆయన ప్రస్తుతం నాయకత్వాన్ని స్వీకరించడానికి అంతగా ఉబలాట పడడంలేదు రాజా నరేష్‌చంద్రసింగ్‌ను ఒప్పించడానికి ఆయన యత్నించారు కాని ఆయన ఏకగ్రీవంగా తనను ఎన్నుకుంటేనే నాయకత్వానికి అంగీకరించగలనంటున్నారట ఈపరిస్థితిలో బహుశా శ్రీ మిశ్రా. శ్రీ శుక్లా మధ్య పోటీ తప్పకపోవచ్చు

మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వం సుస్థిరంగాలేదు కాగా, అక్కడ మధ్యంతరం ఎన్నికలు అని వార్యం కావచ్చు అయినప్పుడు కాంగ్రెసు పార్టీనాయకుడుగా శ్రీ శుక్లా కంటె సమర్థుడైనవాడు, హెచ్చు మంది అభిమానానికి పాత్రుడైనవాడు వుండడం అవసరం ఈ పరిస్థితిలో ఇందుకు తగిన వ్యక్తి శ్రీ డి. పి. మిశ్రా ఒక్కరేనని తోస్తున్నది

ఇదివరలో తన నియంతృత్వధోరణి పెక్కు మంది కాంగ్రెసు సభ్యులు పార్టీనుంచి వెళ్ళిపోవడానికి కారణమైందని శ్రీ మిశ్రా ఈ పాటికి గుణపాఠం నేర్చుకునే వుంటారని ఆశించవచ్చు ప్రజా స్వామ్యంలో ముఖ్యంగా కాంగ్రెసువంటి ప్రజా స్వామిక రాజకీయ పక్షంలో ఎంత మహా నాయకుడైనా నియంతృత్వరీతిలో ప్రవర్తిస్తే ఎవరు ఎక్కువకాలం సహించలేరు శ్రీమిశ్రా వలెనే మరికొన్ని రాష్ట్రాలలో మరి కొందరు ముఖ్యమంత్రులు కూడా అహంకారంతో, నియంతృత్వ ధోరణిలో ప్రవర్తిస్తున్న వారున్నారు. వారైనా తమ ప్రవర్తనను మార్చుకోని పక్షంలో ఒకప్పుడు శ్రీ మిశ్రాకు జరిగిన అనుభవమే తప్పక పోవచ్చు

తిరిగి ప్రచ్ఛన్న యుద్ధం

ప్రపంచం తిరిగి ప్రచ్ఛన్న యుద్ధాన్ని చవి చూడ బోతున్నదా? చెకొస్లొవాకియాపై రష్యా జరిపిన దురాక్రమణతో ఇట్టి అనుమానం కలుగుతున్నది ప్రధాని ఇందిరా గాంధి మొన్న ఒక పత్రికా గోష్ఠిలో ఇట్టి అనుమానమే వెల్లడించారు.

అయితే, తిరిగి ప్రచ్ఛన్నయుద్ధం ప్రబలం కాబోదని విశ్వసించేవారు కూడా వున్నారు. వీరి భావన ప్రకారం రష్యా, అమెరికాలు రెండూ తోడుదొంగలే ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత ఆ రెండు అగ్రరాజ్యాలు ప్రపంచాన్ని చెరికొంత పంచుకొన్నాయి సామ్రాజ్యమనే పేరుతో కాకపోయినా, అమెరికా పలుకుబడి, పెత్తనం క్రిందికి కొన్నిదేశాలు వెళ్ళాయి అలాగే సోవియెట్ పెత్తనం క్రిందకి కొన్ని దేశాలు వెళ్ళాయి అమెరికా, రష్యాలు తమ తమ కూటాలలో ఏమి చేసుకున్నా రెండవ వారు పట్టించుకోరాదని అవి ఒక ఒప్పందానికి వచ్చినట్టుగా కూడా వారు భావిస్తున్నారు

ఇటీవల చెకొస్లొవాకియా ఉదంతం ఈ భావనకు బలం చేకూర్చుతున్న మాట కొంతవరకు నిజమే చెకొస్లొవాకియా సోవియెట్ కూటంలోని చిన్న రాజ్యం దానిపైకి రష్యా తన సేనలను నడిపించింది. అది తన చెప్పుచేతలలో వుండేట్టు చర్యలు తీసుకున్నది అమెరికా ప్రభుత్వం ఏమి చేసింది? అని కొందరు ప్రశ్నిస్తున్నారు

కాని, ఇది అమెరికా గాని, మరొక దేశంగాని ఏమీ చేయలేని సందర్భం చెకొస్లొవాకియాతో అమెరికాకు రక్షణ ఒప్పందం ఏమీలేదు అమెరికాను చెకొస్లొవాకియా సైనిక సహాయం గాని, మరొక సహాయం గాని కోరలేదు అయినప్పుడు అమెరికా ఏ విధంగా జోక్యం చేసుకుంటుంది? దురాక్రమణ జరిగిన ప్రతి సందర్భంలోను తన సహాయం కోరకుండానే అమెరికా జోక్యం చేసుకున్న దృష్టాంతాలు ఇదివరకున్నాయా? ఒక వేళ జోక్యం చేసుకుంటే ఏమి జరుగుతుంది? తృతీయ ప్రపంచ యుద్ధమే కాదా?

అమెరికా సైనికంగా జోక్యం చేసుకొనకపోయినా రష్యా చర్యను ఖండించడంలో వెనుదీయలేదు. భద్రతాసంఘంలో రష్యాను ఖండిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది ఇట్టి చర్యలను తిరిగి జరపవద్దని రష్యాను హెచ్చరించింది అమెరికన్ ప్రజలు కూడా రష్యా చర్యను తీవ్రంగా నిరసించారు అమెరికన్ సెనేట్ ఈ చర్య దృష్ట్యా అణ్వస్త్రవ్యాప్తి నిరోధపు ఒప్పందాన్ని ఆమోదించక పోవచ్చునని ఒక వార్త తెలుపుతున్నది ఈ ఒప్పందం, ఇంతకు ముందు జరిగిన మరికొన్ని ఒప్పందాలు అమెరికా, రష్యాల మధ్య ప్రచ్ఛన్నయుద్ధం తగ్గడానికి ఎంతైనా దోహదం చేశాయి కాని, రష్యా చర్య తిరిగి ప్రచ్ఛన్న యుద్ధానికి పూర్వపు తీవ్రతతో కాకపోయినా- దారితీసేటట్టే కనబడుతున్నది.

అణ్వస్త్రవ్యాప్తి నిరోధాన్ని గురించి వివిధ దేశాలలో పునరాలోచన కూడా ప్రారంభమయ్యేట్టు కనబడుతున్నది రష్యా అగ్రరాజ్యం; అణ్వస్త్రరాజ్యం అది చెకొస్లొవాకియా వంటి అణ్వస్త్రరహిత రాజ్యంపై నిర్దాక్షిణ్యంగా విరుచుకు పడింది చెకొస్లొవాకియా నిస్సహాయంగా పూరకుండి పోయింది మిగిలిన ప్రపంచంకూడా నిస్సహాయంగా చూస్తూ పూరుకున్నది ఎవరు జోక్యం చేసుకున్నా మరొక ప్రపంచ యుద్ధం తప్పనిస్థితి ఏర్పడవచ్చు ఈ ప్రత్యక్ష ఉదాహరణ చూచిన తరవాత, అగ్రరాజ్యాలు చిన్నరాజ్యాలకు ఇచ్చే హామీలకు విలువ ఏమైనావుంటుందా? ముస్సుందు ఒక అణ్వస్త్ర రాజ్యం ఒక అణ్వస్త్ర రహిత రాజ్యంపై దాడిచేస్తే మిగిలిన అణ్వస్త్రరాజ్యాలు సహాయానికి రాగలవని ఇకపై నమ్మడం సాధ్యమా? దీని కారణంగా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధపు ఒప్పందానికి ఇదివరకున్న కొద్దిపాటి విలువ కూడా ఇప్పుడు లేకుండా పోవడం లేదా?

కొత్త రాజకీయ వ్యవస్థలో స్పీకర్ల ప్రతిపత్తి

కొన్ని రాష్ట్రాలలో కొన్ని సంఘటనలు జరిగినందువల్ల మొన్నటి జనరల్ ఎన్నికల తరువాత శాసనసభలు, పార్లమెంటు అధ్యక్షుల అధికారాల విషయం అటు ప్రజల దృష్టిని, ఇటు నాయకుల దృష్టిని ఆకర్షించింది.

ఈ విషయం సుప్రీంకోర్టు దృష్టికి కూడా వచ్చింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసంగల మనందరి పరిశీలనాయోగ్యమైన కొన్ని వ్యాఖ్యలను అది చేసిందికూడా.

స్పీకర్ల అధికారాలపై రాజ్యాంగ నిర్మాతలు ప్రత్యేకమైన పరిమితులు విధించలేదు. ఎందువల్ల నంటే, ఈ విషయంలో ఎలాంటి యిబ్బంది వుండదని, బ్రిటిష్ కామన్సు సభలోవలె అమలులో వున్న సంప్రదాయాల ప్రకారం అందరు వ్యవహరించగలరని వారు ఆశించారు. స్పీకర్లకుగల విపరీతమైన అధికారాలను తగ్గించాలని ప్రయత్నాలు జరుగుతున్న ఈ సమయంలో ఇప్పటికీ నా అభిప్రాయమేమంటే. ఈ విషయంలో చట్టాలు, నిబంధనలపై కాక సంప్రదాయాలపై ఆధారపడడం మంచిదని; మనం కేవలం నిబంధనం ప్రకారంపోతే, ఏవో వివాదాలు, తగాదాలు రావచ్చు.

సభ హక్కులకు స్పీకర్ రక్షకుడు. స్పీకర్ అంటే అర్థం వెనుక బ్రిటన్‌లో రాజుకు, కామన్స్ సభకు వివాదం ఏర్పడినప్పుడు కామన్స్ సభ తరపున వ్యవహరించే వాడని అర్థం. అలాంటప్పుడు రాజుకు తన పట్ల అసంతృప్తి కలిగించుకునే అవకాశం కూడా స్పీకర్‌కు వుండేది కామన్స్ సభ సంప్రదాయాలు ఉన్నతమైనవి. దానిలో స్పీకర్ స్థానం ఉత్కృష్టమైనది. సభా కార్యక్రమాన్ని నిర్వహించడమే కాక, సభా స్వేచ్ఛను కాపాడే బాధ్యత కూడా ఆయనదే. సభ్యుల కష్ట నష్టాలను తెలుసుకుని, వాటిని తీర్చే బాధ్యత కూడా స్పీకర్‌దే. బ్రిటిష్ వారి నుంచి మనం పార్లమెంటరీ సంస్థలను నడపడం నేర్చుకున్నాము. మనపెడరల్ రిపబ్లిక్‌లోని ప్రత్యేక పరిస్థితులకు ఆ పద్ధతులను అన్వయించుకున్నాము.

స్పీకర్: ప్రెసిడెంట్

అయితే, ఇండియాలో "స్పీకర్" పదవి 1947కు పూర్వమే వున్నది. 1921 లోనే సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ "ప్రెసిడెంట్" అన్న పేరుతో స్పీకర్‌ను ఎన్నుకున్నది. ఆ పదవిని అప్పటివారు ఎంత హుందాతనంతో నిర్వహించిందీ సభా గౌరవాన్ని, తమ ప్రతిష్ఠను వారు ఎంతగా పెంచిందీ నాకు ఇప్పటికీ జ్ఞాపకం వుంది. 1925-1930 సంవత్సరాల మధ్య కేంద్ర శాసనసభ స్పీకర్‌గా వున్న శ్రీ విఠల్‌భాయ్ పటేల్ సభ్యుల హక్కులు, స్వేచ్ఛా పరిరక్షణకు ఎంతో కృషి చేశారు. ఆయన రూలింగ్స్‌ను గురించి కాని, తీర్పును గురించి కాని ఎవరూ సందేహించే వారు కాదు. ఆయన అంత నిష్పాక్షికంగా సభా కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సర్ అబ్దుల్ రహీం కూడా నాకు జ్ఞాపకం వున్న ఉత్తమ అసెంబ్లీ స్పీకర్లలో ఒకరు. మన పార్లమెంటరీ ప్రభుత్వ సమర్థ నిర్వహణకు అలాంటి వారు పునాదులు వేశారు.

మన్నికతలేని ఎత్తుల్వాలు, చీటికీ మాటికీ మారే పార్టీ సంబంధాల వల్లను స్పీకర్లు చాలా చిక్కులు ఎదుర్కొంటున్నారు. రాజకీయ వ్యవస్థ స్వరూపం మారడంతో మొత్తం మీద స్పీకర్లు కూడా రాజకీయ వివాదాల్లోకి లాగబడుతున్నారు.

స్పీకర్ పదవి ఎన్నో బాధ్యతలతో కూడినట్టిది. తమ అధికారాన్ని ఆత్మ విశ్వాసంతో వారు నిర్వర్తించగలిగి వుండాలి. చర్చ పూర్తిగా జరగడానికి స్పీకర్ తన అధికారాన్ని యుక్తిగాను, మర్యాదతోను నిర్వర్తించాలి. మైనారిటీ వర్గాల అభిప్రాయాలను తొక్కివేయడానికి మెజారిటీవర్గాలచేసే ప్రయత్నాన్ని ఆయన నివారించాలి. స్పీకర్ మొత్తంసభకు ప్రతినిధి ఆయనలో సభ హుందాతనం మూర్తీభవించాలి. స్థూలంగా చెప్పాలంటే, రాష్ట్ర శాసనసభలలో కూడి వున్న పార్లమెంటు మొత్తంజాతికి ప్రతినిధి. కాగా, స్పీకర్లు జాతి స్వాతంత్ర్యానికి, హుందాతనానికి ప్రతినిధులు. అందువల్లనే స్పీకర్ పదవులను అసాధారణ శక్తి సంపన్నులు, చక్కని తీర్పు యివ్వగల సమర్థులు, నిష్పాక్షికులు అలంకరించాలి.

అయితే, స్పీకర్ పాత్రను ఆయన విధులు, బాధ్యతలనుంచి వేరుదీసి చర్చించరాదు. నిష్పాక్షికత స్పీకర్‌కు అత్యవసరమైన గుణం. సభ్యులు స్పీకర్ హుందాతనాన్ని కాపాడనిదే. ఆయనతో సహకరించనిదే ఏ స్పీకర్ తన విధులను నిర్వహించలేడు. మైనారిటీ వర్గం హక్కులను రక్షించడం వల్ల వారి విశ్వాసాన్ని చూరగొనడం ద్వారా సభలో శాంతిని స్పీకర్ పరిరక్షించగలడు.

ఈ సందర్భంలో 1946 లో బ్రిటిష్ కామన్స్ సభ స్పీకర్ శ్రీ క్లిఫర్డ్ బ్రౌన్ చేసిన ఈ కింది వ్యాఖ్య గమనార్హమైనది.

"నేను ప్రభుత్వం ప్రతినిధిని కాను; ప్రతిపక్ష ప్రతినిధినీ కాను, నేను కామన్సుసభ ప్రతినిధిని." అందువల్లనే, సభలో సమానంగా ఓట్లు పడినప్పుడే స్పీకర్ ఓటు చేయాలని చెప్పడంద్వారా రాజ్యాంగంలోని మూడవ సూత్రం (1)వ సెక్షన్ స్పీకర్ నిష్పాక్షికతను గురించి స్పష్టంచేస్తున్నది.

(సశేషం)

చికిత్సకు శ్రీ అన్నాదురై అమెరికా పయనం

ఈ నెల 10 న

మద్రాసు, సెప్టెంబరు 7—చికిత్సకై మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై ఈ నెల 10 వ తేదీన విమానంలో అమెరికా వెడతారు.

కొంతకాలం నుంచి పడడం కష్టమవుతోచిన అనంతరం శ్రీ అన్నాదురై కడచిన బుధవారం ఇక్కడ జనరల్ ఆస్పత్రిలో చేరారు.

"ఎండోస్కోపిక్" పరీక్ష జరుపగా గొంతులో కంద పెరిగినట్టు అగుపించింది. డాక్టర్లు శస్త్ర చికిత్స అవసరమని సలహా ఇచ్చారు.

ఆయనతోపాటు ఆయన భార్య శ్రీమతి రాణీఅన్నాదురైగారు తుపుత్రుడు శ్రీ ఎరిమళం, గళ శస్త్ర చికిత్స నిపుణుడు డాక్టర్ సి. ఎస్. సదాశివం కూడా ఆయనతో అమెరికా వెడతారు.

శ్రీ అన్నాదురై అమెరికా పర్యటనకు పోయినప్పుడు జరిగినట్టుగానే ఈ సారి కూడా ఆయన మంత్రిత్వ శాఖలను మంత్రి వర్గంలోని వారికి కేటాయించడం జరుగుతుందని మద్రాసు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎ. రామకృష్ణన్ నేడు విలేకరులకు వివరించారు.

రాష్ట్రపతి నేడు ఒక సందేశం పంపుతూ శ్రీ అన్నాదురై సత్వరమే కోలుకొనాలని కాంక్షించారు.

పలువురు అధికార, అనధికార ప్రముఖులు ఆయనను సందర్శించారు.

సముద్రంలో మునిగి నలుగురు మృతి

బొంబాయి వద్ద దుర్ఘటన

బొంబాయి, సెప్టెంబర్ 7—గణపతి బొమ్మల నిమజ్జనం సందర్భంగా మొన్న ఇక్కడి సముద్రంలో మునిగిపోవడం మూలంగా నలుగురు వ్యక్తులు తనిపోయారు.

మరిఇద్దరు కనిపించడంలేదని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలియజేశారు. మునిగిపోతున్న మరిఒక వ్యక్తిని పోలీసులు రక్షించారు.

ఈ నిమజ్జన కార్యక్రమానికి వేలాది ప్రజలు ఉత్సాహంతో సముద్రపు ఒడ్డునకు చేరుకున్నారు.

నిమజ్జన కార్యక్రమం చూడడానికి ఎక్కిన పెద్దు కూలిపోవడం మూలంగా తొమ్మిదిమంది గాయపడ్డారు. అందులో తొమ్మిదిమందిని ఆస్పత్రిలో చేర్చారు.

సముద్రంలో పడవ తలక్రిందులు కాగా 20 మంది మృతి

ఉత్తర జపాన్‌లో దుర్ఘటన

టోక్యో, సెప్టెంబర్ 7—ఉత్తర జపాన్‌లోని వసిఫిక్ తీరంలో ఒక పడవ తలక్రిందులుకాగా, అందులోవున్న 27 మందిలో 20 మంది మునిగిపోయారు. మరో ఏడుగురి జాడ తెలియడంలేదు.

పడవ ప్రమాదానికి లోనైన ప్రాంతానికి చుట్టూ 12 మైళ్ళ ప్రాంతంలో హెలికాప్టర్లు, రక్షణ దళాలు పడవలో మృతదేహాల కోసం అన్వేషణ జరుపుతున్నది.

రాంపూర్‌లో దుండగుల దౌష్ట్యం

ఎక్సయిజ్ అధికారుల పేరుతో ఇళ్ళపై సాయుధ దాడి

హైదరాబాద్, సెప్టెంబరు 7— అదిలాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామమైన రాంపూర్‌లో ఆదివారం రాత్రి పాయిదులైన పదిమంది దుండగులు కొందరి ఇండ్లపై దాడిజరిపి కొంతసొమ్మును, విలువైన వగలను దోచుకొని పోయినట్టు గృహస్తులను కొట్టినట్టు నేడిక్కడకుఅందిన అధికారి సమాచారం వలన తెలుస్తున్నది.

ఈ దుండగులు చేతి దీపాలను పట్టుకుని వచ్చినట్టు, తాము ఎక్సయిజు అధికారులమని చెప్పినట్టు తెలుస్తున్నది.

ఇంత వరకు అరెస్టులు ఏమీ జరుగలేదు.

తూర్పు పాకిస్తాన్‌లో పోలీసు కాల్పులు

ఒకరి మరణం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— తూర్పు పాకిస్తాన్‌లోని మధోపూలో క్రిందటి గురువారంనాడు జననందోళనపై పోలీసులు కాల్పులు జరపగా, ఒకరు మరణించినట్టు నేడు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

పోలీసు బృందం ఒక ఆరుబయట నాటకశాలను తనిఖీ చేయడానికి వెళ్ళినప్పుడు తమముగుంపు చుట్టుముట్టగా ఆత్మరక్షణార్థం వారు కాల్పులు జరిపినారని ఢాకాలో అధికార ప్రకటనద్వారా వెల్లడైనట్టు పాకిస్తాన్ రేడియో పేర్కొన్నది.

జెస్సోరేజిల్లాలోని కుష్‌తియాలో సంభవించిన మరొక సంఘటనలో బస్సు డిపో నిబ్బందితో సమ్మెలో పాల్గొన్న విద్యార్థులను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీఛార్జి జరిపినట్టు కూడా రేడియో ప్రకటించింది.

నిర్బంధపు ఓటింగ్ చట్టం సూచన

ప్రధాన ఎన్నికల అధికారుల వ్యతిరేకత

ఉదకమండలం, సెప్టెంబరు 7—ఇష్టంలేని ఓటరుకు తన ఓటు హక్కును వినియోగించాలని బలవంతం చేయడంవలన ఉపయోగం ఏమీలేదనే వాదనతో, చట్టంద్వారా తప్పనిసరిగా ఓటుచేసేటట్టు చేయాలనే అభిప్రాయాన్ని ఇక్కడ సమావేశమౌతున్న ప్రధాన ఎన్నికలధికారులు మొత్తంపై వ్యతిరేకించారు.

ఓటు చేయాలనే చైతన్యాన్ని చట్టరీత్యా కాకుండా ఇతర పద్ధతుల ద్వారా మార్తమే కలిగించాలని వారు అభిప్రాయ పడ్డారు.

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఎస్. పి. సేన్ వర్మ దర్పను ప్రారంభిస్తూ, దేశంలోని కొన్ని ప్రాంతాలలో "ఆందోళన కరమైన విధంగా తక్కువ శాతం" ఓట్లు పోల్ కావడం మూలంగా తాను ఆందోళన చేశానని చెప్పారు.

భారత దేశంలో ప్రజాస్వామ్యం పరిణతి ఓటింగు ప్రాతిపదికపై ఏర్పాటు చేయబడిందని, అందువలన ప్రజాస్వామ్యం జయప్రదం కావాలంటే, ప్రతి ఓటరు తన ఓటును వినియోగించేటట్టు చేయాలని, ఇది వ్యక్తి స్వాతంత్ర్యంలో జోక్యం కలిగించకోవడంకాదని ఆయన చెప్పారు.

ఓటు చేయడం చట్టంద్వారా తప్పనిసరి చేయాల్సిన అవసరం ఉందని తాను ఇంకా అభిప్రాయపడుతున్నానని, ఈ విషయంలో ఆస్ట్రేలియా వంటి యితర దేశాల అనుభవాలను వివరించాలను, తాను పేకరించదలచుకున్నానని, దర్పల అనంతరం చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ తెలియజేశారు.

దర్పను ప్రారంభిస్తూ శ్రీ సేన్ వర్మ ఓటు చేయవద్దని కోరడంగాని లేక ప్రబోధించడంగాని "తీవ్రనేరంగా" పరిగణించాలని నేరస్థుణ్ణి తీవ్రంగా శిక్షించాలని చెప్పారు.

మత రీత్యాగాని లేక రాజకీయ ఉద్దేశంతో గాని ఓటరును బెదిరించడం జరిగితే చట్టం ప్రకారం వారిపై చర్యతీసుకోవాలని కూడా ఆయన చెప్పారు.

పోలింగు కేంద్రాలకు ఓటర్లను రాజకీయ పార్టీలు ఉచితంగా చేరవేసేసమస్యపై ఈ పద్ధతిని సమర్థవంతమైన చట్ట నిబంధనల ద్వారా గట్టిగా నిషేధించాలని సమావేశంలో జనరల్‌గా అభిప్రాయపడ్డారు.

రెండోరోజు నిన్న జరిగిన అధికారుల సమావేశంలో ఒకేరోజులో ఎన్నికల పోలింగ్ పూర్తి చేయాలని అంగీకరించారు. అయితే, నామినేషన్ల ఉప సంహరణ తేదీకి, పోలింగ్ తేదీకి మధ్య కాలాన్ని తగ్గించాలన్న సమస్యపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైనాయి

ఓటుపై గుర్తు పెట్టే ఎద్దతిని తగినంతగా ప్రచారంచేసి, చెల్లనిఓట్ల సంఖ్యను తగ్గించాలని సమావేశం అభిప్రాయపడింది.

ప్రభుత్వోద్యోగులులేక స్వతంత్రులు సమ్మెచేసిన ప్రత్యేక పరిస్థితులలో నిర్ణయించిన ప్రకారం ఎన్నికలు జరపడానికి ప్రత్యామ్నాయ పథకాలను సిద్ధం చేసుకోవాలని కూడా అభిప్రాయపడ్డారు.

పోలింగు కేంద్రాల మధ్యదూరం కొండప్రాంతాలలో మినహా, రెండు మైళ్ళకంటే ఎక్కువ వుండకూడదని కూడ అభిప్రాయపడ్డారు.

దొంగతనానికి జైలు శిక్ష

విజయవాడ, సెప్టెంబర్ 7— విజయవాడకు చెందిన చెరుకూరి రాజబాబు సత్యనారాయణపురంలో శ్రీ దామెర్ల సూర్యనారాయణ ఇంట్లో జొరబడి రెండువేల రూపాయలు విలువైన నగలు తస్కరించిన నేరంపై విజయవాడ ప్రెసిడెన్సీ ప్రథమ తరగతి మేజిస్ట్రేటు శ్రీ మరీప్ ఐ. హుస్సేన్ ఆరు నెలలు కఠిన జైలుశిక్ష విధిమా తీర్పు చెప్పారు.

విజయవాడ పట్టణ నేర నిరోధక శాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. సత్యనారాయణ, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీ పి. అప్పలరాజు, శ్రీ వి. వి. రంగారావు నేరం విషయంలో దర్యాప్తు జరిపి నేరము దాఖలుచేశారు.

సిరియా చర్యలపై ఇజ్రాయెల్ హెచ్చరిక

కాల్పుల విరమణకు భంగం వాటిల్ల వచ్చునని భద్రతాసంఘానికి లేఖ

న్యూయార్క్, సెప్టెంబరు 7—

సిరియా నుంచి పెద్దఎత్తున "సైనికులు, విద్రోహ కార్యకలాపాలు సాగించే సిబ్బంది" ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతాలలో చొరబడుతున్నారని ఈ పరిస్థితి కాల్పుల విరమణ ఒప్పందం భగ్నమయ్యే స్థితికి దారితీయవచ్చునని ఇజ్రాయెల్ నిన్న భద్రతా సంఘానికి హెచ్చరించింది

విద్రోహ కార్యకలాపాల వలన ఇజ్రాయెల్‌కు ఇటీవల గణనీయమైన నష్టం సంభవించిందని ఇజ్రాయెల్ ప్రతినిధి యూసఫ్ టెకోహ భద్రతా సంఘానికి వ్రాసిన లేఖలో తెలిపారు. కాల్పుల విరమణ రేఖను దాటి విద్రోహులు వస్తున్నారని ఆ లేఖలో ఆరోపించడం జరిగింది.

ఈ దర్యలకు సిరియాకేంద్రమని ఆయన ఆరోపించారు సిరియా - ఇజ్రాయెల్ దళాల మధ్యగల ప్రాంతంపై ఇజ్రాయెల్ దళాలు కడచిన వారంలో రెండు పర్యాయాలు కాల్పులు జరపవలసి వచ్చిందని ఆయన వెల్లడించారు.

మొన్న సోమవారంనాడు జరిపిన కాల్పులలో ఇద్దరు సిరియన్ సైనికులు మరణించారని సిరియా ఆరోపించింది. అయితే సమితి ఎరిశీలకులు ఆ ప్రాంతంలో పరిశీలన జరపడానికి సిరియా నిరాకరించింది.

వచ్చే సోమవారంనాడు భద్రతాసంఘం తిరిగి సమావేశమయినప్పుడు ఇజ్రాయెల్ ఈజిప్టుపై చేసిన ఆరోపణ గురించి చర్చించడం జరుగగలదు.

ఇజ్రాయెల్ గస్తీ దళంపై జోర్డాన్ కాల్పులు

విసాన్‌లోయ ప్రాంతంలో ఇజ్రాయెల్ గస్తీ దళంపై జోర్డాన్ కాల్పులు జరిపింది.

నిన్న జరిపిన ఈ సంఘటనలో నల్గురు ఇజ్రాయెల్ సైనికులు స్వల్పంగా గాయపడ్డారు.

రొడీషియా సమస్యపై సంప్రతింపులు

బ్రిటిష్ మంత్రి సూచన

బదాన్, సెప్టెంబర్ 7— "సంప్రతింపులు జరపడానికి సమయం మించిపోలేదు" అని రొడీషియా ప్రధాని స్మిత్‌కు బ్రిటిష్ కామన్‌వెల్త్‌శాఖ మంత్రి జార్జి థామ్సన్ నిన్న తెలిపారు.

బ్రిటన్ రొడీషియా సమస్య పరిష్కారానికి సుముఖంగా లేదని స్మిత్ ప్రకటించిన విషయం ఆయన ప్రస్తావించి, ఆ ప్రకటన సర్వజ్ఞమని అన్నారు.

రొడీషియా రాజ్యాంగం

రొడీషియా నూతన రాజ్యాంగం విషయంలో స్మిత్ ప్రతిపాదనలకు రొడీషియా ఫ్రంట్ పార్టీలో స్వల్పమైన మెజారిటీ లభించింది.

ఇజ్రాయెల్ విధ్వంసక చర్యలు

టెల్‌అవీవ్, సెప్టెంబర్ 7— తెరూనలెం, టెల్ అవీవ్‌లో వరుసగా పేలుడు సంఘటనలు జరగడానికి కారకులైన అరబ్ కమాండు దళాన్ని పట్టుకొన్నట్టు పోలీసులు వెల్లడించారు.

కడచిన 36 గంటలలోను 14 మంది అనుమానితులను అరెస్టు చేశారు.

వేలాదిగా లారీలతో వరిగడ్డి ఎగుమతి

తమ పశువులకు మిగలబోదేమోనని కృష్ణాజిల్లా మాగాణి రైతాంగం ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వైలకొలదిగా లారీలతో వరిగడ్డి ఎగుమతి అవుతున్న స్థితి పట్ల కృష్ణాజిల్లా మాగాణిప్రాంతం రైతులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు

దుర్భిక్ష పరిస్థితులు వుండడంవలన మెట్ట ప్రాంతం జిల్లాలకు గుడివాడప్రాంతం నుంచి వరిగడ్డి పరిణంగా ఎగుమతి అవుతున్నది. కొన్నివేల లారీల గ్రాసం మెసుతున్నది.

ఇదేవిధంగా ఇక్కడనుంచి వరిగడ్డి ఇతర ప్రాంతాలకు చేరవేస్తుంటే ఇక్కడి ప్రజలుకూడ తమ పశువులకు వరిగడ్డిలేక బాధపడతారు,

దగ్గరగావుండే పట్టణాల పశువులకు వరిగడ్డి దొరకని పరిస్థితి ఏర్పడవచ్చునని ఆందోళన చెందుతున్నారు.

వచ్చే సంవత్సరం ఎండలు దిగుబడి లేకపోవడమేకాక, వరిగడ్డికూడాదొరకక్కువ అవుతుందని గుడివాడ తాలూకా రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈ ఎగుమతులను మరి చాలింప వలెనని వారు కోరుకుంటున్నారు.

గుడివాడ సబ్ డివిజన్‌లో 1 15 వేల ఎకరాలలో జాలై అఖరుకు ఉత్పత్తులు పూర్తిగా అయ్యాయి. ముదురు ఉత్పత్తులకు ఎక్కువ ఎరువులువేసి పండించవలెననే ఆశతో రైతులు విరివిగా తమ పొలాలకు అనేక రకాలయిన ఎరువులను ఉపయోగించారు. వెనుక ఉత్పత్తు జరిగిన పొలాలకు ఇంకా ఎక్కువ ఎరువులను వేయడం జరిగినది.

కాని, తీవ్రమైన వర్షాభావం వలన ముదురు చేలలో కంకర తెగులు తగిలిన వరి పైరు పెరగకుండా దిగజారిపోయినదని ప

ఆంధ్రజ్యోతి ఆదివారం అనుబంధం

భారతీయ శిల్పకళా వైదగ్ధ్యానికి ప్రతీక

మైసూరులోని గోమతేశ్వరుని విగ్రహం

ప్రతి వన్నెండు సంవత్సరాలకు హిందు "కుంభమేళ" ఉత్సవాలను ఏ విధంగా చేస్తారో అదేవిధంగా జైన మతస్థులు తమ మహామస్తాభిషేకాన్ని శ్రీ గోమతేశ్వరునికి చేస్తారు. మైసూరులోని "హసన" జిల్లాలోని "శ్రావణబేళ్ గోళ"లో గల శ్రీ గోమతేశ్వరుని దర్శించడానికి ప్రపంచం నలుమూలల నుంచి జనం తండోపతండాలుగా వస్తారు. ఒకే రాతితో చెక్కబడిన ఈ శిలా విగ్రహం ఎత్తు 57 అడుగులు. ఇది చూపరులకు ఆనందాశ్చర్యాలను కలిగిస్తుంది. క్రీస్తు శకం 983 లో ఈ మూర్తి ప్రతిష్ఠింపబడింది. దీని శిల్పకళ ప్రతి వ్యక్తిని ముగ్ధులను చేస్తుంది.

ఇక్కడ జరిగే మహా మస్తాభిషేకంలో పాల్గొనడానికి సుమారు పదిలక్షలకుపైగా భక్తులు వస్తారు. అనాడు ఈ 57 అడుగుల మూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేస్తారు. ఈ వారుక 12వ శతాబ్దినుంచి నేటివరకు

శ్రీ
ఆయపిళ్ల
అనంతరామారావు

యథాతథంగా జరుగుతూనేవుంది ఎన్నేండు సంవత్సరాల కొకమారు జరిగే ఈ మహామస్తాభిషేక ఉత్సవాలు 15 రోజులు జరుగుతాయి. నందిపూజతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఎంతోవేడుకగా కన్పిస్తాయి. ప్రతిరోజూ నిత్యపూజలు, కల్యాణాలు, జరుగుతాయి. ఉత్సవాలు అయిదురోజులలో ముగుస్తాయనగా రథోత్సవాన్ని కూడా చేస్తారు. ఇది జైనులకు, హిందువులకు కూడా వర్తించే మహోత్సవం.

ఈ గోమతేశ్వరుని అభిషేకానికి పాలు, పెరుగు, తేనె, చక్కెర, నీరు "పంచామృతా"లను సిద్ధం చేస్తారు. వీటిని శాస్త్రోక్తంగా శిరస్సుపైనుంచి అభిషేకంచేస్తారు. అయితే, అవసరాన్ను వీటినే కాకుండా మరి కొన్నిటిని కూడా అభిషేకం చేస్తారు పవిత్రోదకం, కొబ్బరినీళ్లు, అరటిపళ్లు, నెయ్యి, ఖర్జూరం, బంగారం. పూవులు పండ్లదార వీటన్నింటిని కూడా అభిషేకానికి ఉపయోగిస్తారు.

మొట్టమొదట గోమతేశ్వరునికి జలాభిషేకం, తరువాత అభిషేకోత్సవాన్ని ప్రారంభిస్తారు. తరువాత పంచామృతాలతో అభిషేకం జరుగుతుంది. తరువాత కనకాభిషేకం జరుగుతుంది ఈ మహామస్తాభిషేకం 1967 మార్చి 30 లోనే జరిగింది.

ఈ గోమతేశ్వరుని విగ్రహం ఎత్తు 57 అడుగులు కాబట్టి దీనికి అభిషేకం చేయడానికి వీలుగా విగ్రహానికి వెనుకభాగాన 360 అడుగుల ఎత్తువరకు మెట్లున్నాయి. పురోహితులు అభిషేక సమయానికి కలశాలుచేత ధరించి సంసిద్ధులై వుంటారు. శుభముహూర్తాన సకాలంలో మహామస్తాభిషేకం ప్రారంభమవుతుంది. గోమతేశ్వరుని పాదాల చెంత 50 అడుగుల స్థలంలో నవధాన్యాలను పోగుచేసి వాటిపై 1008 కలశాలను వరుస క్రమంగా పేర్చుతారు. మహామస్తాభిషేకం పూర్తికాగానే ప్రతివారు గోమతేశ్వరుని దర్శించి పావను లౌతారు.

"శ్రావణ బేళ్‌గోళ"- జైనకాశీ

భారత దేశంలోని ధనిక వర్గపు జైనుల జీవిత లక్ష్యం ఒక్కటే జీవితంలో ఒక మారైనా గోమతేశ్వుని దర్శించాలి. అదే వారి ధ్యేయం. ఇతి హాస ప్రసిద్ధమైన "శ్రవణ బేళ్‌గోళ" నేడు "జైనకాశీ" పేరుతో ప్రసిద్ధమైంది. శిలా శాసనాలు ఆధారంగా ఈ శిలాకృతి 974.978 మధ్య రంగ వంశ రాజైన రాయమల్లుడి మంత్రి చాముండిరాయల ద్వారా చెక్కించబడింది. ఆ విషయం శిలా శాసనాల ద్వారా తెలుస్తున్నప్పటికీ, దాన్ని గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఇక్కడ ఒక తక్కని సుందర సరోవరం వుంది. దాని పేరే "బేళ్‌గోళ" కన్నడంలో "బేళ్" అంటే "తెలుపు" అని అర్థం. అలాగే "గోళ" అంటే సరస్సు. తెలుపు అని అర్థం. అంటే "నిర్మలమైన సరస్సు 'బేళ్ గోళ' శ్రవణము అన్నది జైన మతస్థుల తీర్థ స్థానమైనందున దీనికి 'శ్రవణ బేళ్ గోళ' అనే పేరు స్థిరపడింది.

గోమతేశ్వరమూర్తి వర్ణన

ప్రపంచంలోని ప్రతివారు చూసి ఆశ్చర్యానందాలలో ముక్కున వేలువేసుకొనే రమణీయ విగ్రహం ఈ గోమతేశ్వరుడు. ఇక్కడ భూమికి 470 అడుగుల ఎత్తైన ఒక పర్వతం వున్నది. దీని పేరు "ఇంద్రగిరి" ఈ పర్వతానికి పైన ఉత్తర దిశాభిముఖమై గోమతేశ్వరుని దిగంబరమూర్తి కానవస్తుంది. ఆ ముఖంలోని ప్రసన్నత, ప్రశాంతత ఎంతటి క్రూరుని అయినా ఆకర్షిస్తుంది. అదే ఆ విగ్రహపు గొప్ప తనం. శిరస్సు వంకీలు తిరిగిన ఉంగరాల జుట్టుతో సంకీర్ణంగా కానవస్తుంది చెవులు పొడవైనవి, విశాలమైనవి. తుంటలు విశాలంగా. చేతులు క్రిందికి తిన్నగాను కానవస్తాయి పాదాలు మాత్రం కొద్దిగా చిన్నవిగా కానవస్తాయి. తొడలనుండిగల పైభాగం ఏ ఆధారంలేకుండా రమణీయంగా చెక్కబడింది. ఇది మరొక విశిష్టత. ఇంకొక ఆశ్చర్యకరమైన విశేషమేమంటే పర్వతంలోని ఒక పెద్దరాళ్ళ ఇంత సుందరమైన గోమతేశ్వరుని ఆకారాన్ని పొందింది. కొన్ని వందల సంవత్సరాల నుంచి 'శ్రవణ బేల్‌గోళ' లోని 'వింధ్యగిరి'లో విరాజమానమై అత్యంత ఖ్యాతిని పొందివున్నది. ఈ గోమతేశ్వరమూర్తి చుట్టుప్రక్కలగల 15 మైళ్ళ దూరంవరకు కనిపిస్తుంది.

మహా మస్తాభిషేక కథ

మొట్టమొదట గోమతేశ్వరునికి అభిషేకం కోసం "పంచామృత"ములను సిద్ధం చేశారు అభిషేకం ప్రారంభమైంది. కాని, అభిషేక పంచామృతాలు గోమతేశ్వరునికి సంవరకైనా రాలేదు. ఏమి చేయడానికి వారికి తోచక గోమతేశ్వరిని ప్రార్థించారు. ఒక దివ్యకన్య ముసలమ్మ రూపంలో అక్కడ ప్రత్యక్షమైంది అమె చేతిలో ఒక చిన్న కలశం వుంది అమె నేను శిరస్సునుంచి పాదాల వరకు అభిషేకం చేస్తాను. అన్నది. అమె మాటలను ఎవ్వరూ విశ్వసించలేదు, అయినప్పటికీ ఏ పుట్టలో ఏ పాము దోనవి అనికను అవకాశమిచ్చారు. వెంటనే అమె తన కలశంతో అభిషేకాన్ని ప్రారంభించి కృతకృత్యురాలైనది. తరువాత నుంచి ఈ అభిషేకాన్ని పురోహితులు చేయగలిగారు. అందువల్లనే చాముండరాయలు ఈ వృద్ధ శ్రీ విగ్రహాన్ని కూడా అక్కడ నిర్మించాడు. ఈ విధంగా మహామస్తాభిషేకానికి ప్రారంభం జరిగినట్టుగా దంత కథలో చెప్పబడింది.

కుక్కుటేశ్వరుని కథ

మొదటి తీర్థంకరుడైన పురుదేవుని కుమారుని పేరు బాహుబలి. పెద్ద అన్నగారైన భరతునికి, బాహుబలికి మధ్య సామ్రాజ్యం కోసం యుద్ధం జరిగింది ఆ యుద్ధంలో బాహుబలి అన్నను జయించినప్పటికీ అశోకునివలె యుద్ధాన్ని చూసి విరక్తుడై, దీక్షాబద్ధుడై రాజ్యాన్ని వదిలివెళ్లిపోయాడు, అలాటి త్యాగమూర్తి అయిన తమ్ముని సంస్మరణార్థం భరతుడు ఒక గోమత అంయాన్ని 'పొదన' పురంలో నిర్మించాడు. ఈ మూర్తి తరువాత లెక్కలేనన్ని కుక్కుట సర్పాలచేత ఆవృతమైనందునదానికి "కుక్కుటేశ్వరుడు" అనేపేరు స్థిరపడినట్లుగా చెబుతారు. కాని తరువాత ఈ మూర్తి దీక్షాబద్ధులైనవారికే కనబడుతున్నట్టుగా చెబుతారు. ఇది ఇంకొక గోమతాలయం.

ఈ విధంగా ఏకశిలానిర్మితమై సుందరమైన ఈ గోమతేశ్వరుడు ప్రపంచానికే ఆశ్చర్యాన్ని కలిగించే రమణీయ చెక్కడాలతో కూడి లక్షలాది భక్తుల పూజలకు అలవాలమై నేటికీ విరాజిల్లుతోంది.



హోస్పేటలోని విశ్రాంతి మందిరం
—ఫొటో- ఎస్ గిరిధర్.

నిద్రలో చదువు— ఒక విచిత్రం

శ్రీ
అట్లూరి
వెంకటేశ్వరరావు

రోజులో మూడవ వంతు నిద్రకై వినియోగించడం వల్ల మన జీవితంలో మూడవ వంతు ఏ పని చేయకుండా జరుపుతున్నాము. ఈమధ్య ఈ నిద్రాసమయాన్ని కూడా ఏదయినా ప్రయోజనకరమైన పనులకు ఉపయోగించవచ్చునా? అనే విషయంపై అనేక పరిశోధనలు జరుపబడినవి. అసలు మనం మేలుకొని వున్నప్పుడు మన మెదడులోని బదవ వంతు మాత్రమే పని చేస్తున్నదని మనం నిద్రించునప్పుడు మన మెదడు పూర్తి శక్తిని వినియోగించవచ్చునని కొన్ని పరిశోధనలవల్ల తేలింది. ఒక రష్యన్ పౌరుడు నిద్రాసమయంలో ఇంగ్లీషు భాషను అభ్యాసం చేయడంవల్ల సామాన్యంగా ఒక సంవత్సరంలో చదువవలసిన కోర్సును 20 రోజులలో పూర్తిచేశాడని తెలుస్తున్నది.

నిద్రా సమయంలో చదవడానికి ఎలా సాధ్యపడుతుందనే విషయం పరిశీలిద్దాము. మనం నిద్రించేటప్పుడు మన మెదడులో కొంతభాగం మెలకువతో వుండి కావలా వానివలె కావలా కాస్తుంది. అందువల్లనే పసిపిల్ల ప్రక్కలో పడుకొన్న తల్లి ఎంత గాఢనిద్రలో వున్నప్పటికి పిల్ల కొంచెం శబ్దం చేస్తే, వెంటనే లేవగలుగుతున్నది. అది సమయంలో ఇతర శబ్దాలు ఎంత గట్టిగా చేసినా, తల్లి లేవదు. అనగా మన మెదడులోని కొంత భాగానికి మనం నిద్రపోయే సమయంలో కొన్ని ఆజ్ఞలు ఇచ్చి, దానిని మెలకువతో వుండమని చెప్పవచ్చు. అటులనే మనం నిద్రపోయే సమయం ఈ భాగమును మెలకవతో ఉండి పాఠములు నేర్చుకొనవచ్చును.

సహజ నిద్రకాక, "హిప్నటిజం"ద్వారా కూడా ఒక వ్యక్తిని నిద్రపుచ్చవచ్చు. హిప్నటిజం అనగా ఒక వ్యక్తి ఇంకొక వ్యక్తిని తన శక్తిచేత మన వశములోనికి తీసికొనుట. అట్లు వశములోనికి తీసికొన్న పిదప ఏమని చేయమని ఆజ్ఞాపించితే ఆ పని చేయడమే చేయుట. అటువంటి శక్తిగల వ్యక్తిని హిప్నటిస్టు అంటారు హిప్నటిస్టు ఇంకొక వ్యక్తిని మైక్రోఫోను ద్వారా "నీవు అలసిపోయావు. నీకు నిద్రఅవసరం" అని చెప్పికండ్లదగ్గర కాంతివంతమైన దీపమును చూపితే, ఆ వ్యక్తి వెంటనే నిద్రపోతాడు అతనిని నిద్రపుచ్చిన పిదప హిప్నటిస్టు ప్రక్కకు తప్పుకొని ఆ మైక్రోఫోనుమ పాఠములు నేర్చే ఉపాధ్యాయునికి ఇస్తాడు. పాఠం అయిపోయిన పిదప హిప్నటిస్టు ఆ నిద్రపోయే వ్యక్తిని నిద్రనుంచి లేపుతాడు. నిద్రనుంచి లేచిన పిదప నిద్రలో నేర్చుకొన్న పాఠంలో ప్రశ్నలు అడిగితే మేలుకొని వున్నప్పుడు నేర్చుకొన్న పాఠములకన్నా కూడా బాగా అర్థం చేసికొన్నట్టు సమాధానాలు చెబుతాడు.

హిప్నటిజంలో నిద్రపుచ్చడానికి నిద్రపోయే వ్యక్తి సహకారము కావలెను. అతడు నిద్రపోవుటకు ఇష్టపడని యెడల నిద్రపుచ్చుటకు సాధ్యపడదు. అంతే గాక నిద్రలో నేర్చదలచుకొన్న పాఠంలో నిష్ణాతుడైన వ్యక్తి పాఠం అతనికి ఇష్టంయినదయి ఉండవలెను. అతనికి ఇష్టం లేని పాఠం ఎంత ప్రయత్నించినా అతడు నేర్చుకొనడు. అందువలన ఈ పద్ధతిలో కొన్ని పరిమితులు కలవు. ఇంకా చాల పరిశోధనలు జరుగుతున్నవి.

హిప్నటిజం కొన్ని జబ్బులను నయం చేయడంలో కూడా ఉపయోగిస్తున్నారు. ఈ మధ్య ఆపరేషన్ చేయునప్పుడు మత్తు పదార్థమునకు బదులు హిప్నటిజంను వాడుతున్నారు. శిశు జనన సమయంలో హిప్నటిజము ఉపయోగించిన యెడల క్రమలేకుండా పుడుడు వస్తుంది. కాని ఈ పద్ధతులను అనుభవం లేని వ్యక్తులు ఉపయోగించిన యెడల మంచికన్న చెడే ఎక్కువ జరుగుతుంది. అందువలనమనోతత్వశాస్త్రంలో నిపుణులయినవారు మాత్రమే హిప్నటిజం సాధన చేయడానికి అర్హులు.

ఈమధ్య హిప్నటిజం ద్వారా నిద్రపుచ్చి, కొన్ని రోజులు నిద్రలోవుంచి, వేళకు భోజనం పెట్టి విశ్రాంతి కలుగజేయడం వలన బాగుగా అలసట చెందిన వయోవృద్ధులకు మంచి శక్తివచ్చినదని కనుగొన్నారు. విదేశాలలో ఇటువంటి చికిత్స అనేక చోట్ల జరుగుతున్నది. నిద్రపుచ్చడానికి హిప్నటిజంతోపాటు కొన్ని విద్యుత్ పరికరాలను కూడా వాడుచున్నారు. ఈ సాధన ద్వారా మెదడుకు చిన్న పరిమాణంలో విద్యుత్ ప్రసారాన్ని పంపుటవలన కొద్ది సెకండులలోనే నిద్ర వస్తుంది. ఇలా నిద్రను ఎప్పుడు కావాలంటే అప్పుడే వచ్చునట్లు చేయవచ్చు ఈ సాధనముల సాయంతో మత్తుపదార్థములు ఇవ్వకుండానే ఆపరేషన్ చేస్తున్నారు. ఇలా ఆపరేషను చేయుటవలన మత్తుమందు ఇచ్చినప్పుడు కలుగు వికారంగాని, నిద్రమందు వేసుకొన్నప్పుడు కలిగే మనోవ్యాకులంగాని వుండదు.

భూఖండాలమధ్య పెరుగుతున్న దూరం

ఒకప్పుడు ఒకటిగా వున్న భూఖండాలు విడిపోతున్నాయా? కొందరు శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని నమ్ముతున్నారు. ఖండాలు విడిపోవడం గురించి ఇప్పుడు కొత్త ఆధారాలు లభిస్తున్నాయి.

ఈ కొత్త సిద్ధాంతం ప్రకారం. ఒకప్పుడు భూమి ఒకే ఖండంగా వుండేదని, ఇంచైకోట్ల సంవత్సరాలనాడు భూగర్భంలో ఉద్భవించిన ఒక మహాప్రళయం ఫలితంగా ఖండాలు వేరుపడిపోయాయని అంటున్నారు.

అప్పటి నుంచి ఈ సిద్ధాంతం అలాగే వున్నది. ఖండాలు క్రమంగా దూరమై పోతూనే వున్నాయి. సాగరాలు క్రమేణా విస్తరించడం ఇందుకు కారణం. భూగర్భంలోని లావా శిలాలకు అతి వేడిమి వల్లగాని, రేడియో ధార్మిక ప్రక్రియవల్ల గాని ఇలా సంమ్రద్రాల విస్తరణ జరుగుతుందని ఈ సిద్ధాంతం చెబుతున్నది.

ఈ సిద్ధాంతానికి కాలా ధృవీకరణ అమెరికా—బ్రెజిలియన్ భూగర్భ శాస్త్రజ్ఞులు జరిపిన పరిశోధనల ఫలితంగా లభించింది ఆఫ్రికా అట్లాంటిక్ సముద్ర తీరంలో ఒక దాకొకటి అనుకొని ఉన్న రెండు ప్రాంతాలు. బ్రెజిల్ ఈశాన్య కొస్తాలోని రెండు శిలా ప్రాంతాలకు పోలికనున్నట్టు ఈ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు.

పెద్ద జిగ్‌సా పజిల్ రెండు భాగాలను అతికించే విధంగా ఈ పని చేశారు. కాలిఫోర్నియా యూనివర్శిటీ, మేసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రజ్ఞులు ఈ పని చేశారు.

"ఇంతవరకు లభించిన ఆధారాలు చాలా వరకు ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాల స్వరూపాలు. ఈ రెండు ఖండాలకు సంబంధించిన ఒకే రకపు శిలాజాలు ప్రాతిపదికగా రూపొందించబడినట్టివి" అని ఎం. ఐ. టి. జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ పాట్రిక్ ఎం. హార్లీ చెప్పారు.

"అయితే, ఎం. ఐ. టి. కాలిఫోర్నియా యూనివర్శిటీలో దక్షిణ అమెరికా, పశ్చిమ ఆఫ్రికా భూ ఖండాల కాలూకు భూగర్భ విశేషాలనుగురించి ఒకేసారి పరిశోధించడం ఇదే మొదటిసారి" అన్నారాయన.

అమెరికా జాతీయ విమాన వ్యోమ పరిశోధన సంస్థ (నాసా) ప్రోంచి వ్యోమ పరిశోధనా సంస్థ కలిసి చేస్తున్న ప్రయోగ ఫలితాలు బయటపడిన తరువాత గాని ఈ సిద్ధాంతాన్ని గురించి ఆఖరిమాట చెప్పడానికి వీలులేదు.

ఉభయ దేశాలు ప్రయోగించిన ఉపగ్రహంతో కొన్ని లేసర్ పరీక్షలు జరుగుతున్నాయి, ఒకప్పుడు కలిసివున్న భూభాగాలు ఏమిటో ఈ పరీక్షలవల్ల తెలియగలదనుకొంటున్నారు.

విజ్ఞాన, తత్వశాస్త్రాల మధ్య సమన్వయం సాధ్యం కాగలదా?

శ్రీ ఎన్. ఇన్నయ్య

ప్రతి సంఘటనకు ఒక కారణం వుంటుందని తత్వశాస్త్రం నమ్మింది. కారణాలను కనుగొనేది విజ్ఞానశాస్త్రం. కారణాన్ని త్రోసిరాంటే తత్వాన్ని, విజ్ఞానాన్ని కాదన్నట్టే. అంటే. యిన్నాళ్ళుగా తత్వంచేసిన ఆలోచనలు, విజ్ఞానశాస్త్రం చేసిన కృషి వమ్ము అయిపోయినట్టే. ఎందుకు. ఎలా అనే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ఈ రెండు శాఖలూ ప్రయత్నించాయి. ఈ ప్రశ్నలు కారణతతో ముడివడినట్టివే.

కొన్ని సంఘటనలు మహిమతో జరుగుతాయనే నమ్మకంలో కూడా కారణత వున్నది. జరిగిన సంఘటనకు మహిమనే కారణంగా పేర్కొనడమే ఈ కారణత. సరైన కారణం తెలుసుకోలేనప్పుడు కూడా మహిమకు కారణాలు అంటగట్టడంకద్దు. ఏమైనా, మూఢనమ్మకాలు సైతం యేదోఒక కారణాన్ని అంగీకరిస్తాయి. ప్రతి సంఘటనలో కారణాన్ని అన్వేషించే జిజ్ఞాస మానవునిలో చిరకాలంగావస్తున్నది. ఆదిమ మానవుడు తన అనుభవాన్నిబట్టి కారణాలు చెప్పాడు. నేడు మనకు గిరిశాస్త్రీయ ప్రయోగ సాధనవలన ప్రతిదీ సోదాచేసి, తరచి చూడగలుగుతున్నాం. ఆదిమ మానవుడు జరిగినదంతా చూచి వూరుకున్నాడు. జరుగుతున్న దాని వెనుక యేమున్నదో చూడ ప్రయత్నిస్తున్నాం మనం. కారణత వున్నచోట ప్రాపంచిక వాస్తవికత వున్నది. మతం కూడా కారణతను అంగీకరిస్తుంది. అయితే, మతం దేవుని దగ్గర ఆగి. అదే అన్నిటికీ కారణం అని చెప్పి, ఆ దైవానికి మరో కారణం లేదని. అది స్వయంభువు అంటుంది. అక్కడితో కారణతకు స్వస్తి చెబుతుంది మతం కాని కారణతను కొంత దూరం అంగీకరించిన ప్రస్తావనే యిక్కడ చేస్తున్నాం.

భగవంతుని సృష్టిని నమ్మేవారు, ప్రకృతికి మించి మరేదీ లేదనే వారి దృష్ట్యాగాని, నియమబద్ధత వున్నది. అదే కారణతకు మరోమాట కారణం లేనిదేయేదీ సంభవించదనేదే దీని అర్థం. కారణత భిన్న రూపాలలో మతం కూడా ఒకటి కారణతలో కొంతదూరం ప్రయాణం చేసిన మతం. విమ్మట నమ్మకంలో ఆగిపోడానికి కారణం అధికారాన్ని శిరసావహించి, అన్వేషణను మానేవేయడమే. జగత్తును తెలుసుకోడం అసంభవమని వారి భావం. జగత్తు భగవంతుని లీల. దాన్ని తెలియని దానిని అంధనవేసే సరిపోతున్నది. ఇదే నియమబద్ధత. నియమాన్నుసరించే విజ్ఞానాభివృద్ధి జరుగుతున్నది, నియమాలన్నవే లేక. యెప్పుడు యేమి జరుగుతుందో వూహించడం అసాధ్యమైతే యిక విజ్ఞాన శాస్త్రమూ అసంభవమే మరి,

ఒక సంఘటన ననుసరించి మరొకటి జరుగుతుంటుంది. దాన్ననుసరించి మరొకటి, ఇలా పరస్పర సంబంధాలే కారణతా నియమం విజ్ఞానశాస్త్రం కేవలం ఈ సంబంధాలను పరిశీలించడమే కాదు. యేది, యెందుకు. యెలా జరుగుతున్నదో కనుగొని, నిదమరచి చెప్ప ప్రయత్నిస్తుంది విజ్ఞానం, హైడ్రోజన్, ఆక్సిజన్ 2:1 నిష్పత్తిలో కలిస్తే నీరుగా మారుతుందని చెప్పడమేగాక, ఎండిపోయిన యాపిల్ చెట్టు నుంచి క్రిందకే యెందుకు పడుతుందో, ఒక యెత్తునుంచి రెండు వస్తువులు జారవిడిస్తే, అవి కిందపడడంలో తారతమ్యం యెందుకుండదో వివరించడం కూడా విజ్ఞాన శాస్త్రం చేసిన కృషే.

ప్రకృతి నియమాలను గణిత సహాయంతో వివరించిన ఖ్యాతి ప్రథమంగా గలిలియోది. అతను చూపిన తార్కిక నియమాలన్నీ ప్రకృతిలో ప్రతిబింబించినవే.

శక్తినే కారణతగా పరిగణించాడు న్యూటన్. ద్రవ్యరాసి, త్వరణంవలన జనించిన శక్తిని కొలవడటం న్యూటన్‌కు సాధ్యపడింది. శక్తి వలన ద్రవ్యానికి త్వరణం కలుగుతుంది శక్తులవలనే లౌకిక సంఘటనలన్నీ జరుగుతున్నాయని న్యూటన్ భావించాడు, కాని శక్తి అంటే యేమిటో న్యూటన్ వివరించలేదు.

కారణత వివరణలో దోషాలను డేవిడ్ హ్యూమ్ గమనించాడు. ఒక దాని వెంట మరొకటి రావడమే కారణత కాదని అంటూ, యీ జిజ్ఞాసలో అసలు కారణతనే ప్రశ్నించాడు హ్యూ "దీనితో ప్రకృతి నియమాలను త్రోసి రాన్నట్టే. ఒక దాని వెంట మరొక సంఘటన సంభవించినప్పుడు, ఆ రెండు సంఘటనలకు సామాన్యంగా వుండే మూలపదార్థాన్నను సరించి కారణత పేర్కొంటారు. హ్యూం చేసిన విమర్శలను ఎదుర్కొడానికి ఇమ్మాన్యుయేల్ కాంట్ ప్రయత్నించి, అది లౌకికంలోకి వెళ్ళి పోయాడు. కాల్పవాహానికి, కారణతను ముడి పెట్టాడు కాంట్. కాలగమనాన్నే సంఘటనల కూర్పుగా మారుస్తుంది విచేతన అంటాడాయన. కాలాన్ని మూల పదార్థంగా కాంట్ గుర్తించలేదు. దృగ్గోచరమైన సంఘటనలనే కాలానుగుణంగా క్రమరీతిలో అమరుస్తామని, ఈ లౌకిక మన విచేతనాకృషి అని కాంట్ చెప్పాడు. కారణత కేవలం తార్కిక అవస్యకతగానే కాంట్ భావించాడు అతనిది జ్ఞానదృష్టి. లౌకిక జ్ఞానంలో కారణతను మనమే ఏర్పరచుకుంటామని కాంట్, హ్యూంలిదుపుగు భావించాడు గాని, అలా ఎందుకు ఏర్పడుతామో, ఇందులో వాస్తవం, కృతకం ఎంతో వారు తరచి చూడలేదు.

కారణత అనుభవరీత్యా పద్ధిందా లేక సంప్రదాయబద్ధంగా నమ్మిందా అనేదే హ్యూంను యెదుర్కొన్న ప్రశ్న. భౌతిక, చారిత్రక, సాంఘిక, జీవనసంబంధమైన కారణతను వాస్తవంగానే హ్యూం అమోదించాడు. వీటన్నిటి వెనుక యేదో ప్రయోజనం, వుద్దేశం వున్నదనేది హ్యూం నిరాకరించాడు, అంటే మతాన్ని, వైజ్ఞానిక వివేచననూ వేరుపరచాడు. మానవుని అవగాహన యెంతవరకున్నదీ, దాని పరిధి యెంత అనేది తూచిచూడాలన్నది హ్యూం వుద్దేశం.

ప్రతిపాదనలని రెంటినీ రెండుగా విభజించాడు హ్యూం. ఒకటి భావసంబంధాలు. రెండు వాస్తవాలు. రెండూ రెండూ కలవితే నాలుగవుతుందనేది భావసంబంధం, అది నిర్ధారింపబడిన జ్ఞానరీతి. అయితే, ఈ రెండు అంకెలు వెనుక. దానిని ప్రతిబింబించే ప్రాపంచిక సత్యం వుంటుందనేది హ్యూం విస్మరించాడు. ప్రతిపాదనలో అధికభాగం వాస్తవాలకు సంబంధించినవేనని. వాటినిపరిశీలించడంగాని, స్ఫురణలో వుంచుకోడంగాని జరుగుతుందని హ్యూం వుద్దేశం.

(సశేషం)

మిల్టన్ మహాకవి కవితా వైశిష్ట్యం

ఆంగ్ల అమర కవులలో షేక్స్పియర్ తరువాత మిల్టన్ మహాకవి అద్వితీయుడుగా కీర్తిగాంచిన వాడు నాటక రచనా రంగం మినహాయించితే కవన రంగంలో ఆయనకు మరొకరు సాటిలేరు. ప్రజ్ఞాశాలి, ప్రతిభాశాలి, పిరాడంబర ఆస్తిక మహాకవి జాన్ మిల్టన్. ఆయన ఆదర్శ జీవి, పవిత్రుడు, జ్ఞాని. అంత గొప్పవాడైనప్పటికీ జీవితాన్తు ఎన్నో కష్టాలను అనుభవించాడు. కవిత రంగంలో ఆయన నడవడిక ఆదర్శమైనది. సాహిత్య రంగంలో ఆయన స్థానం ప్రత్యేకమైనది.

జీవిత విశేషాలు

1608 డిసెంబర్ నెల లొమ్బార్డ స్ట్రీట్‌లో జాన్ మిల్టన్ జన్మించాడు. నాగరికతా పుటుంబంలో లభ్యమయ్యే అన్ని భోగాలను అనుభవించాడు. సెయింట్ పాల్ పాఠశాలలోను, కేంబ్రిడ్జిలో పున్న క్రీస్తు కళాశాలలోను విద్య అభ్యసించి. 1632 లో మొట్టమొదటి పర్యవసంవత్సరంలో గుం. ఏ. పరీక్షలో కృతార్థుడైనాడు. మిల్టన్ తనతొలి వసంతాలలో సంస్కృతిని చేపట్టాడించు కొనడంలోను, కవిత్వ రచనలోను నిమగ్నుడైనాడు. కళాత్మకత్వాలను మిల్టన్, చిన్నతనపు నుంచి ప్రతిభావిశేషాలను ప్రదర్శించి అందరి ప్రేమానురాగాలను చూరగొన్నాడు.

కళాసేవ

మహా పండితుడు మిల్టన్ కళామతల్లి సేవలో తన చిన్నతనం నుంచి నిమగ్నుడై, ఎనలేని సేవచేశాడు. మిల్టన్ వ్రాసిన ప్రబంధకవితాదులను సాహిత్య విమర్శకులు నాలుగు కాలాలలో విభజించి, మిక్కిలి క్లిష్టమైన ప్రబంధాలను ఆఖరి దశలో వ్రాయబడిన గ్రంథరాజాలుగా కనబరిచెదరు. పద్య రచనలో నేగాక, గద్య రచనలో కూడా తన ప్రజ్ఞను చూపి ప్రజల అభిమానాలను పొందాడు మిల్టన్ సామర్థ్యం వర్ణనాతీతం. అతడు గ్రీక్. లాటిన్ భాషలలో నిష్ణాతుడై ఆ భాషలలోని సాహిత్యాన్ని పఠించాడు. అతని గ్రీక్, లాటిన్ సాహిత్య పాండిత్యం తొలుదొల్త అతడు వ్రాసిన కవనంలో వీదితం. అతడు తొలుదొల్త వ్రాసినవి కళాశాలలో వుండగా వ్రాసిన ఎడ్యాలు. అతడు ఇరవ దెండ్ల లేత్రాయంలోనే వ్రాసిన. "అనంది మార్నింగ్ అఫ్ క్రిస్ట్స్ నేటివిటీ" సుప్రసిద్ధమైనది. హార్టను ప్రవేశపెట్టిన గడపిన కాలంలో "లిసిడాస్", "ఇల్ పెన్సిరోసా", "కోమస్" "రిసిడాస్", మొదలైన వ్రాసిన గీతరాజములు పవిడి దొరికెలు. ఈ కవిత అప్పుడు ధరిలింగాపుండి మిల్టన్ ఆగమనమును తెలుపుచు పి కవితాదనలో అగ్రసీమను జేరిన పిదప హ్యూంబుకంలో చిత్రించుకొని అశేషదేశాల ఆంగ్ల సాహిత్య భాషాభిమానులను, అందుపోకవి మిల్టన్ సమర్పించిన ప్రబంధ రాజములే "పారడైజ్ లాస్ట్", "పారడైజ్ రిగెయిన్డ్", "లిసిడస్ ఎగోనిస్టిస్" లు తన అస్తికత కొకరూపం కలిగించి, ధరణి జని శక్త్యాభివ్యక్తికి నిదర్శనంగా అయన పేరు పొందాడు.

నూతన రీతి

మిల్టన్ యొక్క కొన్ని విషయాలు ఎంత ఉన్నతమైనవో అతని కవనరీతికూడా భిన్నమైనది. "గ్రాండ్‌స్టయిలు"గా గణుతికెక్కింది.

వ్యక్తిత్వం

మిల్టన్ మహాకవి వ్యక్తిత్వం ఎన్నదగినది. ఆదర్శవంతమైనది. మిల్టను మహా పండితుడు. జ్ఞాని. అతని సంస్కృతి. పాండిత్యం ఎన్నదగినవి. మానవజీవనంలో లభించిన కష్టాలెన్నో అనుభవించి. సన్మార్గంతో, సచ్ఛీలంతో, భగవద్భక్తితో అధిగమించి ధన్యమైనది ముందు తరాల వారందరి మన్ననలను బడసి. జీవితాన్ని చరితార్థం చేసికొన్న మిల్టన్ మహాకవి గణనీయుడు.



"జలుబును పోగొట్టుటకు నేను విక్స్ వేపొరబ్‌ను నమ్ముకొంటాను"

"ఈమధ్య మా అబ్బాయికి ఎక్కువ జలుబు చేసి సులువుగా తీసివేయలేక పోయేవాడు. నేను వానికి ఎన్నో రకాల మందులను వాడేను. కాని వాటివలన ఏమీ తగ్గలేదు. అప్పుడు, విదేశాలనుండి తిరిగి వచ్చిన మా దాక్టరుగారి చిన్న అబ్బాయి గోపాలం విక్స్ వేపొరబ్ సీసాను యిచ్చి నన్నూ వాడమన్నారు. పాపం, అతను మా యింట్లోకి వచ్చి దానిని మా అబ్బాయి ముక్కుమీద, గొంతుకమీద, ఛాతీమీద ఎలా రుద్దాలో కూడ చెప్పేడు. మర్నాడు ఉదయానికి మా అబ్బాయి జలుబు పూర్తిగా పోయి, హాయిగా తీసివేసి ఏల్చుకొంటూ లేచేడు.
ఆ అసుదపమ తరువాత, జలుబును పోగొట్టుటకు విక్స్ వేపొరబ్ మహా మంచి మందని నేను నమ్ముకొంటున్నాను. నేను ఎల్లప్పుడూ ఒక విక్స్ వేపొరబ్ సీసాను అందుబాటులో ఉంచుకొంటాను."
VICKS
VapoRub
విక్స్ వేపొరబ్
5 గ్రాముల ఆయింట్మెంటు డబ్బీలలో కూడ లభిస్తోంది.
వాడుటకు సూచనలు: విక్స్ వేపొరబ్‌ను వాడు పడుకోబోయేముందు రుద్దండి
దానిని వాని ముక్కుమీద, రెండువై

"బంగారు పిచిక"లో విజయ నిర్మల, చంద్రమోహన్

చిత్రసమీక్ష :

"బంగారు పిచిక"

ఈ పిచికలో విజంగానే "చ" కి వత్తు లేదు.

కారణం. ఇది చాలా లైట్ పిక్చర్ కాబట్టి అంటారు రమణ, బాపు.

విజంగానే చిత్రం యావత్తు చాలా హాయిగా, తేల్లగా, ఈలవాటులాగా, గెంతుతూ హుషారుగా సాగిపోతుంది.

అందమైన డబ్బున్న అబ్బాయి. అందమైన డబ్బులేని అమ్మాయి, డబ్బు లేనట్టుగా నటిస్తున్న అబ్బాయి, డబ్బున్నట్టుగా నటిస్తున్న అమ్మాయి, వెన్నెల, కొబ్బరిచెట్లు, గిలిగింతలు—

"పందరార పడిరోన
మంచువాన కురిసింది
మంచువాన చినుకులలో
మనసంతా తడిసింది—"

ఇలా ఇలా ఎంతో హాయిగా సాగిపోతుంది సినిమా.

అమ్మాయికి, అబ్బాయికి అసాంతాన పెళ్ళవుతుంది.

ఇది మామూలే—

కాని, ఈ మామూలు కథ చెప్పడంలోనే చూపించాడు ఒక కొత్త చెమక్ బాపు, రమణ—

బంగారంలా అపురూపంగా చూచుకుంటూ వుంటుంది భర్తని, కుమారుణ్ణి రాజరాజేశ్వరీదేవి, కావాల్సినంత ఆస్తి అవిడది. భర్త "ఇంటిపట్టు" సన్యాసిరాజుగారిని, కుమారుడు వరహాలరాజుని కట్టుదిట్టం చెయ్యకపోతే వాళ్ళు చెడిపోతారని ఆమె నమ్మకం.

అందువల్ల వాళ్ళు చెడిపోతారో బాగుపడతారో మనం చెప్పలేంగాని, తమ ఇంట్లోనే తాము బైదీలైనట్టు బాధపడుతూ, పోతర్ల దగ్గర అప్పులు తీసుకోవడం, పేదర్ల మిమ్మంచి, చొక్కాలమ్మంచి, దొంగతనంగా డబ్బు సంపాదించి, దొంగచాటుగా వాళ్ళకి కావాల్సినవన్నీ తెప్పించుకు తినడం—ఇలా తయారవుతారు.

ఇది బంగారు పిచ్చికల కథ.

తండ్రి పోరగా, పోరగా వంశరం లోమంచి బయటపడి బజారున పడతాడు వరహాలరాజు.

వంశరంలో నుంచి ఎగిరొచ్చేసిన బంగారు పిచ్చికకు డబ్బంటే అసహ్యం. డబ్బున్నవాళ్ళకు దూరంగా పారిపోవాలి. అతనికి డబ్బుక్కర్లేదు. కాని, డబ్బుక్కర్లేక పోతే అత నెలా బతగ్గలడు? ని జంగానే బతకలేకపోతాడు. డబ్బుల్లేవని రెస్టారెంట్లో గెంటేస్తారు, లాంచీవాడు నగదారిలో వేదింపేస్తాడు అలాఇంకా స్వకథ నడిస్తేబతనికి ఆకలేసేదే, వంపుక్రింద నీళ్లు తాగేవాడే, గడ్డం పెరిగిపోయి, జట్టు పీక్కుంటూ 'ఆకలి' అని అరచేవాడే.

కాని కథ అంతదాకా పోనియ్యకుండానే మరో మలుపుకు తిప్పేశారు దర్శకుడు, కథకుడు.

పిచ్చికకు మరో పిచ్చిక జోడైంది. అందంగా బుకాయించింది. అబ్బాయి నమ్మేశాడు. వెంటపడ్డాడు, పడద్దంది. అంటున్న కొద్దీ వెంటపడ్డాడు.

కథలో కావలసినంత "మెలోడ్రామా" పూటుగా జోడించాడు బాపు, రమణ. హీరో వస్తాడు. కోపం వస్తే మనిషికాడు, చెట్టంత రౌడీలను అవలీలగా అవతల పారేస్తాడు.

బంగారు పిచ్చికను యెగరేసుకుపోయి దాచేస్తే, దొరికిపోయి, గుట్టుబయటపడుతుందేమో అనేంతగ దిబ్బిచ్చి వాళ్ళమ్మ విడిపించుకుంటుందని దొంగలకు తెలుసు కాని, వాళ్ళు అలా చెయ్యరు. ఆ పిచ్చికకు మరో బుల్లెమ్మను జతచేస్తే, బుల్లెమ్మ ద్వారా నాటకం ఆడించకుండా పోనుకోవద్దని వాళ్ళ ఆశ.

ఇలాంటి దొంగల ముఠాలు చాలాచోట్ల వుంటాయి.

ఈ కొత్తరకం దొంగల వుచ్చులో డబ్బున్నవాళ్లు ఎలా ఇరుక్కుంటారో డబ్బులేని అమాయకులు కూడా అలాగే ఇరుక్కుని ఎలా బాధపడతారో చక్కగా చూపించారు బాపు, రమణ.

బాపు రమణ నిజంగా ఒక గొప్ప కాంబినేషన్ అనిపిస్తారు ఈచిత్రం చూస్తుంటే. తెలుగు సాహిత్యంలో వీరి జంట ఎంతగా కొత్త తలకు దారి తీసిందో, ఎంత చైతన్యాన్ని సృజించిందో, అంతటి నవ్యతను నిండుగా ఈ జంట తెలుగు సినిమాలలో కూడా తీర్చిదిద్దుతుందన్న ఆశ ఈ చిత్రాన్ని చూసినప్పుడు చాలామందికి కలుగుతుంది.

ఒక్కసారే చూశాను. లోపాలుపుండవని కాదు. కనిపించలేదు. నాలుగోసారి చూస్తే కనుపించవచ్చేమో అన్నది అనుమానం, అనుమానాన్ని తప్పకుండా తీర్చుకోవాలి.

కన్నప్పన్ ఫొటోగ్రఫీ, మహాదేవన్ సంగీతం వగైరా వగైరా సాంకేతిక నిపుణులు చక్కటి మిళాయింపు నిచ్చాయి చిత్రానికి.

వివరాలు వ్రాయడం బాగుండదు. వివరాలన్నీ వెండితెరమీద మీరేచూసి విని దాన్ని గొప్పగా అనందిస్తారని నాకు తెలుసు.

ఇక నటన—

ప్రథమ నానం సన్యాసిరాజు పాత్రను పిలిబెట్టి గొప్పగా నటింపజేసిన విన్నకోట రామన్నవంతులది. అంతకు ఏ మాత్రం తీసిపోని నటన శ్రీమతి శాంతకుమారిది. వీరు రాణీగా నటించారు, మల్లయ్యగా సాక్షి రంగారావు, వరహాలరాజుగా చంద్రమోహన్, అతని పడుచుదాదగా విజయనిర్మల, అబ్బులుగా రాజబాబు, పెళ్ళి బ్రాహ్మణుడుగా కాకరాల ఇంకా వరుసగా అంతా కాస్తుకాసి బాగా నటించారు.

ఒక విశేషం - చిన్న పాత్రధారులు భూపతి. రాళ్ళభండి, సుబ్బారావు, చంద్రశేఖరం, డాక్టర్ హెచ్. పి. సుందర్ కూడా బాగా వేషాలను ఒప్పించారు. రామచిలక వేషం వేసినమ్మాయి అచ్చంగా రామచిలకలాగానే వుంది.

మొత్తం చిత్రాన్ని ఇరవైరోజుల్లో తక్కువ ఖర్చులో చక్కగా తీశారు. బాపు, రమణ అభినందనీయులు.

మానవ ప్రవృత్తిలో నిలోపాలు, వాణ్యతలు చక్కగా కథలో మలచి కన్విన్సుగా చూపించారీ చిత్రంలో,

ఆంధ్ర పాటలు బాగున్నాయి. ఉదాహరణకు- పిల్లగాలి అల్లరిపెడితే, మల్లెపూలు మతిపోగొడితే...ఏం చేసుకునేది ఇంత వెన్నెల ఎవరు దాచుకోవాలి కంటి మిలమిల...

మిలమిల్లాడిపోతూ హాయిగా సాగిపోతుంది చిత్రం.

— ఎ. హెచ్. వి.

ఎనభై లక్షల వ్యయంతో ఉర్మ కర్మా గారాన్ని, నెలకొల్పే ప్రతిపాదన గురించి రాజస్థాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు సెప్టెంబర్ ఆరవ తేదీన విధానసభలో ఉప మంత్రి శ్రీ ఫీమ్‌సేన్ తెలియజేశారు.

"ఉండమ్మా బొట్టుపెడతా"లో జమున, ధూళిపాళ

చిత్రజ్యోతి

మాకూ మంచి రోజులొచ్చాయి

అంధికా ఫిలింస్‌వారి "మాకూ మంచి రోజులొచ్చాయి" సాంఘిక చిత్రానికి నిర్మాత దర్శకులు ఏ. ఆర్. కొండిన్య శ్రీశ్రీచే ఒక దేశభక్తి ప్రబోధ విప్లవ గీతాన్ని వ్రాయించారు. చిత్రంలో ఒక స్టేజి నృత్య నాటిక పక్కిలో దర్శకులు కొండిన్య ఈ గీతాన్ని చిత్రీకరించగలరు. దాదాపు ఎనిమిది నిమిషాలు పుంటసాల, సుశీల తదితరులు పాడిన ఈ గీతం ఆగస్టు 21 వతేదీ భరణీ స్టూడియోలో సంగీత దర్శకులు ఎస్. హనుమంతరావు రికార్డు చేయించారు. "ఓ విద్యార్థి జనులారా ఓపిక్కాన ధనులారా అనే ఎల్లవిగల ఈ ఎనిమిది నిముషాల గీతం ప్రేక్షక హృదయాలను అలరింపచేస్తుంది. గీతిక ఎతి ధరణంలో విప్లవాత్మక దృష్టిని కేంద్రీకరించేని మహాకవి శ్రీశ్రీ సృష్టించారు. ఈ గీతానికి హనుమంతరావు చాలా వాయిద్యాలను తోడి ంపచేశారు. "మాకూ మంచిరోజులొచ్చాయి"లో ఈ విప్లవ గీతం చాలా కాలం ప్రేక్షక హృదయాల కర్ణపుటాలను అలంకరింపజేస్తూ నిలుస్తుంది నవ నవచ్చు ఈ చిత్రానికి మాటలు : రాజశ్రీ : పాటలు దాశరథి. రాజశ్రీ, కొసరాజు. శ్రీశ్రీ. ప్రెస్ పబ్లిసిటీ : ఏచూరి నిర్మాత దర్శకుడు ఏ. ఆర్. కొండిన్య ఆంధ్రమోహన్ ఫిలిం విడుదల:

తిరిగి సావిత్రి దర్శకత్వం

తమిళంలో చక్కగా నడిచిన "నీర్కుముత్తై" చిత్రం హుటింగ్ సావిత్రి దర్శకత్వంలో వీనస్ స్టూడియోలో చకచకా జరుగుతున్నది.

ఈ మధ్యనే వీనస్‌లో అనువత్రి సీనును చిత్రీకరించారు.

ఈ చిత్రం అంతా హాస్యంతో నిండి వుంటుంది.

ఇందులో చలం హీరోపాత్రను ధరిస్తున్నారు. ఇంక సావిత్రి, మీనాకుమారి. విజయభాను, రామకృష్ణ, ఎధికారెడ్డి. సి. కృష్ణప్రసాద్. అల్లు రామలింగయ్య. గుంటూరు వెంకటేశ్. అప్పారావు. భూసారం వెంకటేశ్వరరావు, రాని కొండలరావు నటిస్తున్నారు.

కెమెరా : శేఖర్, సింగ్, ఎడిటింగ్: మూర్తి, సంగీతం: చలపతిరావు. డైరెక్షన్ సావిత్రి, నిర్మాత: ఏ. కె. వేలన్.

గౌరి ఆర్ట్ ఫిలిమ్స్

మొన్న 24న వీరు గోల్డెన్ స్టూడియోలో పూజజరుపుకుని కృష్ణ, విజయనిర్మల, విజయలలిత, రాజనాల, రాజబాబులను ఎన్నుకొని చిత్రాన్ని గోల్డెన్ స్టూడియోలో షూటింగ్ తీస్తున్నారు.

మాటలు; శ్రీ శ్రీ వ్రాశారు. కెమెరా : మోహన్. నిర్మాత : భావన్నారాయణ. డైరెక్షన్ : రవి.

శ్రీకృష్ణపాత్రలో శోభన్ బాబు

విజయవాడలో సినిమాలు

విజయా	బంగారుగాజులు
వినోదా	శ్రీకృష్ణార్జున యుద్ధం
లక్ష్మీ	లక్ష్మీనివాసం
జైహింద్	కలసొచ్చిన అదృష్టం
దుర్గాకామందిరం	రాజు
అలంకార్	షాగిర్డ్
రామా	బాంధవ్యాలు
ఈశ్వర్	జీవిత బంధం
మారుతి	నేనంటే నేనే
శేషమహల్	సి. ఐ. డి. 909
సరస్వతి	ఐసీలో భూతం
రాజకుమారి	నిన్నే పెళ్ళాడుతా
శ్రీనివాస్	కహీఁదిన్ కహీఁరాత్
నవరంగ్	సావనోవా 70
నీలామహల్	చుకా
దుర్గామహల్	రాజయోగం

కౌముదీవారి "కలసిన మనసులు" చిత్రంలో రాధామాధవీయం డ్రీమ్ సాంగ్ ఒక ప్రత్యేక ఆకర్షణ. శారదా స్టూడియోలో భారీ సెట్టు ఒక బృందావనంగా వేయబడింది. ఇందులో "అదిగో మారాదికా" గీతం బాలమురళీకృష్ణ, సుశీల ఆలపించగా మాస్టర్ వేణు సంగీతం సమకూర్చారు. ఏడున్నర నిముషాలు గల ఈ పాటను శోభన్‌బాబు, భారతిపై దర్శకుడు కాపేశ్వరరావు చిత్రించారు. శ్రీకృష్ణుడుగా శోభన్‌బాబు (భక్తియ్య మేకప్‌లో) బాలాఅందంగా ఆకర్షణీయంగా కన్పించారు. "వీరాభిమన్యు"లో అభిమన్యుడుగా, ఇంకా నారదుడుగా, శివుడుగా, మహావిష్ణువుగా ఇత్యాది పాత్రలకు జీవంపోసిన అందాల నటుడు శ్రీ శోభన్ శ్రీ కృష్ణ గెటప్‌లో చెప్పలేని అందంగా కనపడినాడు ఈ పాత్ర శోభన్‌కు మంచి భవిష్యత్ తెచ్చి పెట్టగలదు. శ్రీ కృష్ణ-రాధ పాత్రలకు కాస్ట్యూమ్స్ పెట్టు వగైరాలకు నిర్మాత ఎం. ఎస్. రెడ్డి ముప్పరివీలు వెచ్చించారు.

ఇంకా ఈ చిత్రంలో జగ్గయ్య, రేలంగి, రామ్మోహన్, గుంటూరు వెంకటేశ్, వాణిశ్రీ, హేమలత, మాలతి, మొదలగువారు నటిస్తున్నారు. నిర్మాత ఈ చిత్రాన్ని అతిత్వరలో విడుదల చేయాలని త్వరత్వరగా పూర్తిచేస్తున్నారు.

దీనికి మ్యూజిక్ వేణు. నృత్యదర్శకులు చిన్ని, సంపత్. అసిస్టెంటు డైరక్షన్ ఎన్. గోపాలకృష్ణ.

"నిండు సంసారం"

నవశక్తి పిలిమ్స్‌వారు వాహినీలో ఈ మధ్య పద్మనాభం, రేలంగి, బాలకృష్ణలపై హాస్యప్రధానమైన నవ్వుపేళాన్ని శ్రీ సి ఎస్. రావు దర్శకత్వంలో చిత్రీకరించారు. దీనిలో కొంతవరకు హాస్యం కొత్త పద్ధతిలో కన్పించవచ్చు.

ఇంకా యిందులో ఎన్.టి. రామారావు కృష్ణకుమారి, రమాప్రభ ముఖ్యపాత్రలలో కన్పిస్తారు.

కెమెరా సత్యం సమకూర్చుతున్నారు.

మాధవీవారి చిత్రం

శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో ఒక సాంఘిక చిత్రం హైదరాబాద్‌లో నిర్మింపబడుతున్నది. ఈమధ్య ఒక పాట కోసం మద్రాసు నిజయోద్యానవనంలో నాగేశ్వరరావు, జమునలపై చిత్రీకరణ జరిగింది. ఈ చిత్రంలో ఎనిమిది పాటలు వున్నాయి. ఇంతవరకు అయిదు పాటలు అయినాయి. ఆంధ్ర ప్రాంత పాట "కిలాడి దొంగ దియ్యో దియో" అన్న పాటను వేదవేదుగా సుశీల, ఘంటసాల పాడారు. "ఉన్నాడు, ఒక చక్కని సిన్నోడు" అన్న పాటను కాందనపై చిత్రీకరించారు. ఈ పాటను సుశీల పాడారు. ఇంకోపాట, "విరిసిన వెన్నెలలో" అన్న పాటను దాశరథి వ్రాయగా, ఘంటసాల పాడగా, నాగేశ్వరరావు పియానో వాయిస్తూ అభినయిస్తారు "పిన్నానులే, ప్రియా" అన్న పాటను సుశీల, ఘంటసాల పాడగా నాగేశ్వరరావు, జమునపై, చిత్రీకరించారు, మరొక మాదుర సంగీత దర్శకుడుగా పెండ్యాల నాగేశ్వరరావు వినుతికెక్కబోతున్నారు.

డిసెంబరులో విడుదల కానున్న ఈ చిత్రంలో నాగేశ్వరరావు, జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, పద్మనాభం, కె. వి. చలం, జమున, కాంచన, రమాప్రభ నటిస్తున్నారు.



"బహరాన్ కి మంజిల్"లో రెహమాన్, మీనాకుమారి

"నిన్నే పెళ్లాడుతా"లో గణేష్, బాలకృష్ణ, భారతి

చిత్రసమీక్ష :

"నిన్నే పెళ్లాడుతా"

అనగనగా ఉమ అనే అమ్మాయి.

ఆ అమ్మాయికి అతివలే అధికమని అహంకారం. ఆ అమ్మాయి పల్లి జగిదాంబ ఇవరకాళి. పాపం, ఈ దారానుతలతో వేగలేక ఆలోకనాథం లోకనాథుని స్మరించుకుంటూ వుంటాడు.

లోకనాథానికి అంజనేయులును మించిన అంజనేయులు అనే దాసమరది వుంటాడు. అతనికివరునికొరుకుఅవుతాడుఉమావతి. ఆ ఉమావతి విదేశాలకు వెళ్ళి బాగా చదువుకున్నవాడు. అతగాడి సహాయంతో ఉమ ఆట కట్టించాలని ఆంజనేయులు, లోకనాథం ఏన్నాగం పన్నారు. సంగీతం రాని ఉమావతి ఉమకు సంగీతం చెబుతానని బయలుదేరి. ఆమెను రెచ్చగొట్టి చివరికి "నిన్నే పెళ్ళాడి ముప్పతిప్పలు పెట్టి, మూడు చెరువుల నీళ్ళు తాగిస్తా"నని ఆమెచేతనే శపథం చేయిస్తాడు. తీరా వివాహమైనాక శోభనపు గదిలో ఉమావతిని ఆఖరి క్షణంలో గదిలోపెట్టి గొళ్ళెం వేసి, ఉమ పారిపోతుంది.

"నేనే రాణి"నని విర్రవీగే ఆ మగరాయుడువంటి భార్యను ఉమావతి వంగదీసి, పడతికి పురుషుడు లేనిదే రాణింపు, రక్షణ లేదని ఎలా నిరూపించిందీ చక్కని గాథ ఈ గాథను శ్రీ విశ్వాచార్య, అమరకుమారుడు శ్రీనివాస్ కలసి హాస్యరసం కురిపిస్తూ చక్కగా చిత్రించారు. దర్శకత్వం అక్కడక్కడ ఎబ్బెట్టుగా కనిపించినా దాదాపు ప్రతి ఫ్రేములోను హాస్యం వుండుంది. అందువల్ల, చిన్న చిన్న లోపాలు కనిపించవు. శ్రీ గిన్నీడి కృష్ణమూర్తి సంభాషణలు అక్కడక్కడ మోతాదుకు మించినట్టు కనిపించినా, ఆయా సన్నివేశాలకు అనుగుణమైన హాస్యరస్యాన్ని సృష్టించి, కథను రక్తికట్టిస్తాయి. విజయకృష్ణమూర్తి సంగీతం చిత్రానికి తగిన రసాలలో విసొంపుగా వుంది. ఉమావతిగా కొంచెతనం, హాస్యం మూర్తీభవించిన పాత్రను శ్రీ ఎన్. టి. రామారావు చాలా చలాకీగా, ఉల్లాసంగా నటించారు.

గడుసుపిండం ఉమగా భారతి చురుకుగా నటించింది. ఇక లోకనాథంగా రాని కొండలరావు, ఆంజనేయులుగా రమణారెడ్డి, లోకనాథం కుమారుడు గణేశ్‌గా కాకరాల నటన గిలిగింతలు పెడుతుంది.

చక్కని కాలక్షేప చిత్రమైన దీన్ని ఆంధ్రలో విజయా కంబైన్స్‌వారు విడుదల చేశారు.

— తుర్లపాటి

"శ్రీరామకథ"లో పద్మనాభం

"మద్రాసు టు హైదరాబాద్"లో కల్పన

ప్రేక్షకుల సౌకర్యాల పరిశీలనకు కమిటీ

ప్రభుత్వానికి మంగళగిరిలో జరిగిన ప్రదేశ్ ఫిలింఫాన్స్ మహాసభ విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబర్ 7— తెలుగు చలనచిత్ర పరిశ్రమలో రోజురోజుకు మితి మీరిపోతున్న అశ్లీల, అసభ్య దృశ్యాల పట్ల విచారం వెలిబుచ్చుతూ ఇక ముందు అలాంటివి లేకుండా చిత్రాలను తీయాలని నిర్మాతలను, అలాంటి చిత్రాలలో నటించడానికి అనుమతి తెలపాలని నటీనటులను, ప్రదర్శించడానికి నిరాకరించాలని థియేటర్ యజమానులను, అలాంటి చిత్రాలను చూడరాదని ప్రేక్షకులను కోరుతూ మొన్న మంగళగిరిలో సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్ ఏడవ మహాసభ తెలిగేట్ల సమావేశం తీర్మానించింది. సభకు డాక్టర్ రావూపూడి వెంకటనుబ్బారావు అధ్యక్షత వహించారు.

అసభ్యతగల ప్రకటనలను వేయరాదని పత్రికల వారిని కోరారు. పోస్టు కమిటి వివేచిక వెలువడే వరకు ఇప్పటి సినిమా సెన్సార్ బోర్డును రద్దు చేయాలని తీర్మానించారు.

సినిమా థ్యాటర్లను ఇప్పటి పద్ధతిలోనే నిర్వహించాలని నిర్ణయించారు. సినిమా థ్యాటర్లలో "క్యారెక్టర్ యాక్టర్"ను కూడా చేర్చాలని తీర్మానించారు.

అభివృద్ధి చెందుతున్న ఆంధ్ర చిత్ర సీమకు ప్రత్యేక స్థానాలని కలిగిస్తూ హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా సెన్సారు బోర్డును ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది.

"సుడిగుండాలు" వంటి ఉత్తమ చిత్రాన్ని నిర్మించిన నిర్మాతలు శ్రీయుతులు ఆదుర్తి సుబ్బారావు. అక్కినేని నాగేశ్వరావులను అభినందిస్తూ తీర్మానించారు.

థియేటర్లలో ప్రేక్షకులకు దట్టరీతా కల్పించవలసిన సౌకర్యాలు ఎంతవరకు అమలులో వున్నదీ పరిశీలించడానికి ఒకకమిటీని నియమించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

స్థానిక కొలతలు ఇతోధికంగా సభ్యులను నిర్వహించి సంఘాన్ని పటిష్ఠం చేయాలని కోరుతూ తీర్మానించారు.

థియేటర్లలో అన్ని క్లాసులలోను పదహేను సంవత్సరాల లోపు వయస్సుగల బాలబాలికలకు "సగం టిక్కెట్లు" ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సంఘం ఆర్థిక పరిస్థితిని గురించి ప్రధాన కార్యదర్శి సమర్పించిన "బ్యాలన్స్ షీటు"ను ఆమోదించి, ఆర్థిక పరిస్థితిని చక్కబరచడానికి విరాళాలివ్వవలసిందిగా స్థానిక అసోసియేషన్‌లను కోరడమైనది.

వచ్చే మహాసభలు వరంగల్లులో జరపాలని శ్రీ వి. ఎస్ నరసింహారావు చేసిన అభ్యర్థనను సభవారు ఆమోదించారు.

కొత్త కార్యవర్గం

వచ్చే రెండు సంవత్సరాలకు అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా డాక్టర్ జె. వాడ గోపాలరెడ్డి అధ్యక్షులుగా డాక్టర్ ఆర్. వి. సుబ్బారావు ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి కృష్ణమోహన్. పి. ఎస్. ఆర్. సర్వేశ్వరశాస్త్రి. ఏ. వి. వి. ప్రధానకార్యదర్శిగా శ్రీ తుల్లిపాటి కుటుంబరావు. కార్యదర్శులుగా శ్రీయుతులు పి. రామచంద్రరావు, బి. మధుసూదనరావు మారేడి శ్రీరామమూర్తి, రేవాల దేవయ తీడేవి, వి. లక్ష్మీదాసు కార్యవర్గ సభ్యులుగా రేటూరి ఆనందరావు వి. వీరాంజనేయులు. పై. జగన్నాథరావు. అవుల రామారావు. పి. ఎల్. నరసింహారావు జి. ఎస్. రామచంద్రరావు. టి కృష్ణకుమారి, లక్ష్మీరాజు వెంకట్రావు, అశ్వరాజ్ కుమార్, మోహిదీన్ భాషా, ఎమ్. రామకృష్ణ, యర్రగుడిపాడి సూర్యనారాయణమూర్తి, జె. ఎస్. టి కాయి. వంకెద్దు సుబ్బారావు. టి ఎ. పద్మనాభరావు ఎస్. వి రమణయ్య. జి లక్ష్మి. డి. శ్యామ్ కుమార్. బాలమ్మ రెడ్డి, కె ధనంజయరావు అహ్వానం కలిగి సి. పిరోజ్‌ఖాన్. ముంతాజ్. హెచ్ఎన్ నందన అకర్షణీయంగా వుంది. క్రయిం చిత్రాల అభిమానులను బాగా ఆకర్షించే చిత్రం.

రామ" చిత్రంపై వ్యాసాల పోటీ నిర్వహించిన ఇండియన్ టొబాకో కంపెనీ వారికి విజయవాడ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ వారు బహూకరించిన షీల్డును మంగళగిరిలో జరిగిన ఫిలిం ఫాన్స్ మహాసభలో శ్రీ ఎన్ టి రామారావు ఆ కంపెనీ వ్రాంచి మేనేజరు శ్రీ జి. ఎస్. మెహతాకు ప్రదానం చేస్తున్న దృశ్యం

చిత్రసమీక్ష:

సి. ఐ. డి. 909

ఎంత కటువు అన్నీ చేస్తున్నయినా పాదాక్రాంతం చేయగల ఒక అయుధ నిర్మాణ రహస్యాన్ని ప్రొఫెసర్ భుద్వాజ్ కనిపెడితే ఆ రహస్యాన్ని తస్కరించడానికి వాంగ్. వాన్గ్ అనే ఇద్దరు వేర్వేరు దేశాల నాయకులు ప్రయత్నిస్తారు. ఈ ఆయుధ నిర్మాణ రహస్యం తెలిసిన ప్రొఫెసర్ కుమార్తె రేష్మా కూడా ఇందులో ప్రధాన పాత్ర వహిస్తుంది. దుర్మార్గులు ప్రొఫెసర్ భార్యను ఎత్తుకుపోయి హింసిస్తారు. ఆయన కుమార్తెను తస్కరించడానికి ఎత్తులు వేయగా, వారి ఎత్తులకు పైఎత్తులు వేసి సి. ఐ. డి 909 వారిని ఓడించడం ఈ చిత్రంలోని ఇతివృత్తం.

ఇలాంటి కథ గల చిత్రం అనేకాధ పరిశోధక చిత్రాల ప్రేమికులకు ఎంత దాగుంటుందో ఊహించుకోవచ్చు. సామాన్య ప్రేక్షకులకు ఆకర్షణీయమైన దృశ్యాలు ఈ చిత్రంలో కొల్లలుగా వున్నాయి. ఓ. పి. నయ్యర్ సంగీతం ఏకగ్రీవంగా ఎన్నతై మరికొందరు సభ్యులను కోతపెట్టు చేసుకునే అధికారం కార్యవర్గానికి యివ్వబడింది.

— చందు

చిత్రసమీక్ష:

"నేనంటే నేనే"

హాస్యరస శృంగార చిత్రం ఇది.

రంగపురం రాజకుమార్ తన పుట్టిన రోజున తన స్నేహితుల్ని తండ్రి సేట్లగా మాట్లాడి గె ఓయిటం ధరించలేకపోతాడు. తండ్రుంచే అనహ్యంగా ఇలు పిడిని వెళ్ళిపోతాడు. మహారాజా (ఎ. వి. సుబ్బారావు) మండపం ఎక్కుతాడు.

ఎదిహేను సంవత్సరాల తర్వాత మహారాజా మరణిస్తూ తన మిత్రులు కొంతమందికి ఆస్తిని అప్పగిస్తూ రాజకుమార్ అలవాట్లని తెలియజేసే ఒక పైలు ఇస్తాడు.

ఈ మిత్రులందరూ పేరర్లా రాజకుమార్ కోసం ప్రకటన చేస్తారు నేనే రాజకుమార్ అంటూ ఒకరివెనుక ఒకరుగా కృష్ణంరాజు, కృష్ణ. నాగభూషణం (అతని భార్య రాధా కుమారిరోపాటుగా) వస్తారు. రాజకుమార్ ఎవరో నిర్ణయించే కమిటీ సభ్యులందరికీ మతిపోతుంది.

కథ ఇక్కడినుంచి స్పీడు దుకొంటుంది. రంగూన్‌నుంచి కామాక్షమ్మ అనే ఆవిడ వస్తుంది. కథ మరో మలుపు తిరుగుతుంది. కృష్ణ, నాగభూషణం, కృష్ణంరాజు అసలు రాజకుమార్ కానని నిరూపిస్తారు అని రెండు రోజులు గడువు తీసుకొంటారు.

ఈ ముగ్గురిలో అసలు రాజకుమార్ ఎవరు? మిగిలిన ఇద్దరూ ఎవరు? మహారాజా కోరినప్రకారం దివాన్ (రాని కొండలరావు)హాతుని గీతని (కథానాయికకాంచన) రాజకుమార్ చేసుకుంటాడా?

అసలీ రాజకుమార్ల నాటకానికి గల చెనక రహస్య కథ ఏమిటి? అన్న విషయాలు తెరమీద చూడవలసిందే.

ఈ కథలో సస్పెన్స్ ప్రేక్షకుల్ని వుక్కిరి బిక్కిరి చేస్తుంది.

రివాల్వర్ షాట్స్, స్టంట్స్, ప్రేక్షకులకు కావలసినంత కాలక్షేపం.

కాంచన నటన హోయలు ప్రేక్షకుల్ని బాగా అలరిస్తాయి.

ఇదూ తమ్ముడికాలంలో నటుడని పిలుచుకొన్న కృష్ణకిది మరో మైలురాయి. చిలకా గోరింకా లేదు కృష్ణంరాజు హీరోగా కంటె విలన్‌గానే బాగా నటించగలడని విస్పష్టం. ఈ చిత్రంలో అతనికి చక్కటి అవకాశం దొరికింది. నాగభూషణం నటన గురించి చేసే చెప్పనక్కర్లేదు. టాప్ వండర్‌ఫుల్. ఇందులో నాగభూషణం, తన తర్వాతని కూడా నిర్వహించడం మరొక ప్రత్యేకత. మూడోర్లో రమణారావుని తన ప్రత్యేక పోరడిలో దెబ్బకొట్టి ప్రేక్షకుల్ని తెగ నవ్విస్తారు. చంద్రమోహన్‌కి సరైన పాత్ర లభించలేదు మిగిలినపాత్రలలో మిస్ కుమారిగా సూర్యకాంతం. దివాన్‌గా రాని కొండలరావు, కె. వి. చలం, రామచంద్రరావు, దేవీ శాంతకుమార్, సంధ్యారాణి, శ్రీ రంజని (జూ) రాధాకుమారి ఒక్కొక్క నటన ప్రదర్శించారు. నెల్లూరు కాంతారావు వేషం మాట్లకి ప్రత్యేక అర్హతం.

టి. యస్. రాధాకృష్ణ రాసిన కథకు ఛమిడిపాటి రాధాకృష్ణ మృదువైన సంభాషణలు హృద్యం.

శ్రీయుతులు; కొసరాజు. దాశరథి. సి. నారాయణరెడ్డి. ఆరుద్ర. అప్పలాచార్య వ్రాసిన పాటలకు సంగీత దర్శకులు శ్రీ కోసంపాటి కట్టు పేయంగా మళ్ళీ మళ్ళీ వినాలనే విధంగా స్వర కల్పన చేశారు

"ఒకే ఒక గులాబిపై వాలిన తుమ్మెద లెన్నెన్నో"

"వాలాడా ఈ బోటు"

"నేనే ఉన్నాను". అన్న పాటలు ప్రజాదరణ పొందుతాయి.

రాజశ్రీ వారు విడుదల చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఆంధ్రదేశంలోని అన్ని ముఖ్య కేంద్రాలలోను ప్రదర్శింపబడుతోంది.

— చందు

పుస్తకాలు

భారతీయ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న చిక్కులు

భారతీయ ఆర్థిక శాస్త్రవేత్తలలో ప్రొఫెసర్ షినాయ్ ధైర్యవంతుడైన మేధావిగాను, స్వతంత్ర తృక్పథం గలవాడుగాను పేరెన్నిక గన్నవాడు. ఆయన తన అభిప్రాయాలను స్పష్టంగాను, స్వేచ్ఛగాను ప్రకటిస్తాడు. ఆయన చెప్పేదంతా అత్యవసరమైనదే వరవగా వచ్చిన కేంద్ర ఆర్థిక మంత్రుల వ్యవహారాల వల్లనూ, ప్లానింగ్ కమిషన్ లోపాల వల్లనూ భారత దేశ ఆర్థిక విధానం అనేక మార్పులకు లోనైనది.

మన ప్రణాళికలో పెద్ద లోపమేమంటే, కొన్ని నిర్ణయాలు వాస్తవ పరిస్థితులపై ఆధారపడకుండా అదర్శవాదంపై ఆధారపడ్డమే. అందువల్లనే, ప్రణాళిక పాలన్యంపై ప్రజలలో విరాళ ఏర్పడింది. నాల్గవ ప్రణాళిక స్వరూపాన్ని నిర్ణయించడంలో ఎదుర్కొనవలసి వచ్చిన చిక్కులు మన ఆర్థిక పరిస్థితిలోని లోపాలకు నిదర్శనం.

"ఇప్పటి చిక్కులనుంచి మన ఆర్థిక వ్యవస్థను కాపాడాలంటే మన మౌలిక విధానాల సంస్కరణ అవసరమని షినాయ్ పేర్కొన్నారు ఇందుకు మనవనరులను సరిగా అర్థంచేసుకొనడం అవసరం. ఆర్థికవిషయాలపై విస్తృతమైన సాహిత్యం మనదేశంలో వుంది. దానిలో అధికభాగం ప్రభుత్వశాఖలు తయారు చేసినట్టిదే. ఇది కేవలం పాక్షికమైన చిత్రాన్ని మాత్రమే చూపగలవు సమగ్రమైన చిత్రాన్ని అర్థం చేసుగోవాలంటే, అధికార విధానాల పరిధులనుంచి పరిశీలించేవారి రచనలు అదనపు. ప్రొఫెసర్ షినాయ్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ అదే సమయంలో ప్రభుత్వ శాఖలు అందజేసిన వివరాలను పురస్కరించుకుని వాటికి ప్రత్యామ్నాయమైన నిర్మాణాత్మక విధానాలను సూచించే రచయితల కోవకు చెందినవారు.

ఈ గ్రంథంలో వ్యవసాయోత్పత్తుల పరిస్థితి ఆహారం కొరత, పెరిగిపోతున్న ధరలు, విదేశ మారకద్రవ్యం కొరతలు, స్టాక్ ఎక్స్‌చేంజి విదేశ సహాయం, పేద, ధనికవర్గాల మధ్య పెరుగుతున్న అగాధం మొదలైన విషయాలు చర్చింపబడ్డాయి.

పాఠకుల దృష్టిని ఆకర్షించే మిత్రం రెడ్‌టేపిజాన్ని, ఇన్‌స్పెక్టర్ పెరుగుదల విరోధంలో వైవల్యాన్ని విమర్శించడంలో తీవ్రమైన భాషను రచయిత వుపయోగించారు. మొట్టమొదట ఇన్‌స్పెక్షన్‌కు స్వస్తి చెప్పాలని ఆయన పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థను చక్కబరచడానికి సత్వరచర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టంచేస్తున్నారు. మన అభివృద్ధిని కుంటుపడుతూ సంపదకు, ఆదాయానికి మధ్య అగాధాన్ని పెంచేకొద్దీ కష్టాలు ఆయన వ్యతిరేకిస్తున్నారు. స్థిరత సంబంధమైన అడ్డంకులు ఆదాయ సంబంధమైన ఆలోచనలు సరిగా ఆలోచించడానికి అవరోధంగా వున్నవని ఆయన చెబుతున్నారు. విదేశ సహాయం అనివితికి, విలాస జీవితానికి, పారిశ్రామిక అసమానతకు దారితీస్తున్నదని ఆయన అరోపిస్తున్నారు. అందువల్ల, అదికోత్పత్తికి అయన అత్యధికమైన ప్రాముఖ్యాన్ని ఇస్తున్నారు. తన్మూలంగా ప్రజాసామాన్యం సంపదలో భాగస్వాములు కాగలరని ఆయన విశ్వాసం. ఇస్పటి పరిణామాలు వినాశానికి దారితీయడానికి పూర్వమే మన విధానాలలో ముఖ్యమైన మార్పులు రావాలని ఆయన సూచిస్తున్నారు.

వాస్తవిక వైఖరితో, నూతన దృక్పథంతో ఆలోచిస్తున్నందువల్ల ఆర్థిక విషయాలపై పునరాలోచనకు ఈ గ్రంథం అవకాశమిస్తున్నది.

దేశ ఆర్థికాభివృద్ధిని లక్షిస్తున్నవారు ఈ గ్రంథాన్ని తప్పక చదవాలి.

India's Economic policy By B R. Shenoy. Published by Popular Prakashan, Bombay-34. Price : Rs. 25/-

—సి వి శర్మ

సహకారోద్యమం: సర్వరోగ నివారణి?

వైట్టుబడిదారీ విధానం సాధారణ మానవునికి ఎన్నడూ నచ్చదన్నది ఈ గ్రంథానికి ప్రాతిపదిక అని గ్రంథకర్త పేర్కొన్నారు. అలాగే సోషలిజం కూడా. అది ఎర్రజెండాపై జాతీయ యాజమాన్యాన్ని విధిస్తున్నది. మరి, కేపిటలిజం, కమ్యూనిజం తమ ప్రాతమిక ప్రయోజనాలలో విఫలమైనందువల్ల, ప్రత్యామ్నాయ మేమిటి? ఇందుకు రచయిత జవాబు - ఆ నిస్పృహ వర్గయాజమాన్యం, లేదా సహకారం. దానికి ఏమి పేరుపెట్టినా, "ఉటోపియా" అవతరించాలని సురేష్ వైద్య కోర్కె. సామాన్యమానవుని కోర్కెలను తీర్చడానికి విఫలమైన పెట్టుబడిదారీ విధానం. సోషలిజాలను గురించి శ్రీ వైద్య ఈ గ్రంథంలో వివరించి సమసమాజ వ్యవస్థపై ఆధారపడిన తన స్వాప్నిక జగత్తును గురించి వివరించారు. మానవుడు- ప్రతి మానవుడు- ఆ నిస్పృహయజమాని అయి, దోపిడీకి అవకాశం లేకుండా విశిష్టమైన రాజకీయాధికారాన్ని చిలాయించే వ్యవస్థ వాస్తవిక చిత్రణ యివ్వడానికి ప్రయత్నించినట్టు రచయిత చెబుతున్నారు.

ఈ కొత్త సమాజ వ్యవస్థనుగురించి వివరించే సందర్భంలో రచయిత భాషాదాటుర్యాన్ని హెచ్చుగా ప్రదర్శించారుగాని వాస్తవ్యక్తి ప్రజాస్వామ్యాన్ని గురించి, జీవితపు విలువలను గురించి తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఏమైనా, శ్రీ సురేష్ వైద్య తన వాదాన్ని సమర్థంగాను, వివరంగాను చెప్పడానికి ప్రయత్నించారు.

New Direction By Suresh Vaidya. Published by Atma Ram & Sons. Delhi-6. Price : Rs 10/-

—సి వి ఎస్.

రామేశ్వరం దేవాలయ శిఖరం

—ఫొటో- ఎన్. గిరిధర్.

మా వూరు కథలు - 20

మావూరు సర్పంచ్

మా వూరు సర్పంచ్ మరెవరో కాదు. స్వయాన మా మేనమామ కొడుకు ముత్యాలరావే. మూడు పదులకు మూడు సంవత్సరాలు తక్కువగల మంచి ప్రాయంలో వున్నాడు. ముఖ్యంగా బి. ఏ. మూడు సంవత్సరాలు తప్పి, ఆపైన మళ్ళీ పరీక్షకు కూర్చోవడం కంటె ఉత్సాహ రాజకీయాలలో శిరస్సు దూర్చడం ఎక్కువ ప్రయోజనకరమని భావించి, మొండిగా పూనుకొన్నాడు. తాతముత్తాతలు అతనికి ఉత్తరంగా సంపాదించిన ఆస్తికి అగ్గిపుల్ల వెలిగించి, కొంత హారతి కర్పూరంలా కరిగించి, పంచాయతీ బోర్డు మెంబరుగా నెగ్గి, సర్పంచ్ అయి తలకు ఎగగట్టాడు. గ్రామాభ్యుదయానికి, గ్రామ ప్రజల సాంఘిక, ఆర్థిక నైతిక స్థితిగతులను మెరుగుపరచడానికి, పణాళికాబద్ధమైన కృషితో గ్రామీణ వ్యవస్థను బాగుపరచడానికి వెండికరియలో డుక్కున్నట్టుగా ఎన్నికల ముందు వేదికలపై ఉపన్యాసాలు దంచాడు. అతని ఉపన్యాసాలు మేకపిల్లలా నమ్మి ప్రజలు ఓట్లు వేశారా, అతను ప్రజలపై ప్యాంఫ్లెట్లలా వినిపిస్తే కరెన్సీ నోట్లను అందుకుని ఓట్లు వేశారా-అన్న మీమాంస అప్రస్తుతం. ఏది ఏమైనా ముత్యాలరావు మా వూరికి సర్పంచ్ అయినాడు. వారి కుటుంబచరిత్రలో ఆ ఖ్యాతి మొదటిసారిగా అతనికే దక్కింది.

ఎంపాయితీ బోర్డు ఆఫీసులోని రాజసింహాసనం లాంటి ప్రెస్ కుర్చీని ముత్యాలరావు ఆక్రమించుకుని రెండేళ్లయింది. ఆఫీసుకు కొత్తగా రంగులు వేయించాడు. బోర్డు మీటింగు జరిగే హాలులో ఫ్యాన్లు పెట్టించాడు. అంతకు మునుపు యించి ముత్యాలరావు ఉళ్లో ఏ రోడ్డుకు నీడికెదు పట్టి వేయించలేదు. ఏ ముదుగు నీటి ప్రవాహానికి అడ్డుకట్ట కట్టలేదు. ఏ వీధి దీపానికి మళ్ళీ ప్రాణ ప్రతిష్ఠ చేయలేదు ఏ ఒక్క పథకాన్ని అమలు పరచడు, ముత్యాలరావు ఆదర్శాలన్నీ నాలుక తడిలోనే పిలిచిపోయాయిగాని-ఆచరణ చేతల దాకా రాలేదు. అందుకు గ్రామస్థులు గగ్గోలుపెట్టడా ముత్యాలరావు ముక్కుపుటాల్ని కదిలించలేదు. అతడు దానిలో నీరులాంటి మనిషి. ఆ నీటి అవసరం ఎట్టినవాళ్లే అతని దగ్గరకు వస్తారు.

ఒకరోజు మధ్యాహ్నం ఏమి తోచక నేను ముత్యాలరావు ఇంటికి వెళ్ళాను. దాబా వసారాలో కూర్చుని దినపత్రికను దీక్షగా చదువుతున్నాడు. నన్ను ఆహ్వానించి కూర్చుండబెట్టాడు.

"ఏమిటి విశేషాలు?" అన్నాడు ముత్యాలరావు పేపర్లు మడుస్తూ.

"నువ్వే చెపాలి మేజరు పంచాయతీకి సర్పంచ్‌వి" అన్నాను సిగరెట్టు వెలిగిస్తూ

"ఏముంది? ఉరు బాగానే ఉంది గా తగలయిదాలేమీ లేవు. వానలుకురుస్తున్నాయి. పంటలు పండుతున్నాయి. సూర్య చంద్రులు గతి తప్పలేదు. రోజులు సాధారణంగానే దొర్లిపోతున్నాయి."

"ఇదంతా నీవల్లనేనా?"

ముత్యాలరావు ఇంగు తిన్నాడు చీమ కళ్ళను చెంపకు చేరెడుచేసి చూశాడు.

"నీ పంచాయితీపాలన మరీఅధ్వాన్నంగా ఏడిసించోయే! యువకులిదీ, నాలుగు అక్షరముక్కలు నేర్చినవాడివీ, ఆదర్శాలు వల్లించినవాడివీ, గ్రామాన్ని అభ్యుదయ దృష్టిలో ముందుకు తీసుకురావల్సిన వాడివీ. ఇలా మన్నుదిన్న పింజేరిలా, కూపస్థ మండూకంలా, గోళ్ళు గిల్లుకుంటూ ఎడక కుర్చీలో పేపరు పడుపుకుంటూ కూర్చుంటే గ్రామానికి, దేశానికి ప్రయోజనమేమిటి? పల్లె పట్టులు మనదేశానికి వెన్నుముక లాంటివని తెలియదా? నీలాంటి సరంలేని వాలుక గలవాళ్ళు సర్పంచ్‌లుగా వుంటే దేశం ఎలా బాగుపడుతుందోయ్? గ్రామీణ వ్యవస్థ ఎన్నాళ్ళకు స్వయంపోషక శక్తిని సంపాదించుకుంటుందిరా" అన్నాను ఘాటుగా. కాని ఆ మారెకారం ఏమీ పని చేయలేదు.

బర్తకస్తులిలా బిగ్గరగా నవ్వాడు ముత్యాలరావు.

"ఉపన్యాసాలకు పనికొచ్చే మాటలు గాని, ఇవి ఆచరణలో సాధ్యపడేవి కావు. మన ఊరికి నేను సర్పంచ్‌ను ఎలా అయినానూ? ప్రజలు నామీద ప్రేమాభిమానాలకొద్ది ఎన్నుకొన్నారా? లేదు. పది హేనువేల రూపాయల్ని పసుపు కుంకుమలతో సమర్పిస్తేగాని గద్దెనెక్కే అర్హతలేదు. తీర్థంకోసం ఎగబడే స్వార్థం ప్రజల్లో ఎప్పుడైతే ఎక్కువయిందో ప్రజాసేవ చేయాలనే కాంక్ష నాలో సన్నగిల్లింది. పై పెచ్చు ఏ పని చేద్దామన్నా అనేకమైన అడ్డంకులు. పడమటివీధికి మెటల్‌రోడ్డు వేద్దామంటే తూర్పువీధివాళ్ళ అడ్డుపుల్లలు. తూర్పువీధికి మెటల్‌రోడ్డు వేద్దామంటే దక్షిణపువీధివాళ్ళ పవాళ్ళు. రోడ్లన్నింటిని రిపేరుచేసి అద్దంలా వుంచుదామంటే పంచాయతీలో డబ్బు చాలదు. పంచాయతీకి పుష్కలంగా డబ్బు రావాలంటే ప్రజలు పన్నులుకట్టాలి. పన్నులు కట్టాల్సి వచ్చేసరికి పెద్ద రైతులు కూడా తిమ్మిని బమ్మినిచేసి తప్పించుకోవాలని చూస్తున్నారు. సమితి ప్రెసిడెంట్ మన ఎదిరి పార్టువాడు సమితి నుంచి మన పంచాయతీకి అట్టే గ్రాంటులు వచ్చే యోగం లేదు. ఏ అభివృద్ధి కార్యక్రమంలోను వాళ్ళు మనవూరిపై దయ చూపడం లేదు. అందుచేతనే నాలో ఉత్సాహం చచ్చిపోతోంది."

అంతలో పంచాయితీ బోర్డు ఆఫీసు ప్యూను ఒక ఉద్యోగిని వెంటబెట్టుకొని సర్పంచ్ దగ్గరకు వచ్చాడు. ఆ ఉద్యోగిని మర్యాదగా ఆహ్వానించి కూర్చుండబెట్టాడు. ముత్యాలరావు.

"నా పేరు - నందనరావు. వ్యవసాయ శాఖలో ఉద్యోగిని. అగ్రికల్చరల్ అసిస్టెంటును. అధునిక శాస్త్రీయ పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా కలిగే లాభాలను ఎరువులను ఉపయోగించే విధానాలను. క్రిమికీటకాదుల వల్ల వంటకు కలిగే నష్టాలను, వాటి నివారణోపాయాలను బోధించడానికి వచ్చాను. మీరు ఈ ఉళ్ళోని కొంతమంది రైతుల్ని సమావేశపర్చి, ఒక మీటింగు ఏర్పాటు చేస్తే నేను మాట్లాడగలను" అన్నాడు నందనరావు నులివెచ్చని ఉత్సాహంతో.

"మీది ఏ వూరు?" అన్నాడు సర్పంచ్ ముత్యాలరావు.

"హైదరాబాద్"

"మీ నాన్నగారు ఏం చేస్తూంటారు?"

"రాయడు."

"మీకు మాగాణి, మెట్టా భూములున్నాయా?"

"లేవు."

"మీరెప్పుడైనా వ్యవసాయం చేశారా?"

"లేదు."

పెద్దపెట్టున పక్కున నవ్వాడు మావూరు సర్పంచ్. అవ్యవసాయోద్యోగి అనవ్వును అర్థం చేసికోలేక నాకేసి అయోమయంగా చూశాడు. నేను తల గోడకేసి త్రిప్పుకున్నాను.

అంతలో అవమానంతో మొహాన్ని తుమ్మచెక్కలా మార్చుకున్న అగ్రికల్చరల్ అసిస్టెంటు నోరు విప్పాడు:

"నేను ప్రభుత్వోద్యోగిని. నా ఉద్యోగ ధర్మాన్ని నేను నెరవేర్చాలి."

"పర్వాలేదు నెరవేర్చుకోండి. మీకు కావాల్సింది మా వూళ్ళో ఒక రైతుల సభ దీర్చినట్టు, అధునిక వ్యవసాయ పద్ధతుల మీద ఉపన్యసించినట్టూ - ఒక స్టేటుమెంటే గదా!"

"అవును"

"దానిదేముంది? ఆ స్టేట్‌మెంటు తయారుచేయండి. నేను సంతకం పెడతాను, విన్న ఇల్లాగే కుటుంబ నియంత్రణ మీద పెద్ద మీటింగు పెట్టినట్టు, ప్రజలకు దాని అవశ్యకతను గురించి విస్తులంగా వివరించి చెప్పినట్టు ఒక స్టేట్‌మెంటు మీద సంతకం పెట్టాను. విజంగా ఆ మీటింగు పెట్టనూలేదు ఉపన్యాసాలు ఇవ్వనూలేదు. ఆ ఉద్యోగి ఆ స్టేటుమెంటుతో నేనంతృప్తిపడి చిరునవ్వు నవ్వుతూవెళ్ళారు" అన్నాడు మావూరు సర్పంచ్ బద్ధకంగా వొళ్ళు విరుచుకుంటూ.

అగ్రికల్చరల్ అసిస్టెంట్ తోలుసంచీలోంచి కొన్ని కాగితాలు తీశాడు-మీటింగు తాలూకు స్టేట్‌మెంటును తయారు చేయడానికి.

నా నోరెండిపోయింది.

—తాల్లూరు నాగేశ్వరరావు.

సమర్పకులు

అమెరికా ఉపాధ్యక్ష పదవికి

డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి

శ్రీ ఎడ్మండ్ మస్కీ

అమెరికా ఉపాధ్యక్ష పదవికి డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా నామినేట్ చేయబడిన సెనెటర్ ఎడ్మండ్ మస్కీ ప్రసంగానికి బొత్తిగా అపరిచితుడు. నిజానికి, అయన డెమొక్రాటిక్ అభ్యర్థి కావడం చాలామందికి ఆశ్చర్యం కలిగించింది. ఎందువల్లనంటే స్వదేశంలోకూడా అయన పేరు అంతంత మాత్రంగానే తెలుసు.

రెండువిధాల అయన మైనారిటీ వర్గానికి చెందిన వాడు. అయన కెనెడీ వలెనే రోమన్ కాథలిక్. రెండవది - అయన పోలిష్ జాతీయుడు. బహుశా ఈ రెండు కారణాలవల్లనే అయన పార్టీ అభ్యర్థి అయివుండవచ్చు. రోమన్ కాథలిక్ కావడంవల్ల వారి వోట్లన్నీ పడగలవని డెమొక్రాటిక్ పార్టీ అధికారులు ఆశించివుండవచ్చు. మరి, అయన తూర్పు యూరోపియన్ దేశమైన పోలెండ్‌కు చెందిన వాడైనందున అమెరికాలోని తూర్పు యూరోపియన్ దేశాల మైనారిటీ వర్గాలవాడుకూడా వోటుచేయగలరని వారు భావించివుండవచ్చు.

శ్రీ మస్కీ పేదకుటుంబంలో జన్మించారు. తండ్రి దర్జీపనివాడు. అయనఅసలు పేరు మార్షిమస్కీ. ఇది రష్యన్ పేరుగా ధ్వనిస్తున్నందున దాన్ని అయన మస్కీ అని మార్చుకున్నాడు. ఎడ్మండ్ మస్కీ విద్యార్థిగా మంచిపేరు తెచ్చుకున్నాడు. కష్టపడి న్యాయవాదవృత్తిలోకూర్చుని, ప్రాక్టీసు పెట్టాడు.

అయన ప్రాక్టీసు పెట్టిన రెండేళ్ళకే అమెరికా రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రవేశించినందువల్ల అయన సైన్యంలో చేరాడు. యుద్ధానంతరం మస్కీ రాజకీయరంగంలో ప్రవేశించాడు. మెయిన్ రాష్ట్ర అసెంబ్లీకి అయన డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి గెలుస్తూవచ్చాడు. ఆ సభలో మెజారిటీ రిపబ్లికన్‌లది. అందువల్ల ఆ తరువాత మస్కీ ప్రతిపక్షనాయకుడైనాడు. 1954లో అయన రాష్ట్ర గవర్నర్ పదవికి పోటీచేసి గెలుపొందడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. 1958లో అయన సెనెటర్‌గా ఎన్నిక కావడం తిరిగి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది.

మస్కీ లిబరల్ భావాలు గలవాడుగా ప్రసిద్ధికెక్కాడు. అయితే, వియత్నాం విషయంలో అయన డాన్సన్ విధానాలను సమర్థించారు. మరి, మరొక సారి అయన ప్రసంగాన్ని ఆశ్చర్యపడుతూనేమో వచ్చే నవంబర్‌లోనే తేలుతుంది.

మస్కీ వయస్సు 55 సంవత్సరాలు.

రాశిచక్రం

రాహు	శని		
	రాశిచక్రం		కుజ
			సూర్య, గురు
			శుక్ర బుధ

8-9-68 మొదలు 15-9-68 వరకు

గ్రహస్థితి : మేషంలో శని; కర్కాటకంలో కుజుడు; సింహంలో సూర్య, గురువులు కన్యలో బుధ శుక్ర కేతువులు; మీనంలో రాహువు చంద్రుడు ధనుర్మకర, కుం.భ. మీనాలలో —

• • •

ఈ వారం వేరుశనగవన్ను నూనె ధరలు తేజీ ధోరణిలోనే ఉంటవి.

మేషం : (అశ్విని. భరణి. కృత్తిక. (1 పా.)

ఈ వారం యోగదాయకమయినదేగాని: అర్థు. శ్రమ ఎక్కువగా అవుతూవుంటవి, బంధువులకు సహాయం చేస్తారు. ఈ వారం స్థిరాస్తి. ఎకువులు. వాహనాలు మొదలయినవి సంపాదించుకోటానికి అవకాశాలు వస్తవి అయితే. యీ సంబంధంలో అవసరమయిన దానికన్నా ఎక్కువగా డబ్బు అర్థు పెట్టడం జరుగుతుంది. ఎంతలాభకరంగా కనబడినా. వ్యాపారాలలో భాగస్థులను చేర్చుకొనకుండా వుండడం మంచిది. 12, 13 తేదీలలో సుఖసంతోషాలకు అటంకాలు, త్రిప్పుడు.

వృషభం: (కృత్తిక 2 పా. రోహిణి. మృగశిర 1, 2, 3. పా.)

దాన ధర్మాలకోసం. అస్తుల సంతోషంకోసం ఈ వారం డబ్బు ధారాళంగా అర్థు పెట్టుతారు. అయినా కొందరు అసంతృప్తి కనబడుస్తారు. దీనిని మీరు బాధపడు చేయనక్కరలేదు. కోర్టు వ్యవహారాలలో కొద్ది నష్టానికి తలఒగ్గి పరిష్కారం చేసుకోవడానికి ఒప్పుకొనడం మంచిది. ఈ రాశి డాక్టర్లు యీ వారం బాగా డబ్బు సంపాదిస్తారు 10, 11 తేదీలలో విద్యా ప్రయత్నాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

మిథునం : [మృగశిర 3, 4 పా. ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పా.]

అయినవారితోనే కొందరు మీ వల్ల ఎప్పుడు ఏమి పొరపాటు జరుగుతుందా, ఎప్పుడూ ఎల్లా పోట్లాడుదామా అని ఎదురు చూస్తూ వుంటారు. మీరు మాట్లాడే పదార్థాలలో ఎంత జాగ్రత్తగా వున్నా, అవతలివారికి తప్పులు దొరుకుతూనే వుంటవి. ఈవారం విద్యా వ్యాసంగాలలో బాగా అనుకూలంగా వుంటుంది. వాద, వివాదాలలో అనుకూలత కలుగుతుంది. 12, 13, 14 తేదీలలో వృత్తిలో లాభ, గౌరవాలు. సంఘ కార్యాలలో విజయం.

కర్కాటకం : (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

అడంబరాలు. అట్టహాసాలు లేకుండా ప్రారంభించిన ప్రయత్నాలలో లాభపతితలు పొందుతారు కోర్టు కచేరీ వ్యవహారాలు గౌరవంతో అనుకూల మవుతవి. మీ ప్రయత్నం లేకుండానే మీలో కొందరు చేరి, వృత్తి, వ్యాపారాలు పాగిస్తారు, ఇతరుల వద్దనుంచి రావలసినడబ్బు. అస్తిసంతృప్తికరంగా చేతికి వస్తవి. ఎంత సన్నిహితులకైనా, వ్యవహారాల హామీల విషయం మంచిది కాదు. 13.14 తేదీలలో సంబంధం లేని వ్యవహారపు చిక్కులు; తిరుగుడు.

సింహం : (మఘ.పుబ్బ. ఉత్తర 1 పా.)

గ్రహబలం అనుకూలంగా ఉండేకాలమిది. అస్తి వృద్ధి ప్రయత్నాలు గావి, వ్యాపార ఉద్యోగ ప్రయత్నాలుగావి. తలపెడితే, ఒక్కుటు లేకుండా నెరవేరుతవి అశించిన దానికన్నా ఎక్కువ లాభం పొందగలుగుతారు. ఎదుటి వారివద్ద దైవ్యం కనపరచనక్కరలేదు. పనులు నెరవేరవేమో ఏమి ఆవేదన పడనక్కరలేదు. ఈ వారం మీకు డబ్బు సంబంధయిన చిక్కులు రావు మిల్లులు, మివనులు వాహనాలు మొదలయినవి సమకూర్చుకొనగలుగుతారు 8, 9. తేదీలలో విద్యాగోష్ఠిలలో అనుకూలత; సన్మాన గౌరవాలు.

కన్య : [ఉత్తర హస్త 2, 3, 4 పా. చిత్త 1, 2 పా.]

విలువయిన ధనం సమకూర్చుకొనగలుగుతారు. కుటుంబకార్యాల ప్రయత్నాలలో మీ అలోచనలు నెరవేరుతవి. ఒక విషయంలోమాత్రం జాగ్రత్తగాఉండాలి. ఈకుటుంబ కార్య విషయాలనుగురించి కొందరు బంధువులతో విరోధాలువస్తవి. కొందరు, వ్యవహారపుచిక్కులు కలిగించడానికిస్నేహ తలపడతారు. వీలయినంతవరకు ఎవరితోను వాగ్వివాదాలు పెట్టుకోవద్దు. నౌకర్లు మొదలయినవారి విషయంలో, డబ్బు విషయంలో దారాళంగా మెలగడం అవసరం. 10,11 తేదీలలో వృద్ధి. భోజనాది ఆసౌకర్యం.

తుల : [చిత్త 2,4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3, పా]

బయట గౌరవాదరాలు, మర్యాదలు, ప్రశంసలు బాగా పొందుతారు. అయితే, వేళకు ఆహార పానీయాలు అమరవు. మీకు అమరవలసిన సౌకర్యాలను గురించి కాని, మీ ఆరోగ్యాన్ని గురించి గాని, ఎవరూ ఆలోచించరు. కుటుంబంలో కూడా దోరణి యిల్లాగే ఉంటుంది. స్థిరాస్తి వృద్ధి ప్రయత్నాలు విఫలమవుతవి. విద్యా వ్యాసంగంలో అనుకూలంగానే ఉంటుంది. మీ డబ్బును, మీ స్వంత మనుష్యులే మీ ఆశాంతికి గాను ఉపయోగిస్తారు. 10,11 తేదీలలో వ్యాపారాలలో అశాంతి; ఉద్యోగంలో తగాదాలు.

వృశ్చికం : (విశాఖ 4 పా. అనూరాధ. జ్యేష్ఠ.)

డబ్బు గుమ్మరించి ఎదుటివారి సంతృప్తి పరచగలమని, మెప్పించగలమని అనుకొనడం పొరపాటు. ఈ భ్రాంతితో మోసపోవద్దు. మీరు వివేకంతో ఆలోచించి, నిర్భయంగా, నిర్లిప్తతతో వ్యవహరిస్తే మీరు సుఖంగా ఉండగలుగుతారు; లంచంపెట్టి దేవుణ్ణి ప్రసన్నుణ్ణి చేసుకోగలుగుతారా? ఆరోగ్యం బాగుండదు. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారం అవుతవి. వృత్తిలో సంతృప్తికరంగానే ఉంటుంది. 12. 13 తేదీలలో డబ్బు చిక్కులతో ధర్మకార్యాలు; వృత్తిలో అనుకూలత.

ధనుస్సు: (మూల, పూర్వాషాఢ. ఉత్తరాషాఢ 1 పా.)

ఎల్లర శుభ కార్యాలను గురించి ఆదుర్దా, ఆవేదన పడవద్దు. ఈ ఆలోచనలు ఒకదారికి రావటానికి కొద్ది నెలలపాటు సహనం వహించ వలసి ఉంటుంది. వృత్తిలో వ్యాపారాలలోను, ఉద్యోగంలోను కూడా. ఈ వారం బాగా అనుకూలంగా ఉంటుంది, సాంఘిక గౌరవ పదవుల కోసం తాపత్రయపడవద్దు. ఎలెక్షన్ల వంటి రాజకీయాలలో దూరవద్దు ఉపయోగపడే, ఆస్తి, వస్తువులు సమకూర్చుకొనండి, 8,9 తేదీలలో ఇతర కుటుంబాల బరువు బాధ్యతలు: ఆశాంతి:

మకరం : (ఉత్తరాషాఢ 2 పా. శ్రవణం. ధనిష్ట 1,2,3 పా)

సమర్థుడు యోగ్యుడు అయినవాని సహాయంతో ఈసమయంలో తలయెత్తిన చిక్కులలోనుంచి బయట పడగలుగుతారు. మీరు మీ శక్తి సామర్థ్యాలను బాగా ఆలోచించుకోకుండా తలమీద పెట్టుకొన్న పెద్ద పెద్ద ఒప్పందాలను చలామణీ చేసుకోడానికి మీరు యిబ్బందులు పడుతూవుంటే, ఒకరు మీకు సహాయ పడడానికి వస్తారు. అటువంటి వారివల్ల మీదుకృతజ్ఞతతోను, కాళికాదారధర్మంతోను నడుచుకోవలసివుంటుంది. 10,11 తేదీలలో వ్యాపారాలలో లాభం; శుభకార్యాలను గురించి శుభవార్తలు.

కుంభం : ధనిష్ట 43. పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3. పా.

వృత్తి, వ్యాపారాలలో అతి ముఖ్యమైన మార్పులే రానున్నట్లు కనబడుతున్నది. ఈ పట్టున మీరు కంగారుపాటు చెందవద్దు. ప్రకృతి దేవత మీ ప్రయత్నం ఉన్నాలేక పోయినా మరొక గట్టి అలంబనం అందిస్తుంది. అవిశ్వాసంతో వుండి, విధి ప్రకారం ప్రయత్నాలు చేయండి. వ్యాపారాలలో లోగడకన్నా ఎక్కువ లాభం సంపాదిస్తారు. ఉద్యోగంలో మీరు ఎదురు చూచిన వృద్ధి మార్పులు రావడానికి కొంత ఆలస్యం జరుగుతుంది. 12,13 నేదీలలో విరోధులు అనుకూల ధోరణికి వస్తారు. కుటుంబంలో ఖర్చులు ఎక్కువ.

మీనం: (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.)

ఈ వారం. పైకి ఎన్ని హంగులున్నా, కార్యసాధన అయ్యే అవకాశాలు కనబడవు నమ్మిన బంధువులు సహాయం చేయరు. ఆరోగ్యం బాగుండదు. కుటుంబంలోని ముఖ్యులయిన స్వంత మనుష్యులమధ్య సయోధ్యత ఉండదు. వ్యాపారాలలో, మీతో కొత్తవారు చేరుతారు, లాభం పొందగలుగుతారు., మీకు ఉద్యోగంలో పెద్దగా ప్రమోషన్లు రావుగాని, లోగడ కన్నా స్థిమితం, మనశ్శాంతి ఏర్పడుతవి, సినిమా వ్యాపారంలో మాత్రం తలదూర్చవద్దు 1011 తేదీలలో పెద్దరాబడి పెద్ద ఖర్చులు విద్యాగోష్ఠి.

పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147.11, బాలాజీనగర్, మద్రాసు.14.

చెవుడా లేక సరిగా వినపడదా?

హ్రవణ సాధన నిపుణులు మిమ్మలను ఉచితంగా పరీక్షించి, ఆధునికమైన ఆర్టి-ఓటికన్ శాస్త్రీయ పరికరదూరో మీకు ఎంత చెవుడున్నదో గ్రహించి చెవుడునుబట్టి పరికరమును మరియు సముచితమైన సలహా నివ్వగలరు.

నూతన శ్రవ్య సాధనాలు - పాకెట్ మోడల్స్ లభ్యమగును.

స్థలం	చిరునామా	తేదీలు
గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్. బోర్డింగ్ & లాడ్జింగ్. స్టేషన్ రోడ్డు. గుంటూరు-1.	9 అండ్ 10 సెప్టెంబరు
విజయవాడ	వెల్‌కం హోటల్. గాంధి నగర్. విజయవాడ.3.	11 అండ్ 12 సెప్టెంబరు
ఏలూరు	హోటల్ మనోహర్ ఉడిపి బోర్డింగ్ లాడ్జింగ్. ఏలూరు	13 అండ్ 14 సెప్టెంబరు
రాజమండ్రి	శ్రీనివాస హోటల్. కోర్టు దగ్గర. రాజమండ్రి	15, 16 అండ్ 17 సెప్టెంబరు

సంప్రతించు వేళలు : ఉదయం 9 గం. నుండి మ. 1 గం. వరకు. సాయంత్రం 2 గం. నుండి 6 గం. వరకు.

ప్రతిచోట చివరి రోజు మధ్యాహ్నం 1 గం. వరకు మాత్రమే.

HEARTONE AGENCIES
P. B. No. 7041, BOMBAY-28.
Branch : 13/2, Sivagnanam Road, T. NAGAR, MADRAS-17

Chari

ఉదయమందలి తాజాదనము గంటల కొలది వుండేలా చేసుకోండి...



దానికి కారణమేమనగా పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్! ఉదయం స్నానానంతరం పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను వొళ్ళంతా జల్లుకొంటే తాజాదనము, హాయిని గంటలకొలది వుంచుతుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ యొక్క సేరిత్రైన పరిమళము వొంటి మీద రోజంతా నిలిచి వుంటుంది. చెమటను త్వరగా పీల్చే గుణము గల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ మండే ఎండలో తక్కువలోపే వాతావరణములో మిమ్మలిని చేద రేర్చి, తాజాగా, హా

రైలు ప్రయాణాలలో అవినీతి పద్ధతులు

నిరోధించడానికి విద్యార్థుల సహకారంతో ఉద్యమం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7— టిక్కట్లు లేకుండా రైలు ప్రయాణాలు చేయడం, పోతున్న రైలును చైనులాగి విలువినేయడం వంటి అవినీతికరమైన అలవాట్లను నిర్మూలించడానికిగాను విద్యార్థులసహాయంపొందడానికి దక్షిణ మధ్యరైల్వే ఒకఉద్యమాన్ని ప్రారంభించినట్టు మొన్న ఇక్కడవిడుదలైన ఒక పత్రికా ప్రకటనవలన తెలుస్తున్నది.

ఈ ఉద్యమానికి సత్ఫలితంగా సికింద్రాబాద్ స్టేషనువద్ద ఆగస్టు 31వ తేదీన రైల్వే పోలీసువిభాగంచేత డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎమ్. ఎమ్. వరూక్ ఆటఅధ్వర్యంలో మెహబూబ్‌కాలేజి విద్యార్థులు పదిమంది, ఒక అధ్యాపకుని సహకారంతో నిర్వహింపబడింది.

ఈప్రయత్నంలో 252 మంది టిక్కెట్టు లేని ప్రయాణీకులు పట్టుపడ్డారు. లగేజి లేకుండా ప్రయాణిస్తున్న 45 కేసులు దొరికాయి.

వెయ్యి 776 రూపాయలు అపరాధం క్రింద వసూలుచేయబడ్డాయి.

డా॥ కాళీ (కాళ్ళకూరి శీతారామయ్య)
లివర్ సిరప్
పిల్లల లివరు వ్యాధులు, కామెర్లు, ఉబ్బు కామెర్లు, ఆనాసలకు క్లినిక్.
డా॥ కాళీ మెడిసిన్ హౌసు,
గుడివాడ.



మీ ఇంట్లో ఆనందం

స్టాండర్డు '70' ట్రాన్సిస్టరుతో. ఇరవై రూపాయల వొప్పున వాయిదాల పద్ధతిపై లభ్యమగును. మూడుదాండ్లు 8 ట్రాన్సిస్టర్లు, డబుల్ స్పీకరు కలదు. మీ ఆర్డరును నేడే ఇంగ్లీషులోనే సమోదు చేయండి, అన్నిచోట్లా ఏజంట్లు కావలెను. దర 325/-.
U. S. TRADERS (12-U)
P. B. No 1480, Delhi-6.

వర్గీకృత ప్రకటనలు

కావలెను

"శాంతినగర్ రవీంద్ర హైస్కూలునందు పనిచేయుటకు గ్రేడు II తెలుగు పండితుడు కావలెను. దరఖాస్తులు 10-9-68 లోపుగా హెడ్మాస్టరుకు. మహబూబ్‌నగరు జిల్లా విద్యాశాఖాధికారికిని పంపవలెను."

హెడ్మాస్టరు అండ్ కరస్పాండెంటు, రవీంద్ర హైస్కూలు, శాంతినగరు, అలంపూరు తా॥ మహబూబ్‌నగర్ జిల్లా.

ప్లాట్లు అమ్మబడును

శ్రీ లక్ష్మీనగర్ కాలనీ, హైదరాబాదు-విజయవాడ రోడ్డు సమీపమున దిల్‌సుఖ్ నగర్ బస్సు డిపోకు 1 మైలు దూరము నీరు విద్యుచ్ఛక్తి, బస్సు గలవు.

ఎర్నేని కిశోర్‌కుమార్,
5-4-730. సూపర్‌బజార్ ఎదుట,
హైదరాబాదు. ఫోన్లు : 45995. 43082.

తాడేపల్లి గ్రామ పంచాయతీ (గుంటూరు జిల్లా)

టెండరు నోటీసు

ఈ పంచాయతి పరియాలో దిగువ తెల్పిన పనులు చేయు నిమిత్తం సీలువేసిన టెండర్లు ది. 16-9-68 సాయంకాలం 3 గంటలకు తాడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయములో పంచాయతీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే తీసుకొనబడును. అదే రోజు సాయంకాలం 3.30 గంటలకు తెరువబడును. యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలుసుకొనవచ్చును.

పనులు వివరం	ఎస్టిమేటు విలువ	టెండరు డిపాజిట్టు
1. 14 వివిధ రకముల పనులు	రు. 34,000/-	—
2. ఒక ఎద్దు లేక దున్నచే లాగబడు రబ్బిషు బండి (A. D. U. ఎక్విపుమెంటు)	—	రు. 50/-
3. రబ్బిషు బండి లాగుటకు ఒక ఎద్దు లేక దున్న సప్లయి చేయుటకు	—	రు. 20/-

(సం) సిహెచ్, తిరుపాలు,
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.
5-9-68.

బెండపూడి సర్పంచ్ హత్యకేసు

అప్పారావు శవం పడివున్న తీరు: పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు సాక్ష్యం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబరు 7— ఇక్కడి తూర్పుగోదావరి ప్రిన్సిపల్ సెషన్సు జడ్జి శ్రీ కె. వెంకట రంగయ్య ఎదుట జరుగుతున్న బెండపూడి సర్పంచ్ హత్యకేసు విచారణలో 15 వ రోజు అయిన నిన్న 49 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా అన్నవరం పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు కె. కొండలరాజు తమ సాక్ష్యంలో ఈకింది విధంగా చెప్పాడు:

"28.4.64 నుంచి అన్నవరంలో సబ్ ఇన్‌స్పెక్టరుగా పనిచేస్తున్నాను. 22-3-68 ఉదయం రెండు గంటలకు ఇంట్లో నిద్రపోతుండగా తల్లం సూర్యారావు (8వ సాక్షి) పుట్టా కాయితమ్మ వచ్చారు. బెండపూడిలో కొంగర ముత్యాలరాజుగారి ఇంట్లో ప్రెసిడెంటు అప్పారావుగారు కరెంటు షాకు కొట్టి చనిపోయారని మంగాయమ్మ చెప్పి రమ్మందని సూర్యారావు నాతో చెప్పాడు. ఏమిజరిగిందో కాగితంమీద వ్రాసిఇవ్వండి మీరు సేవనుకు పదండి అని నేను బట్టలు వేసుకొని స్టేషనుకు వెళ్ళాను. అక్కడ తల్లం సూర్యారావు కాగితంపై వ్రాసి ఇచ్చాడు.

"తరువాత గ్రామ ముఖ్యుల వద్దనుంచి రిపోర్టు వచ్చినది. ఈ రెండు రిపోర్టులు జనరల్ డైరీలో వ్రాసుకున్నాను. ఈ రిపోర్టు ననుబట్టి కరెంటు షాకువలన మరణం సంభవించినట్టుగా భావించి రిజిష్టరులో వ్రాశాను.

ప్ర: ఏ నేరంకింద కేసులు రిజిష్టరు చేశారు?

సాక్షి: కాగ్నిజబుల్ అఫెన్సు కాదని ఎఫ్.ఐ.ఆర్. వ్రాశాను. తరువాత కానిస్టేబుల్స్‌తో బయలుదేరి బెండపూడి 2.45గంటలకు చేరాము. నాకు రిపోర్టు చేయడానికి వచ్చిన ఇద్దరు నాకు రిపోర్టు వ్రాసి ఇచ్చిన తరువాత ఏమైనా లోపాలు నాకు తెలియదు. అంతకు ముందుకూడా నాకు మంగాయమ్మ ఇల్లు తెలుసు. గేటుదాటి ముందుఇల్లు. కచేరి దాటిన తరువాత రెండు సిమెంటు బెంచీల మధ్య శవం వుంది. ఒక కావిలా వాడు ఉన్నాడు.

"శవం వున్నచోట దీపాలు లేవు వెనుక ఇంట్లో దీపాలు వున్నాయి. శవం ప్రక్కన చాటాది బుల్లెమ్మ ఏడుస్తూ కూర్చున్నది. దగ్గరలో మంగాయమ్మ, వంట మనిషి చిట్టెమ్మ కూడా కూర్చొని వున్నారు."

మంగాయమ్మ మామూలుగానే వున్నదా అని అడిగిన దానికి సాక్షి మామూలు మనిషిగానే వున్నదని చెప్పాడు.

"తరువాత శవం దగ్గర కాపలా ఉంచాను. తెల్లవారిదాకా ఈ చనిపోయిన అప్పారావుగారి పిల్లలు, భార్య, ఒక ఉపాధ్యాయుడు, శ్రీరామచంద్రచౌదరి, ఇతని స్నేహితుడు కృష్ణమూర్తి అంతా కారు నుంచి దిగి లోనికి శవం దగ్గరకు వెళ్ళారు. పిల్లలు శవం దగ్గరకు వెళ్ళి ఏడ్చారు. భార్య లోపలికి వెళ్ళిపోయినది. తరువాత పిల్లలు లోపలికి వెళ్ళారు. తరువాత కచేరి చావడి వరండాలో కూర్చున్నాను. అరవ ముద్దాయి బుల్లెమ్మ అక్కడకువచ్చిన అరగంటకు పిల్లలతో బెండపూడి పూరికి ఇండిలో వెళ్ళారు. వారు భయంగా వుంది కాబట్టి స్టేబుల్‌ను వెంట పంపమంటే ఒక కానిస్టేబులీను వారితో పంపాను. తెల్లవారేదాకా నేను అక్కడనే వున్నాను. తెల్లవారిన తర్వాత అన్నవరంనుంచి ఎలక్ట్రిషన్ వైర్‌మన్‌ను పిలిపించి ఎలక్ట్రికల్ ఇంజనీరుగారి కోసం కబురుచేయమని అతనితో చెప్పాను.

ఎలక్ట్రికల్ ఇంజనీరు 12 గంటలకు వచ్చారు. నేను ఈలోపుగా పంచాయితీదారులకు, సాక్షులకు కబుర్లు పంపిస్తున్నాను.

ప్ర. పి. ప్రశ్న: ఈలోపుగా ఏమి జరిగింది.

సాక్షి: ముత్యాలరాజు (2 వ ముద్దాయి) ఉదయం పది గంటలకు కాకినాడ నుంచి వచ్చిన బస్సులో నుంచి దిగి వచ్చాడు.

వారి ఇంట్లోనుంచి ఏడ్పులు ఏమీ విని పించలేదని సాక్షి చెప్పాడు.

శవ పంచాయితీ 12 గంటలకు ప్రారంభించామని. అప్పుడు ఎండ చాల జాస్తీగా వున్నదని సాక్షి చెప్పాడు.

"నేను మంగాయమ్మ స్టేట్‌మెంటురికార్డు చేయబోతుండగా ఎలక్ట్రికల్ ఇంజనీరు మహలక్ష్మీగారు వచ్చారు. నేను కూడా స్టేటుమెంటు తీసుకుంటానన్నారు. మరణం గురించి మంగాయమ్మగారిని వారుఅడిగారు. నేను స్టేటుమెంటు తీసుకుంటుండగా ఇంజనీరుగారుకూడా తీసుకొంటానని వారు ఎవరినో వ్రాయిస్తున్నారు.

ప్ర: పంచాయితీదార్లు ఎవరెవరు?

సాక్షి: మద్దకూరి జోగారావు, రాయవరపు సుబ్బారావు (గ్రామకరణం) పుట్టా వెంకట్రాజు, బూర్ల సర్వారావు, కొరపాటి గన్నయ్య.

ప్ర: ఇంకెవరివద్ద తీసుకున్నారు?

జ: మద్దుకూరి బుల్లెమ్మ (8వముద్దాయి) పిమ్మకాయల చిట్టెమ్మ (3వ ముద్దాయి) గింద్రెడ్డి రాములు, చాటాది బుల్లెమ్మ-వారిని విచారించాము.

ప్ర: శవపంచాయితీ జరిపారా?

జ: జరిపాను. రెండు సిమెంటు బెంచీలమధ్య శవం వున్నది. శవం కుడి చేయిచావివుంది. దానిమీద తలకాయవుంది. ముక్కులోనుంచి నల్లరక్తపు నీరు కారుతోంది. శవంపై లుంగీవుంది. అంచులు గల ధోవతి రొమ్ముపై వున్నది. దానికి రక్తపు మరకలు ఏమీలేవు. శవంపై ఎలక్ట్రిక్ వైరు చుట్టబడి వున్నది. ఉత్తరం ప్రక్కగా వున్న వైరు కొసలు శవం ముక్కు రెండు రంధ్రాలలో నెట్టబడి వున్నాయి. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు శవ పంచాయితీ జట్టింది. ఈ సమయంలోనే ఎలక్ట్రికల్ ఇంజనీరుగారు వైరులాగి చూసి ఎలా పడిందా అని పరీక్షించి చూచారు. వైరు మామూలుగావుంది ఎడితే వుండే పొజిషన్‌లో శవంలేదు. పంచాయితీ రిపోర్టు బూర్ల సన్యాసిరావు (పంచాయితీదారు) వ్రాశారు.

అక్కడ వున్న నెత్తురును గీకించానని, కంట్రోల్ కోసం అక్కడ గచ్చు తవ్వించానని సాక్షి చెప్పాడు.

"శవాన్ని పోలీసు జవానుద్వారా ట్రాక్టరుపై వంపించాను. శవాన్ని నలుగురూ పట్టి ఇటు మెయిన్‌దారి నుంచి తీసుకు వెళదామంటే మంగాయమ్మ వీల్లేదు. అంటే ప్రక్కనున్న గేటుద్వారా శవాన్ని పంపించాను.

"కొంగర ముత్యాలరాజుగారిని, తల్లం సూర్యారావు, నందారి అప్పన్న, చాటాది బుల్లెమ్మాయి (అప్పారావు వంటమనిషి) ఇంకా కొందరిని మొత్తం పదిమంది వరకు విచారించాను.

"పంచాయితీ సమయాన మరణ కారణం తెలియలేదు. చనిపోయిన అప్పారావు తల్లి చెప్పిన దానిని బట్టి మరణం అనుమానాస్పదం.

"ప్రత్యక్ష సాక్షులు ఎవరు లేనందున మరణ కారణం స్పష్టంగా తెలియలేదు. నాకు కూడా ఎలక్ట్రిక్ షాక్‌వలన మరణం సంభవించి వుంటుందని అనుమానం కలగలేదు.

ప్ర: ఆ రోజు ఇంకా ఏమైనా విచారణ చేశారా?

జ: లేదు. ఆ మరునాడు చేశాను.

ప్ర: అప్పారావుగారిని మీరు ఎరుగుదురా?

జ: ఎరుగుదును.

ప్ర: శవానికి ఉన్న దుస్తుల వంటి దుస్తులతో అంతకు ముందు అప్పారావుగారిని మీరు చూశారా?

జ: చూడలేదు.

ప్ర: మీ అల్లుడు ఎవరితో, ఎప్పుడు, ఎందుకు వచ్చారని దర్యాప్తు చేశారా?

జ: లేదు.

ప్ర: కేకల విషయంలో మీరు ఎన్ని కేకలు విన్నారని ఎవరినైనా అడిగారా?

జ: లేదు.

ప్ర: అప్పారావుగారి కేకలాలేక మరెవరినైనా అని అడిగారా?

జ: లేదు.

ప్ర: ఆ ఇంటికి ఎదురుగావున్న దుకాణాలు, ఇండ్లవద్దకు వెళ్ళి మీరు ఎవరినైనా అడిగారా?

జ: లేదు.

ప్ర: 24-3-68 న ఎవరిని విచారించారు?

జ: ద్రోణాదుల రోశయ్య, నూతిగట్టు మంగరాజు, బోనగిరి చినసూర్యనారాయణ, సోమిశెట్టి వీరయ్య.

ప్ర: కేకలు అని ఏమైనా విన్పించాయా అని మీరు అడిగారా?

జ: లేదు.

జడ్జి ప్రశ్న: ఎందుకు అడగలేదు?

జ: డాక్టరు రిపోర్టు, ఎలక్ట్రికల్ ఇంజనీరు రిపోర్టు వచ్చిన తరువాత విచారిద్దామని అడగలేదు.

ప్ర: ఇంజనీరుగారు శవపంచాయితీ అప్పుడు షాక్‌వలన మరణం కాదని చెప్పారు కదా?

జ: అప్పుడు నోటితో చెప్పారు. తరువాత రిపోర్టు పంపుతానన్నారు.

ప్ర: అమమాన పరిస్థితులలో ఎఫ్. ఐ. ఆర్. మ అనుమానాస్పదమైన మరణంగా మారుద్దామని తట్టలేదా?

జ: లేదు.

ప్ర: పంచాయితీ సమయంలో కొందరు మరణానికి కారకులు వలానా అనిచెప్పారు కదా?

జ: బాబు చెప్పాడు.

ప్ర: అయినా అదికాగ్నిజబుల్ నేరంగా ఎఫ్.ఐ. ఆర్.మార్చాలని తట్టలేదా?

జ: ఆమె (అప్పారావు తల్లి)" చెప్పింది నమ్మి తొందరపడిచేయలేదు.

ప్ర: 25-3-68న పెద్దాపురం డి.ఎస్.పి. తో బెండపూడి వచ్చారా. విచారణ నిమిత్తం.

జ: వచ్చారు.

ప్ర: ఈ మరణం గురించి మీరు పై ఆఫీసర్లకు ఏమైనా తెలియజేశారా?

జ: లేదు.

ప్ర: పెద్దాపురం డి. ఎస్. పి.కి రిపోర్టు పంపించారా?

జ: లేదు. వారంతట వారే వచ్చారు.

ప్ర: మీరు డి. ఎస్. పి. కి రికార్డు చూపారా?

జ: చూపాను.

ప్ర: వారిని మీరు ఏమైనా అడిగారా?

జ: అడిగాను, తరువాత చెబుతానన్నారు.

ప్ర: తరువాత ఏమి జరిగింది?

జ: మార్చి 29 న పి. ఐ. డి. అధికారులు వచ్చారు. కేసు డైరీ అది తీసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

ప్ర: ఇన్‌క్వెస్టు రిపోర్టు ఎప్పుడు పంపారు?

జ: మార్చి 27 న మేజిస్ట్రేటుకు చేరినది.

ప్ర: మరణం సంభవించడానికి కారణాలను మీరు విచారించారా? లేక కాగ్నిజబుల్ నేరానికి కారణం వుందా అని దర్యాప్తు చేశారా?

జ: మరణానికి కారణం విషయమే విచారణ చేశాను.

ప్ర: తల్లం సూర్యారావును విచారించారా?

జ: మంగాయమ్మ వచ్చి తమ నిద్ర పోతుండగా జాబ్లు పట్టుకొని లేపి అప్పారావు ఎలక్ట్రిక్ షాక్ తగిలి చనిపోయాడని చెప్పింది అని చెప్పాడు.

ఈదశలో ప్రాసిక్యూటరు శ్రీ రమణయ్య ఈ దర్యాప్తును గురించి దీనిని ప్రామాణికమైనదానిగా భావించడానికి వీలులేదని, మరణం ఎలా సంభవించినది అని విచారించిన వివేదికను నేరం గురించి చేసిన దర్యాప్తుగా భావించడానికి వీలులేదనిసూచించారు.

సాక్షులను క్రాస్ పరీక్ష చేయడంలో వైరుధ్యాలు చూపడానికి మాత్రమే వినియోగపడవచ్చునని కోర్టువారి దృష్టికి తెచ్చారు.

"మరణం విషయంలో ఎలక్ట్రిక్ షాక్‌వలన జరగడం గురించి పోలీసు అధికారి, ఎలక్ట్రికల్ ఇంజనీరు, పంచాయితీదారులు అనుమానం వ్యక్తం చేసినా" కాదు మాకేమీ అనుమానం లేదు ఎలక్ట్రిక్ షాక్ వల్ల మరణం సంభవించింది" అని ఒకటి. రెండు, అరవ ముద్దాయిలు చెప్పడం వారి దంతా ఒకటే ఆలోచన, ఒకటే భావం. ఒకటే వైఖరి అని స్పష్టపరుస్తోంది. ఇదంతా కుట్రలో భాగమే"అని కూడా ప్రాసిక్యూటరు కోర్టువారి దృష్టికి తీసుకు వచ్చారు.

"అంతే కాదు, నేరం జరిగినప్పుడు అక్కడ లేరని చెబుతున్న రెండు, అరవ ముద్దాయిలు ముఖ్యంగా అరవ ముద్దాయి చనిపోయిన అప్పారావు భార్య బుల్లెమ్మకు శవం ముక్కు రంధ్రాలలో ఎలక్ట్రికల్ తీగెలు కనిపించడం అసహజంగా కనిపించకపోగా, పోలీసు అధికార్లు, ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు, పంచాయితీదార్లు మరణం విషయంలో అనుమానాన్ని వ్యక్తంచేసినా ఆమె ఏమాత్రం అనుమానపడక ఎలక్ట్రిక్ షాక్‌వల్లనే మరణం సంభవించిందని నొక్కి చెప్పడం వారు కూడా కుట్రలో భాగస్థులే అని రుజువు చేస్తోంది" అని కోర్టు వారికి ఆయన వివరం చేశారు.

1.2.3.6వ ముద్దాయిలదగ్గర తానురికార్డు చేసిన స్టేటుమెంటులను కోర్టులో చూపించగా సాక్షి గుర్తించాడు.

ప్ర: రాత్రి మీరు వెళ్ళినపుడు చూచినపుడు వున్నట్టుగానే శవం పొజిషన్ మరునాడు ఉదయానికికూడా అలాగే వున్నదా, మారిందా?

జ: అలాగేవుంది.

ప్ర: కరెంటు ఏ డైరెక్షన్‌లో ప్రవహిస్తోందో విచారించారా?

జ: లేదు.

ప్ర: అక్కడ సన్‌షేడ్ ఎలావుందో చూశారా?

జ: మధ్యలో వంగివున్నది.

ప్ర: బెండపూడిలో ఎవరికయినా తుపాకి లైసెన్సు ఉన్నదా?

జ: ఒక్క ముత్యాలరాజుగారికి తప్ప ఎవరికీ లేదు.

ప్ర: 28-4-68 లోపుగా ఎవరైనా మీ స్టేషన్‌లో తుపాకి డిపాజిటుచేశారా?

జ: లేదు.

ప్ర: మీరు సాక్షులను ఎక్కడ విచారించారు.

జ: మంగాయమ్మగారి ఇంటివద్ద కూర్చునే విచారించాను.

ప్ర: మంగాయమ్మగారికి బాగా పలుకుబడి వున్నదా?

జ: బాగా వున్నది.

ప్ర: మీరు ఇదివరకు ఎప్పుడైనా ఆఫీసు పనిమీద వెళ్ళారా?

జ: మంత్రులు వారు వచ్చినపుడు డ్యూటీలో బందోబస్తుకై వెళ్లాను.

1,2,6వ ముద్దాయిల తరపు న్యాయవాది సాక్షిని క్రాస్ చేయగా ఈ కింది విధంగా జవాబు చెప్పాడు:

ప్ర: తల్లం సూర్యారావు స్టేషన్‌లో రిపోర్టు వ్రాయడానికి ఎవరైనా సహాయం చేశారా?

జ: లేదు.

ప్ర: అతనే స్వయంగా వ్రాసి ఇచ్చాడా?

జ: ఎవరు వ్రాయలేదు. అతనే వ్రాశాడు.

ప్ర: తల్లం సూర్యారావును మీరు మంగాయమ్మ ఇంటివద్ద చూశారా?

జ: నాలుగయిదు గంటలకు చూశాను.

ప్ర: మంగాయమ్మగారి ఇంటివద్ద గ్రామస్థులెవరయినా వున్నారా?

జ: లేదు.

ప్ర: మీరు అక్కడకు వెళ్ళిన తక్షణమే చూసినది నోటు చేశారా?

జ: లేదు పంచాయితీదార్లు వచ్చిన తరువాతనే నోట్ చేశాను.

ప్ర: ఎలక్ట్రికల్ లైన్‌మన్‌కు ఎప్పుడు కబురు చేశారు?

జ: ఉదయం ఏడు గంటలకు.

ప్ర ఎలక్ట్రికల్ ఇంజనీరుగారికి కబురు చేయడానికా?

జ: అవును.

ప్ర: ఎలక్ట్రికల్ ఇంజనీరుగారికి రిక్విజిషన్ పంపారా?

జ: పంపలేదు, కబురు చేశాను.

ప్ర: ఆ రాత్రి గ్రామ ముఖ్యులకి మీరు కబురు చేశారా? వచ్చారా?

జ: నేను కబురుచేయలేదు. ఆయన రాలేదు.

ప్ర: తరువాత ఎప్పుడైనా వచ్చారా?

జ: ఉదయం వచ్చారు.

ప్ర: మీరు కబురు చేశారా?

జ: లేదు. ఆయనే వచ్చారు.

ప్ర: పాక్షులను ఎక్కడ విచారించారు?

జ: మంగాయమ్మగారి ఇంట్లో వున్న కచేరి చావడిలో.

ప్ర: పైనవున్న కరెంటు వైర్లను ఎక్కడయినా కత్తిరించారా?

జ: మెయిన్ ఇంటికి (వెనుక ఇల్లు) ఉత్తరం ప్రక్క కత్తిరించారు.

ప్ర: కచేరి చావడికి (ముందు ఇల్లు) దక్షిణం ప్రక్కవున్న వైర్లు ఉన్నట్టుగా నోట్ చేశారా?

జ: చూశాను కాని నోట్ చేయలేదు.

ప్ర: ముందు ఇంట్లో కాని, వెనుక ఇంట్లోకాని వున్న మెయిన్స్ పరీక్షించారా?

జ: లేదు.

ప్ర: ఎలక్ట్రికల్ ఇంజనీరు వైర్లను పరీక్ష చేశారన్నారుకదా, పరీక్షించినట్టు మీరు నోట్ చేశారా?

జ: నోట్ చేయలేదు.

ప్ర: ఆ రాత్రి మీరు అక్కడకు వెళ్ళి చూచిన తరువాత మరణం విషయంలో అనుమానం వచ్చిన దన్నారు కదా? ఎప్పుడు?

జ: వైరుచుట్ట చూసినపుడు అనుమానం వచ్చినది.

ప్ర: మీరు సాక్షులను విచారించారు కదా, వారు చెప్పిందే వ్రాశారా?

జ: వారు చెప్పిందే వ్రాశాను.

ప్ర: ఇంక్వెస్టు అయిన తరువాత బోనగిరి చినసూర్యారావును పరీక్ష చేశారా?

జ: మరునాడు చేశాను.

ప్ర: చనిపోయిన అప్పారావుగారింటికి ఎప్పుడయినా వెళ్ళారా?

జ: ఎప్పుడో వెళ్ళాను. ఆయనను చాలా సార్లు చూశాను. కాని అడ్రెస్‌లో ఎప్పుడు చూడలేదు.

ప్ర: ముక్కు రెండు రంధ్రాలలో వైరుకొసలు వున్నాయి అని చెప్పారు. కాని మీ రిపోర్టులో ముక్కు కుడి రంధ్రంలో ఒక్క దానిలోనే వున్నాయని వ్రాశారే?

జ: ఆ రిపోర్టులో వ్రాసినది తప్పే.

ప్ర: ప్రాసిక్యూషన్ సాక్షులు 1,6 లను వారి ఇంటికివెళ్ళి విచారించి వ్రాసినదే కదా.

జ: ఇంటికివెళ్ళి వ్రాసింది కాదు.

ప్ర: అరవ ముద్దాయి అప్పారావు చనిపోయిన రాత్రి అప్పారావు ఇంటికి పోలేదు. బలవంతం మీద ఇప్పుడు చెపుతున్నారు.

జ: కాదు.

ప్ర: చిట్టెమ్మ (ఎ 3) మీకు తెలుసుంటుంగా శవం అక్కడ వుండగా ఎక్కడికైనా వెళ్ళిందా?

జ: వెళ్ళింది.

ప్రశ్న: మీరు మంగాయమ్మ, ముత్యాలరాజు, చిట్టెమ్మ, బుల్లెమ్మల దగ్గర స్టేటుమెంటులు తీసుకోలేదుకదా?

సాక్షి: తీసుకున్నాను.

ప్రాసిక్యూషన్ క్రాస్ పరీక్ష:

ప్రశ్న: అక్కడ శవాన్ని, పరిస్థితులు చూశారుకదా, ఫొటోలు తీయించాలని మీకు ఆలోచన కలగలేదా?

జ: నాకు తట్టలేదు.

జడ్జి: ఎవరైనా మీకు చెప్పలేదా?

సాక్షి: ఎలక్ట్రికల్ ఇంజనీరుగారు చెప్పారు. కాని అప్పుడు ఫొటోగ్రాఫరును తీసుకొచ్చి తీయించాలంటే శవం కుళ్ళిపోతుందని మానివేశాను.

ఇంతటితో కోర్టు నిన్నటికి విచారణ ముగించినది.

హైదరాబాద్ సినిమా వాణిజ్యమండలి సమావేశం

గందరగోళంతో సమాప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 7— కొత్త కార్యనిర్వాహక వర్గాన్ని ఎన్నుకోవడానికి మొన్న ఇక్కడహైదరాబాద్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశమైంది, అయితే సమావేశం గందరగోళంతో ముగిసింది.

ఇరవై నాలుగుమంది సభ్యులలోను పదిమంది వాకౌట్ చేశారు. మిగిలిన పద్నాలుగు మంది ఏకగ్రీవ ఎన్నికకు విరాకరించారు.

నిర్వహింపబడిన సమావేశం క్రమబద్ధమైనదికాదని విరసిస్తూ శ్రీయుతులు తమ్మారెడ్డి కృష్ణమూర్తి, టి. పి. సంఘి. ఎ. కె. చెట్టిరాజ్ జి. డి. దేస్‌పాండే, కె. సుబ్బారావు. హెచ్. ఎస్. రామచంద్రన్. కె. ఎస్. రాము, వి. ఆర్. దేశాయ్ పిన్నమనేని సత్యనారాయణ. పి. పుల్లారెడ్డి గారలు వాకౌట్ చేశారు.

ఎన్నికలు నిర్వహించడానికి పద్నాలుగు రోజులు ముందుగా నోటీసు ఇవ్వలేదని వారు ఆరోపించారు.

పద్నాలుగు రోజుల నోటీసు కాలాన్ని నిరాకరించే ఉపనిబంధనను కార్యవర్గం ఒక సమావేశంలో ఆక్రమంగా సవరించిందని వారు విమర్శించారు.

పదిమంది వాకౌట్ చేసిన తరువాత శ్రీ రమేశ్ చంద్రలహోతి శ్రీ శ్యామయ్యంగార్లు ఏకగ్రీవ ఎన్నిక జరుపడానికి సమ్మతించలేదు.

బస్సు ప్రమాదంలో 36 మందికి గాయాలు

మదురై, సెప్టెంబరు 7— నిన్న జయం మదురై నుంచి దిగువ క్యాంపుకు వెళ్తున్న ఒక బస్సు చెక్కనూరణి వద్ద ప్రమాదానికి లోనుకాగా, నలుగురు స్త్రీలతో సహా 36 మంది ప్రమాణీకులు గాయపడ్డారు. వారిని చికిత్స నిమిత్తం ఇక్కడ ప్రభుత్వపు అనుపత్రిలో చేర్చారు.

ఆహారరంగంలో స్వయంపోషకత్వం

ఇండియా ఆత్మగౌరవం పెంపొందడానికి మొదటి చర్యగా శ్రీ బాజ్‌పాయ్ వివరణ

ఇండోర్, సెప్టెంబరు 7—

దేశ స్వాతంత్ర్యాన్ని ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకు మొదటి చర్యగా ఆహార రంగంలో దేశం స్వయం సమృద్ధి సాధించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని భారతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ అతల్‌బీహారీ బాజ్‌పాయ్ నేడిక్కడ చెప్పారు.

భారతీయ జనసంఘం జనరల్ కౌన్సిల్ సమావేశంలో చేసిన అధ్యక్షోపన్యాసంలో ఆయన ఈ విషయం చెప్పారు. ఈ సమావేశం రెండు రోజులపాటు జరుగుతుంది

సోవియెట్ విధానంలో వచ్చిన మార్పు నుంచి, చెకోస్లొవాకియాపై అది చేసిన సాయుధ దాడి నుంచి భారత దేశం నేర్చుకొనవలసిన గుణపాఠం, స్వయంశక్తిపై ఆధారపడడం విలువను గ్రహించడమేనని కూడా ఆయన చెప్పారు.

స్వయంశక్తిపై ఆధారపడిన ఆర్థిక విధానం, సాయుధబలం భారతదేశానికి లేనంతకాలం, "ఏదో ఆశోపంపైన ఆధారపడడం, విదేశ ప్రభుత్వాలు అప్పుడప్పుడు లొంగిపోయే సిగ్గుచేటైన విధానం కొనసాగుతుంది"ని ఆయన తెలియజేశారు.

వ్యవసాయం భారత దేశపు ప్రధాన పరిశ్రమయని, వ్యవసాయ ఉత్పత్తులు సెంపదిపే, పారిశ్రామిక ఉత్పత్తికి కూడా స్థిరమైన పునాది యేర్పడదనికూడా ఆయన చెప్పారు.

వ్యవసాయ సంస్కరణలను గట్టిగాను, త్వరగాను అమలుజరపాలని, పెద్దవిస్తున చిన్న, మధ్యరకం ఇరిగేషన్ ఎత్తకాలను చేపట్టాలని ఆయన చెప్పారు.

పాకిస్తాన్‌కు ఆయుధాలు యివ్వడానికి రష్యాచేసిన నిర్ణయాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

రాజ్యాంగంలోని 370వ ఆర్టికల్‌ను రద్దు చేయాలని ఆయన కోరారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో హరిజనులపట్ల అన్యాయంగా ప్రవర్తిస్తున్నట్టు వస్తున్న వార్తలపట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తపరచారు. హిందూ సమాజంలో సాంఘిక సంస్కరణలకై దేశవ్యాపితంగా పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభించాలని ఆయన కోరారు.

గిరిజనులపట్ల ప్రభుత్వం ఇంతకాలంగా అనుసరిస్తూ వచ్చిన విధానాన్ని ఆయన విమర్శించారు. వేదరిక్కాన్ని, అమాయకత్వాన్ని ఆధారం చేసుకొని మతమార్పిడిని నిషేధించాలని ఆయన కోరారు. షెడ్యూల్డు కులాలు, జాతుల సమస్యలను పరిశీలించడానికి ప్రత్యేక కమిషన్లను నియమించాలని కోరారు.

జాతీయ సమైక్యతను గురించి ప్రసంగిస్తూ, అందరికీ సమాన అవకాశాలు గల సమాజాన్ని నిర్మించడానికి తమ పార్టీ కృషి చేస్తుందన్నారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఇటీవల జరిగిన మత కలహాల పట్ల తన ఆందోళన వ్యక్తపరచారు.

హైదరాబాద్‌కు త్వరలో బేకరీ

కొచ్చిన్, సెప్టెంబర్ 7— ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. డి. యస్ విన్న ఇక్కడ మాట్లాడుతూ, రామ్పూరు, హైదరాబాద్, కంకతాలలో ఆధునిక పద్ధతులపై బేకరీలను స్థాపించ దలచినట్టు తెలియజేశారు.

భవిష్యత్తులో నెలకొన గల బ్యాకరీలన్నిటికి దేశంలోనే యంత్రాలు ఉత్పత్తి కాగలవని ఆయన చెప్పారు.

పాఠశాల భోజన పథకాన్ని అమలుపరచే విషయం ప్రత్యేక రకాల "బిస్కట్"ను ఉత్పత్తి చేయడానికి బేకరీలలో ఏర్పాట్లు జరగగలవని ఆయన ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్
టెండరు నోటీసు (పొడిగింపు)

దిగువ సుదహరించిన పనుల నిమిత్తం పబ్లిక్ టెండర్లు స

మాస్కోతో ప్రత్యక్ష సంప్రతింపులకు చర్యలు

చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రెసీడియం సమావేశం నిర్ణయం

ప్రాగ్, సెప్టెంబరు 7

జాతీయ జీవితాన్ని "సాధారణ స్థాయికి" త్వరితగతిని తీసుకు రావడం గురించి మాస్కోతో "ప్రత్యక్ష" చర్చలు జరపాలని చెకొస్లొవాకియా కమ్యూనిస్టుపార్టీ నూతనంగా ఎన్నికయిన ప్రెసీడియం విజ్ఞప్తి చేసింది.

ప్రెసీడియం సమావేశం పార్టీ కార్యదర్శి అలెగ్జాండర్ డ్యూబచెక్ అధ్యక్షతన జరిగింది. చెకొస్లొవాకియాలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు మాస్కో ఒప్పందాలను ఉభయులూ అమలు జరపడానికి అనువైన చర్యలను గురించి ప్రెసీడియం చర్చించింది.

మాస్కో ఒప్పందాల అమలు విషయంలో తలెత్తే క్లిష్టసమస్యల పరిష్కారానికి మాస్కోతో ప్రత్యక్ష సంప్రతింపులు జరపాలని, సాధారణ పరిస్థితి పునరుద్ధరణ విషయం అవరోధాలను అధిగమించడానికి కృషి చేయాలని ప్రెసీడియం నిర్ణయించింది.

మాస్కో ఒప్పందం అమలు జరిపే తీరును గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కూడా ప్రెసీడియం నిర్ణయించింది.

"ప్రావ్దా" హెచ్చరిక

కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా దేశంలో పరిస్థితి నెలకొల్పడానికి తీవ్రమైన చర్యలు గైకొనాలని రష్యా కమ్యూనిస్టు పార్టీ పత్రిక "ప్రావ్దా" విన్న హెచ్చరించింది.

"ప్రావ్దా" ప్రాగ్ విలేకరి వ్యాసం వ్రాస్తూ డ్యూబ్‌చెక్ ఇతరనాయకులు గైకొంటున్న చర్యలవల్ల అసంతృప్తి వ్యక్తపరచారు.

"సాధారణ పరిస్థితి" పునరుద్ధరణ అనే అంశంపై సోవియెట్, చెక్ నాయకుల నిర్వచనంలో వ్యత్యాసం వున్నట్టు కన్పిస్తున్నది. సాధారణ పరిస్థితి ఏర్పడిన అనంతరం సైన్యాల ఉపసంహరణ జరగాలని మాస్కో ఒప్పందాలో పేర్కొనడం జరిగింది.

సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు అంతరాయం కలిగించే ఎట్టి చర్యలు గైకొనరాదని డ్యూబ్‌చెక్ కడదినాలలో విజ్ఞప్తిచేశారు.

సోవియెట్ రష్యాతో త్వరలో సంప్రతింపులు

సోవియెట్ రష్యాతో ఉన్నత స్థాయిలో త్వరలో సంప్రతింపులు జరగగలవని చెకొస్లొవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రెసీడియం సభ్యుడు జెడ్‌నెక్ వెల్లడించారు.

అయితే సంప్రతింపులు ఎప్పుడు ప్రారంభమయ్యేది ఆయన వివరించలేదు.

సోవియెట్ ఉప విదేశాంగమంత్రి వాసిలీ కుజ్నెట్సొవ్ చెకొస్లొవాకియా ప్రెసిడెంట్ స్వొబోడాను విన్న కలుసుకున్నారు.

ఉభయులు స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిపినట్టు టెటికా వార్తా సంస్థ ప్రకటించింది.

బ్రిటిష్ మేధావుల విజ్ఞప్తి

చెకొస్లొవాకియా మంచి సైన్యాల ఉపసంహరించవలసిందిగా 18 మంది బ్రిటిష్ మేధావులు విన్న విజ్ఞప్తిని చేశారు.

ఈ విజ్ఞప్తి పంతకు చేసినవారిలో జె.బి. ప్రిస్ట్లీ, సి. వి. స్నో, నోబెల్‌హుడుమతి గ్రహీత ప్రొఫెసర్ దోరోతీ క్రోఫూట్ వున్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం

అమెరికా సెనెట్‌లో ప్రాతికూల్యం

చెకొస్లొవాకియాపై రష్యా దాడిజరపడం దృష్ట్యా అణ్వస్త్రవ్యాప్తి నిరోధం ఒప్పందాన్ని అమెరికా సెనెట్ ధ్రువీకరించేందుకు కనీసం మరొక నాలుగు నెలలు పట్టవచ్చునని తెలుస్తున్నది.

వచ్చే నెలలో అమెరికా కాంగ్రెసు సమావేశం వాయిదాపడే లోపు అణ్వస్త్ర వ్యాప్తి నిరోధం ఒప్పందాన్ని ధ్రువీకరించడానికి అవసరమయిన మెజారిటీ ఓటింగ్ చేసే మాటనలు కానరావడం లేదు.

వచ్చే జనవరిలో మాత్రం అమెరికా ఈ ఒప్పందాన్ని ధ్రువీకరించే అవకాశం వుంది.

ఈ ఒప్పందంపై ఇప్పటికి 80 దేశాలు సంతకాలు చేశాయి. అయితే కనీసం 40 ప్రభుత్వాలు ఈ ఒప్పందాన్ని ధ్రువీకరించనిదే ఆ ఒప్పందంలోని నిబంధనలు అమలులోకి రావు.

పోలెండ్‌తో అమెరికా సంబంధాలు

చెకొస్లొవాకియాపై రష్యా దాడి జరిపిన సందర్భంలో పోలెండ్ పాల్గొనడంద్వారా ఆ దేశంతో సాంస్కృతిక రంగంలో ఏర్పరచుకొన్నది కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగింది.

వచ్చే నెలలో పోలెండ్‌లో జరగబోయే రెండు సాంస్కృతిక బృందాల కార్యక్రమాలు రద్దుచేయడం జరిగింది.

అదేవిధంగా పోలిష్ కళాకారులు అమెరికాలో ప్రదర్శనలు ఇచ్చే కార్యక్రమాన్ని అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసింది.

జిల్లాలలో వైద్య సిబ్బందికి గృహాల నిర్మాణం

రెండు కోట్లు కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 7— జిల్లాలో వైద్య సిబ్బందికి గృహవసతి లేని చోట్ల, వారికి గృహాల నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలను కేటాయించడం జరుగుతుంది.

రాష్ట్రంలో మొత్తం 409 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వి. సంచార మెడికల్ ఆఫీసర్లు కాకుండా 282 మంది సెకండ్ డాక్టర్లు కూడా పనిచేస్తున్నారు.

వచ్చే రెండేళ్ళలో రాష్ట్రంలోని 409 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సెకండ్ డాక్టర్లను నియమించాలని వైద్యశాఖ డైరెక్టర్ యోచిస్తున్నారు.

షెడ్యూల్డు కులాల, తెగల జాబితా

జాయింట్ సెలెక్ట్ కమిటీ 8వ తేదీన హైదరాబాద్ రాక

హైదరాబాద్, సెప్టెంబర్ 7— షెడ్యూల్డు కులాలు, తెగల జాబితాల పునఃపరిశీలనకు సంబంధించి పార్లమెంటుకు చెందిన జాయింట్ సెలెక్టు కమిటీ ఈ నెల ఎనిమిదవ తేదీన ఇక్కడ రానున్నది

ఇరాన్ భూకంప బాధితులకు ఇండియా సాయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— ఇరాన్ భూకంప బాధితులకు సహాయంగా అందచేసే సామగ్రితో భారత వైమానిక దళానికి చెందిన ఒక విమానం నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి టెహరాన్ వెళ్ళింది.

ఇండియా సప్లయి చేస్తున్న లక్ష రూపాయల విలువగల సామగ్రిలో మందులు, ఉన్నిదుప్పట్లు, ప్లాస్టర్లు, టెంట్లు కలవు.

అన్నాదురైకి ప్రధాని ఇందిర సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8— అస్వస్థత నుంచి త్వరగా కోలుకొనాలని ఆకాంక్షిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురైకి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు సందేశాన్ని పంపారు. తొలుత ఆయన ఆరోగ్యం గురించి కూడా శ్రీమతి గాంధి తమాషాగా మాట్లాడారు.

హరియానా కాంగ్రెసు నాయకత్వం

ఎట్టి మార్పు వుండబోదని శ్రీ వై. బి. చవాన్ హామీ

చండీగఢ్, సెప్టెంబర్ 6— హరియానా కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకత్వంలో ఎట్టిమార్పు వుండబోదని కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు కాంగ్రెసు శాసనసభ్యులకు హామీనిచ్చారు.

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ప్రసంగిస్తూ, పార్టీని బలహీనపరచడానికి లేదా, చిక్కులు కల్పించడానికి కేంద్ర నాయకులెవరూ యత్నించబోరని ఆయన స్పష్టం చేశారు.

ఈ సమావేశానికి మొత్తం 48 మంది సభ్యులలో 45 మంది హాజరైనారు.

యుగోస్లావియా, చైనాల వైఖరి

సోవియెట్ సైనిక వార్తాపత్రిక "రెడ్ స్టార్" విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 6— చెకొస్లొవాకియా ఆక్రమణ విషయమై యుగోస్లావియా, చైనాలు విరసన తెలిపినందుకు, వాటిని సోవియెట్ సైనిక వార్తాపత్రిక నేడు తీవ్రంగా విమర్శించింది. అట్టి విరసనలు కమ్యూనిస్టు ప్రపంచాన్ని బలహీనం చేయగలవని ఆ వార్తాపత్రిక పేర్కొన్నది.

యుగోస్లావియాను "రివిజనిస్టు"గా, సోవియెట్ సైనిక వార్తాపత్రిక "క్రసవ్యా జ్వెజ్డా (రెడ్ స్టార్) అభివర్ణించింది. అంతేకాకుండా యుగోస్లావియానుమావో పేటుంగ్ చైనా వర్గంలో చేర్చింది.

అయితే సోవియెట్ చర్యను విమర్శించిన మరొకదేశం రుమేనియాపై ఈ సందర్భంలో ఎట్టి వ్యాఖ్యను చేయడం జరగలేదు.

సోవియెట్ ప్రత్యేక దూత ప్రాగ్ ఆగమనం

ప్రెసిడెంట్ స్వొబోడాతో చర్చలు

ప్రాగ్, సెప్టెంబర్ 6— సోవియెట్ ప్రత్యేక దూత, విదేశాంగ మంత్రి వాసిలీ కుజ్నెట్‌సొవ్ నేటి మధ్యాహ్నం మాస్కోనుంచి ఇక్కడకు వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన ప్రెసిడెంట్ లుడ్విక్ స్వొబోడాతో చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

చెకొస్లవాకియా నాయకులతో చర్చలు జరపడానికి పూర్తి అధికారాలు కలిగిన ఒక మంత్రిని ప్రాగ్‌కు పంపడానికి మాస్కో అంగీకరించినట్టు తొలుత నే డిక్కడ విశ్వసనీయవర్గాలవారు చెప్పారు.

మలేసియాలో గాంధి శతజయంతి సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— 1969 లో గాంధి శతజయంతి ఉత్సవాల నిర్వహణకు మలేసియాలో జాతీయ సంఘాన్ని నియమించారు.

జాతీయ సంఘానికి మలేసియా విద్యామంత్రి మహమ్మదుబిన్ అధ్యక్షులుగా వుంటారు.

గాంధిజీ బోధనలపై సదస్సులను ఏర్పాటు చేస్తారు.

నాగార్జునసాగర్ ఆయకట్టులో భూముల చదును కార్యక్రమం

శీఘ్రంగా జరగడానికి వేయి బుల్‌డోజర్లు కొనుగోలు చేయాలని ప్రభుత్వం యోచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నల్లగొండ, సెప్టెంబర్ 7— నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో భూమిని చదును చేయడానికి వినియోగించిన 104 బుల్‌డోజర్లలో 85 మాత్రమే పనిచేస్తున్నవని, అందువల్ల భూమి చదును కార్యక్రమాన్ని చురుకుగా సాగించడానికి వేయి బుల్‌డోజర్లను కొనుగోలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని సహకార శాఖ, నాగార్జునసాగర్ ఆయకట్టు అభివృద్ధి మంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి వెల్లడించారు.

మిర్యాలగూడెం తాలూకాలో ఏర్పాటైన అనంతరం మొన్న వేరేడిండ్లలో తనకు జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ శ్రీ విజయభాస్కరరెడ్డి ఈ విషయాన్ని చెప్పారు.

చెరువులకు, కుంటలకు నాగార్జునసాగర్ నీటిని పక్షం రోజులోగా విడుదల చేయడం జరగగలదని సహకార మంత్రి హామీ నిచ్చారు.

(1 వ పేజీ తరువాయి)

నట్నానికి ఎనిమిది కోట్ల రూపాయల వ్యయంతో సరఫరా చేయవచ్చునని ఆయన అన్నారు.

తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి తాలూకా దాగలవారు ప్రాంతంలో నీటికి తీవ్రంగా కొరత ఏర్పడిన విషయాన్ని ఆయన దృష్టికి తేవడం జరిగింది.

శ్రీ మురార్జీ దేశాయి విదేశ పర్యటన కార్యక్రమం

23వ తేదీన లండన్ పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6— ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం 23వ తేదీన లండన్ వెడతారు.

ఆ తర్వాత ఆయన న్యూయార్క్, వాషింగ్టన్‌లు సందర్శిస్తారు. న్యూయార్క్‌లో శ్రీ దేశాయి గౌరవార్థం సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విందునిస్తారు.

వాషింగ్టన్‌లో ప్రపంచ బ్యాంకి, అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశంలో ఆయన పాల్గొంటారు.

ప్రభుత్వ రంగంలో సంస్థల నిర్వహణ విధానం

గత ఏడాదిలో క్రమంగా అభివృద్ధి చెందినట్టు మంత్రి శ్రీ అహ్మద్ వివరణ

ఉత్పత్తి లక్ష్యాల సాధనలో విఫలమైతే సిబ్బందిపై గట్టి క్రమశిక్షణ చర్యలు గైకొనాలని సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—

ఉత్పత్తిని పెంచి, వస్తువుల అమ్మకాలను ఇండియాలోను, విదేశాలలోను అభివృద్ధి చేయడానికి తగుచర్యలను గైకొనవలసిందిగా ప్రభుత్వరంగంలోని సంస్థల అధిపతులను కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, కంపెనీ వ్యవహారాలమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు ఉద్బోధించారు.

గత ఏడాది కాలంలో ప్రభుత్వ రంగం సంస్థలు నడిచే విధానం క్రమంగా అభివృద్ధి చెందుతున్నట్టు నేడిక్కడ ప్రభుత్వ రంగం సంస్థల అధినేతల సమావేశంలో ప్రసంగిస్తూ, మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ తెలియజేశారు. అయితే ఇంకా అభివృద్ధిని సాధించడానికి తగిన అవకాశ మున్నట్టు ఆయన పేర్కొన్నారు.

హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్, మైనింగ్ కార్పొరేషన్, వంటి పారిశ్రామిక సంస్థలలో ఉత్పత్తిని శీఘ్రంగా అభివృద్ధి చెందించాలని ఆయన సూచించారు.

ధరల స్థిరీకరణ విషయాన్ని ప్రస్తావించి, దేశంలో ఉత్పత్తిఅయ్యే వస్తువులు దిగుమతిని అనుమతించరాదన్నది ప్రభుత్వం విధానం అని ఆయన చెప్పారు. అందువల్ల ధరల స్థిరీకరణ విషయంలో మన దేశంలో ఉత్పత్తిఅయిన వస్తువుల ధరలు విదేశాలనుంచి దిగుమతిచేసుకొన్న వస్తువుల ధరలకంటె తక్కువగా వుండేటట్టు చూడడం అవసరమని మంత్రి శ్రీ అహ్మద్ పేర్కొన్నారు.

కొన్ని సందర్భాలలో ఆశించిన లక్ష్యాలను సాధించడం జరగడంలేదని, అయినప్పటికి కొన్ని సమయాలలో లక్ష్యాల సాధనలో వివలంకావడానికి దోహదంచేసిన కారణాలను పరిశీలించడంద్వారా ధరలను తగ్గుముఖం చేయడం జరుగుతున్నదని మంత్రి శ్రీ అహ్మద్ వివరించారు.

ప్రభుత్వ రంగం సంస్థలలో నిర్ణీత లక్ష్యాల మేరకు ఉత్పత్తిని సాధించడంలో విఫలమైతే సూపర్‌వైజర్ నిర్వాణితో సహా యావన్మాన్య సిబ్బందిపై కూడా గట్టి క్రమశిక్షణ చర్య గైకొనాలని మంత్రి శ్రీ అహ్మద్ సూచించారు.

'స్వదేశీ' ఉద్యమం వ్యాప్తికి కృషి

ప్రధాని ఇందిర ఉద్బోధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— స్వదేశీ ఉద్యమాన్ని వ్యాప్తి నొందించడానికి కృషిని కేంద్రీకరించ వలసిందిగా కొత్తగా ఏర్పాటు చేసిన కార్మికుల, పారిశ్రామిక విజ్ఞానం కమిటీని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు కోరారు.

15 మంది సభ్యులతో కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కమిటీ కార్యక్రమానికి శ్రీమతి గాంధి నేడు ప్రారంభోత్సవం చేశారు.

స్వశక్తిపై ఆధారపడడం, స్వదేశీ ఉద్యమం - ఈ రెండింటిని దేశ ప్రజలు ఎన్నడో ఆమోదించారని, అయితే అవి నినాదాలుగా మాత్రమే నిలిచిపోయాయని ప్రధాని పేర్కొన్నారు.

ఖమ్మంలో కుంభవృష్టి

పల్లపు ప్రాంతాలు జలమయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఖమ్మం, సెప్టెంబర్ 7— ఖమ్మంలో గత రాత్రి కుండపోతగా వర్షంపడి వీధులన్నీ జలమయమైనవి. కొన్నిచోట్ల నీరు ఇళ్ళలోకి, దుకాణాలలోకి ప్రవహించింది.

కొన్ని ఇళ్ళు కూడా కూలిపోయినవి. గత పదేళ్ళలో ఇంత వర్షం ఒకేసారి పడలేదని అనుకుంటున్నారు. ఇది తమకు అత్యంత ఉపయోగమని వ్యవసాయదారులు సంతోషిస్తున్నారు. గత రాత్రి ఇక్కడ 14 దుక్కల వర్షంపడింది.

కుదురైకు సుమారు 18 మైళ్ళలో వాడి ఎట్టివద్ద సెప్టెంబర్ నాల్గవ తేదీ రాత్రి ఒక టాక్సీ చెట్టుకు కొట్టుకొనగా ఇద్దరు మరణించారు.

ఇండో-సోవియెట్ సంభాషణలు

11వ తేదీ సాయంత్రం ప్రారంభించగలరట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— ఇండో-సోవియెట్ సంభాషణలు ముందుగా ప్రకటించినట్టు సెప్టెంబర్ 12వ తేదీన గాక 11వ తేదీ సాయంత్రం ప్రారంభమౌతాయి.

సోవియెట్ ప్రతినిధివర్గం ఉపవిదేశాంగ మంత్రి నికోలయ్ ఫెడొరెంకో నాయకత్వాన 11వ తేదీ ఉదయానికి ఇక్కడకు రాగలదు.

ఈ సమావేశానికి ఎట్టి అజెండా లేదని, ఉభయులకు ఆసక్తిదాయకమైన అంశాలను గురించి చర్చించవచ్చునని అధికార ప్రతినిధి చెప్పారు.

భారత ప్రతినిధివర్గానికి విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎం. ఆర్. భగత్ నాయకత్వం వహిస్తారు.

బిసాన్ లోయవద్ద సంఘర్షణ

జోర్డాన్ కాల్పులు జరపగా ఇజ్రాయెల్ సైనికులకు గాయాలు

టెల్‌అవీవ్, సెప్టెంబర్ 6— బిసాన్ లోయ ప్రాంతంలో నేటి ఉదయం జోర్డాన్ సైనికులతో జరిగిన రెండు సంఘర్షణలలో పద్నారు ఇజ్రాయెల్ సైనికులు గాయపడినట్టు సైనిక ప్రతినిధి చెప్పారు.

ఇజ్రాయెల్ సాయుధ గస్తీదళంపై జోర్డాన్ సైనికులు మరణతుపాకులతో కాల్పులు జరిపారని ఆయన చెప్పారు.

రెండు పందర్భాలలోను ఇజ్రాయెల్ సైనికులు ఎదురు కాల్పులు జరిపినట్టు ఆయన తెలియజేశారు.

వనస్పతి ధరలు

క్రమబద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— కాకతాళీయాల కంట్రోలు ఉత్తర్వుల క్రింద వనస్పతి ధరలను క్రమబద్ధం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పట్టబద్ధమైన కంట్రోలును విధించడంతో, వనస్పతి ఉత్పత్తిదారులుగాని లేదా హోల్‌సేల్, రిటైల్ వర్తకులుగాని వనస్పతిని ప్రకటించిన గరిష్ఠ ధరలకంటే ఎక్కువ ధరలకు అమ్మడం పట్టనిరుద్ధమని, పట్టంక్రింద వారిని శిక్షించడం జరగగలదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ నేటి సాయంత్రం ప్రకటించింది.

వనస్పతి ధరలను నిర్ణయించడంలో లోగడ చేసుకొన్న ఒడంబడికను వనస్పతి ఉత్పత్తిదారుల సంఘం ఉల్లంఘించినదని. అందువల్ల ఇట్టి నిర్ణయం గైకొనవలసి వచ్చినదని ప్రభుత్వం తెలియజేసింది.

మధ్యప్రదేశ్ రాజకీయాలు

కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక వాయిదాపడే సూచన

— అధిష్ఠాన వర్గం వైఖరిలో మార్పు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—

నాయకత్వంపై మధ్యప్రదేశ్ కాంగ్రెసు అసెంబ్లీ పార్టీలో ప్రత్యర్థి వర్గాలను తమ బలాబలాల పరీక్షకు అనుమతించే విషయంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం లోగడ గైకొన్న నిర్ణయాన్ని మార్చుకొన్నట్టు కానవస్తున్నది.

నాయకత్వం సమస్యపై సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనడానికి ఆదివారం నాడు భోపాల్‌లో జరగనున్న రాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ అసాధారణ సమావేశాన్ని కాంగ్రెసు అధిష్ఠానవర్గం వాయిదా వేయవచ్చునని తెలుస్తున్నది.

మధ్యప్రదేశ్ పరిణామాలను తానీరాతి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చించనున్నట్టు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేటి సాయంత్రం పత్రికలవారికి తెలియజేశారు; కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని తన సహచరులతో కూడా శ్రీ నిజలింగప్ప చర్చిస్తారు.

ఈ చర్చల తరువాత నిర్దిష్టంగా ఎట్టి చర్యలు గైకొనబోయేది తెలపగలనని శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

నాయకత్వం సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను కూలంకషంగా పరిశీలించవలసివున్నదని శ్రీ శుక్లాగో నిన్నర్రాత్రి చర్చలు జరిపిన పిదప శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

నాయకత్వాన్ని మార్చు చేయాలని కోరుతూ సుమారు 75 మంది సభ్యులు సమర్పించిన మెమొరాండం ప్రాతిపదికపై అసాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు శ్రీ నిజలింగప్ప తెలియజేశారు. పార్టీలో ఏ మెజారిటీ సభ్యులు పార్టీ నాయకత్వాన్ని శ్రీ శుక్లానుంచి రాజానరేంద్ర సింగ్‌కు అప్పగించాలని కోరుతున్నట్టు తొలుత అభిప్రాయపడడం జరిగింది.

గత కొద్ది రోజులుగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి, మధ్యప్రదేశ్ నాయకులకు మధ్య జరిగిన చర్చలలో తొలి అంచనాల సత్యం కానవి తేలింది.

తన అభ్యర్థిత్వాన్ని అందరూ ఏకగ్రీవంగా బలపరచే పక్షంలో మాత్రమే తాను నాయకత్వానికి పోటీచేయగలనని రాజా నరేంద్రసింగ్ స్పష్టం చేశారు.

నాయకత్వం సమస్యను తిరిగి లేవనెత్తితే శ్రీ శుక్లా, శ్రీ మిశ్రాల మధ్య తీవ్రపోటీ జరగగలదని, అట్టిచర్య పార్టీకి హానికరం కాగలదని కేంద్ర నాయకత్వంలో ఒక వర్గంవారు ఇప్పుడు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ నిజలింగప్ప ప్రకటన

మధ్యప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఎనిమిదవ తేదీన జరిగేదీ, లేదీ రేపు తాను నిర్ణయించనున్నట్టు శ్రీ నిజలింగప్ప ప్రకటించారు.

అయితే, నిర్ణీత కార్యక్రమం ప్రకారం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ రేపు సాయంత్రం భోపాల్ బయలుదేరి వెడుతున్నారని ఆయన చెప్పారు.

మొత్తం చైనా మావో అధీనంలోకి వచ్చినదట

పీకింగ్ రేడియో ప్రకటన

టోక్యో, సెప్టెంబర్ 6— చైనాలోని మొత్తం 29 రాష్ట్రాలు, స్వపరిపాలన ప్రాంతాలు, మునిసిపాలిటీలు తమ అధీనత్యంలోనికి వచ్చినట్టు మావోసేటుంగ్ అనుయాయులు ప్రకటించారని పీకింగ్ రేడియో నేడు వెల్లడించింది.

అధికార పత్రికలలో ప్రావీన సంపాదకీయాలలో మహత్తర శ్రామిక, సాంస్కృతిక విప్లవం బహుముఖ విజయం సాధించినట్టు ప్రశంసించినదని ఆరేడియో తెలియజేసింది.

ఇటీవల పెంకియాంగ్, టిబెట్ ప్రాంతాలు కూడా మావో అనుకూల వర్గాల అధినత్యంలోకి వచ్చినట్టు ఆ రేడియో పేర్కొన్నది.

ఆ రెండు ప్రాంతాలలోను మావో వర్గంవారు విప్లవ సంఘాలను ఏర్పాటు చేసినట్టు పీకింగ్ రేడియో వెల్లడించింది.

మైసూరు శాసనమండలిలో సెప్టెంబర్ అయిదవతేదీన ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే మాట్లాడుతూ, గుర్రపు పందెములను రద్దుచేసే తలంపు రాష్ట్రప్రభుత్వానికి లేదని తెలియజేసినట్టు బెంగుళూరు వార్త.

జాతి వివక్షపై గోష్ఠి

ఢిల్లీ సమావేశం నుంచి ఫ్రెంచి ప్రతినిధి వాకౌట్

పశ్చిమ దేశాల విధానాలపట్ల టాంజానియా ఆరోపణలకు నిరసనగా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6—

జాతివివక్షపై సమితి ఆధ్వర్యాన ఇక్కడ జరుగుతున్నగోష్ఠి నేటి ఉదయం సమావేశంలో ఫ్రెంచి ప్రతినిధి వర్గం వాకౌట్ చేసింది.

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంపట్ల "శ్వేత జాతి ప్రభుత్వాలు" ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నట్టు టాంజానియా ప్రతినిధిచేసిన ఆరోపణకు విరసనగా ఫ్రెంచి ప్రతినిధి వర్గం వాకౌట్ చేసింది.

టాంజానియా ప్రతినిధి ఎన్. చాలే ప్రసంగిస్తూ, ద్వితీయ ప్రపంచ యుద్ధకాలంలో ఫాసిస్టు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా యూరోపియన్ రాజ్యాల పోరాడినప్పుడు, వాటిని ఆఫ్రో-ఆసియన్ దేశాల బలపరచాయన్న విషయాన్ని గుర్తుంచుకొనాలని బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియంలను కోరాడు.

దానికి ఫ్రెంచి ప్రతినిధి ఎం. డి. రాయ్‌సన్ సమాధానంచెబుతూ, ఫ్రాన్సు నల్ల జాతి వారి సంరక్షకురాలని హిట్లర్ ఆరోపించారని, పశ్చిమదేశాలు లేకపోతే టాంజానియా ఈనాడు ఈ గోష్ఠిలో పాల్గొనే అవకాశం వుండేదికాదని అన్నారు.

ఈ గోష్ఠిలో గత నాల్గు రోజులుగా జరుగుతున్న ప్రసంగాలపై ఫ్రాన్సు విరసన తెలియజేయడం ఇది మూడవసారి.

దక్షిణాఫ్రికా, దక్షిణ రొడీషియా ప్రభుత్వాలతో పశ్చిమ యూరోపియన్ రాజ్యాలు వాణిజ్యం జరుపుతున్నందుకు టాంజానియా ప్రతినిధి నేడు తనఆగ్రహాన్ని వెలిబుచ్చారు.

జాతివివక్ష ప్రభుత్వాలతో వాణిజ్యాన్ని కొనసాగించడం సిద్ధాంతంలేని అవకాశవాదమని ఆయన అన్నారు.

ఈ విమర్శ ఈ గోష్ఠి లక్ష్యాన్ని అధిగమించినదని పేర్కొంటూ, దానికి ఫ్రెంచి ప్రతినిధి పాయింట్ ఆఫ్‌ఆర్డర్ లేవనెత్తారు.

ఇందుకు విరసన తెలిపిన అనంతరం ఆయన గోష్ఠినుంచి నిష్క్రమించి, కొద్దిసేపు తర్వాత తిరిగి హాజరై చర్చలలో పాల్గొన్నారు.

గోష్ఠి అనంతరం అధ్యక్షుడు డాక్టర్ కృష్ణస్వామి పత్రికలవారితో మాట్లాడుతూ ఫ్రెంచి ప్రతినిధి వాకౌట్ చేయలేదని, వ్యక్తిగత కారణాలపై బయటకు వెళ్ళారని అన్నారు.

అలీన రాజ్యాల శిఖరాగ్ర సభ

టిటో ప్రతిపాదనను గురించి ఢిల్లీకి సమాచారం లేదట

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 6— అలీన దేశాల శిఖరాగ్ర సభ విషయమై ప్రెసిడెంట్ టిటో ప్రతిపాదనలను గురించి ఇండియాకు అధికారికంగా ఎట్టి సమాచారం అందలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు.

చెక్ పరిణామాల దృష్ట్యా అలీన రాజ్యాల మహాసభ జరగాలని ప్రెసిడెంట్ టిటో ప్రతిపాదించినట్టు యుగోస్లావియా నుంచి వార్తలు వచ్చినవి.

ఈ విషయమై విదేశాంగ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ, అలీన రాజ్యాల మహాసభ జరగాలని కొద్దికాలం మాత్రమే టిటో సూచించారని, దానికి పెక్కు దేశాలు సూచనప్రాయంగా తమ సమ్మతిని తెలియజేసినవని అన్నారు.

సన్నాహక సమావేశాన్ని అడిస్ అబాబాలో ఏర్పాటుచేయాలని అప్పుడు నిర్ణయం గైకొన్నట్టు కూడా ఆయన చెప్పారు.

ఆ సమావేశానికి ఇథియోపియా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదని, అయితే ఈ విషయంలో ఏ మేరకు పురోభివృద్ధి జరిగినది తెలియదని ఆయన చెప్పారు.

ప్రెసిడెంట్ టిటో బహుశా ఆ సమావేశాన్ని గురించి ప్రస్తావించి వుండవచ్చునని విదేశాంగ శాఖ ప్రతినిధి తెలియజేశారు.

అణ్వస్త్ర రాకెట్ల పరిమితి సమస్య

జాన్సన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 6— అణ్వస్త్ర రాకెట్ల పరిమితిని గురించి చర్చించడానికి సోవియెట్ నాయకులతో అమెరికా త్వరలో శిఖరాగ్ర సమావేశం జరిపే అవకాశం లేదని ప్రెసిడెంట్ జాన్సన్ నేడిక్కడ చెప్పారు.

అద్యతనధోరణిలో ఏ దేశంతోను శిఖరాగ్ర సభ జరిపే అవకాశాలు ఏవీలేవని జాన్సన్ అన్నారు.

శాంతి సాధనకు ఎక్కడకైనా వెళ్ళడానికి తాను సిద్ధమేనని, అవసరమనిభావిస్తే ఏ విదేశ నాయకునితోనైనా చర్చలు జరపగలనని ఆయనస్పష్టంచేశారు.

సైగాన్‌లో స్ఫోటకం

ప్రభుత్వ భవనం ధ్వంసం: ఎనిమిది మంది మృతి

సైగాన్, సెప్టెంబర్ 6— సైగాన్‌లోని ప్రభుత్వ సమాచార కార్యాలయాన్ని వియత్కాంగ్ గెరిల్లాలు నేటి సాయంత్రం బాంబుతో పేల్చివేశారు. ఈ సందర్భంలో ఎనిమిదిమంది మరణించినట్టు, అదుగ

అగ్గిపెట్టెతో ఆట తెచ్చిపెట్టిన ముప్పు

తల్లి, ఇద్దరు పిల్లల మృతి

గౌహతి, సెప్టెంబరు 7— ఎనిమిది సంవత్సరాల బాలుడు కుమార్ అగ్గిపెట్టెతో ఆడుకుంటూ మొత్తం కుటుంబానికి విషాదం కలిగించిన సంఘటన నిన్న ఇక్కడ జరిగింది.

మధ్యాహ్నం సమయంలో తనతల్లి, సోదరి మరణించి పోతూ ఉండడం గమనించి కుమార్ పక్కన గదిలోకి వెళ్ళి అగ్గిపుల్ల వెలిగించాడు. ఆ సందర్భంలో అతని బట్టలకు నిప్పు అంటుకొనడంతో, భయపడి, పంటగదిలోకి పరుగెత్తుకొచ్చి నిద్రపోతున్న తల్లిపై పడ్డాడు. కొద్ది క్షణాలలో ముగ్గురు అగ్నిజ్వాలలకు ఆహుతయ్యారు.

పక్క గదినుంచి పొగరావడం చూచిన పొరుగింటి అసామి అక్కడకు పోయి చూచేసరికి తల్లి చనిపోయిఉందని, పిల్లలిద్దరు స్పృహతప్పి పడిఉన్నారని చెప్పినట్లు పోలీసువర్గాలు తెలియజేశాయి.

తరువాత ఆ పిల్లలిద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. కాని వారిద్దరూ తరువాత చనిపోయారు.

కోడూరు నియోజక వర్గం ఉప ఎన్నిక

అక్టోబర్ 13వతేదీనజరగగలదని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— కోడూరు నియోజక వర్గంనుంచి ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీకి ఉప ఎన్నిక అక్టోబర్ 13 వ తేదీన జరగగలదని ఎలెక్షన్ కమిషన్ నిన్న ప్రకటించింది.

శ్రీ ఎన్. పెద్దయ్య మృతివల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

సెప్టెంబర్ 18 వ తేదీలోగా నామినేషన్లు దాఖలు చేయాలి. 19 వ తేదీన స్క్రూటినీ జరుగుతుంది. 21 వ తేదీలోగా ఎవరైనా నామినేషన్లు ఉపసంహరించుకొనవచ్చు.

చండీఘర్ సమస్యపై మధ్యవర్తిత్వ ప్రతిపాదన

కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ వివరణ

చండీఘర్, సెప్టెంబర్ 7—

చండీఘర్ సమస్యకు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించినంత కాలం, మధ్యవర్తిత్వ ప్రతిపాదనపై కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకొనబోదని కేంద్రహోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చావన్ నిన్న సాయంత్రం యిక్కడ స్పష్టం చేశారు.

చండీఘర్ సమస్య "ఇంకా ముగియలేదు"ని కూడా ఆయన చెప్పారు.

ఇక్కడ జరిగిన పత్రికా గోష్ఠిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ, చండీఘర్ భవిష్యత్తును నిర్ణయించేందుకు జనాభిప్రాయ సేకరణకు సంబంధించిన ఏ ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వం చేయలేదని ఆయన తెలియచేశారు.

ఇక్కడ పంజాబ్, హరియానా రాజకీయ నాయకులతో తాను జరపబోయే చర్చల సందర్భంలో చండీఘర్ సమస్యను గురించి చర్చించబోనని కూడా ఆయన చెప్పారు.

గిల్ మంత్రివర్గంపై ప్రతిపక్షం చేసిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆ ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌గిల్ చేసిన వ్యాఖ్యలు తనకు అందాయని, ప్రతిపక్షం ఆరోపణలపై "మరికొంత సమాచారాన్ని, తన వ్యాఖ్యలను" పంపించమని పంజాబ్ గవర్నరు డాక్టర్ డి. సి పవతెను కోరినట్టు ఆయన తెలియజేశారు.

ఇంతకుముందు ప్రభుత్వం చేసిన నిర్ణయాలు ప్రత్యామ్నాయాలకు అనుగుణంగా లేనందున, వాటిని పునఃపరీక్ష చేయాలని పంజాబ్ రాష్ట్ర అధికారులకు చెప్పినట్టు హోంమంత్రి చెప్పారు.

పంజాబ్‌లో మైనారిటీ ప్రభుత్వాన్ని నడపాలన్న ప్రయోగం, "పరిపాలన కొనసాగింపుకు అవసరమైన స్థిరత్వభావం అది ఎప్పుడూ తీసుకొని రాలేకపోవడం వలన" విఫలమైందని శ్రీ చావన్ చెప్పారు.

ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయో పరిమితి 58 సంవత్సరాలు ఉండాలని శ్రీ చావన్ తన నిముఖతను వెలిబుచ్చారు.

అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ

కాంగ్రెసు వర్కింగ్ కమిటి 11 న పరిశీలించగలదట

న్యూఢిల్లీ సెప్టెంబరు 7— అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యను గురించి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ 11 వ తేదీన పరిశీలించవచ్చునని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ సూచనప్రాయంగా తెలియచేశారు.

ఈ విషయంలో ఇటీవల జరిగిన పరిణామాలు చాలా తీవ్రమైనవని, అస్సాం పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకూడా తిరస్కరించినదని ఆయన అన్నారు.

అందువల్ల దీనిలోగల చిక్కులను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పరిశీలించగలదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

బీహార్‌లోని ఛోటా నాగపూర్‌కు ప్రత్యేక రంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేయాలన్న సూచనను శ్రీ నిజలింగప్ప త్రోసిపుచ్చారు.

ఛోటా నాగపూర్‌కు ప్రత్యేక ఏ. సి. సి. ఏర్పాటువల్ల ప్రయోజనం తనకు కానరాలేదని ఆయన అన్నారు.

చతుర్థ ప్రణాళికకు రష్యా సహాయం

చర్చలకు మాస్కోకు 22న భారత ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7— చతుర్థ ప్రణాళిక ప్రాజెక్టులకు సోవియెట్ సహాయాన్ని గురించి చర్చలు జరపడానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. ఆర్. గాడ్గిల్ నాయకత్వాన అయిదుగురు సభ్యుల ప్రతినిధివర్గం 22 వ తేదీన మాస్కో బయలుదేరుతారు.

ఈ ప్రతినిధి వర్గంలో డాక్టర్ గాడ్గిల్‌తో పాటు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్, ఇద్దరు సీనియర్ ఉద్యోగులు శ్రీ కె.వి. రావు, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం, డాక్టర్ పి.సి. అలెగ్జాండర్ ప్రభృతులు వున్నారు.

ఈ ప్రతినిధివర్గం ఈ నెలాఖరు వరకు రష్యాలో వుంటుంది.

పాక్, చైనాల నుంచి దేశానికి ప్రమాదం

భారతీయ జనసంఘం కార్యవర్గం హెచ్చరిక

ఇండోర్, సెప్టెంబర్ 7— దేశభద్రతకు, సమైక్యతకు చైనా, పాకిస్తాన్ దేశాల నుంచి, దేశంలోని వారి ఏజంట్లనుంచి వస్తున్న ప్రమాదం గురించి భారతీయ జనసంఘం కార్యవర్గం భారత ప్రజలను, ప్రభుత్వాన్ని నిన్న ఇక్కడ అమోదించిన తీర్మానంలో హెచ్చరించాయి.

భారత విదేశాంగ విధానాన్ని పునర్నిర్ణయించాలన్న పార్టీ విధానాన్ని కమిటి ఆ తీర్మానములో పునరుద్ఘాటించింది. దేశ రక్షణావసరాలకు ప్రాధాన్యత యివ్వాలని కూడా కోరారు. పాకిస్తాన్‌కు అనుకూలంగా సోవియెట్ యూనియన్ విదేశాంగ విధానం మారినందున, పాకిస్తాన్‌కు అనుకూలంగా అరబ్ దేశాల విధానం కూడా తప్పకుండా మారుతుందని ఆ తీర్మానంలో వివరించారు. అందువలన పశ్చిమానియాదేశాల వల్ల ముఖ్యంగా ఇజ్రాయెల్ వల్ల భారతదేశవిధానం పునఃపరిశీలన చేయాలని కూడా కోరారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, సెప్టెంబర్ 7—

వెండి 1 కిలోగ్రాము	578.00
10 గ్రాములు	5.75

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	380.00
పాలకొల్లులో	330.00
అమలాపురంలో	300.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల	51.50
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుపట్ల	108.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	115.00
మినుములు	135.00
పెసలు	116.00
శనగలు	102.00
వేరుశనగ నూనె	367.10
వేరుశనగగవన్నె	145.00
వేరుశనగ నూనె	350.00
వేరుశనగ పిండి	40.00
ఆముదం నూనె	285.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, సెప్టెంబర్ 7— శ్రీ కె. జయప్రకాష్ రావు అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా ఉన్నాయి. ఫోన్ : నెం. (43989)

(ధరలు 100 కె. జి. లకు)

తెల్ల జొన్నలు	108.00 107.00
దప్పి జొన్నలు	88.00 98.00
ఎర్ర జొన్నలు	90.00 93.00
పసుపు	480.00 515.00
కందులు	118.00 122.00
ఎర్ర కందులు	115 00 120.00
పెసలు	120.00 123.00
మినుములు	136.0 140.00
శనగలు	100.00 105.00
ఉలవలు (నల్లవి)	85.00 89.00
బెల్లం	155.00 195.00
తైదలు	68.00 70.00

మద్రాసు

మద్రాసు, సెప్టెంబర్ 7— (ఓపెనింగ్)

మొక్క జొన్నలు	90.00 95.00
మిరపకాయలు	180.00 270.00
చింతపండు	125.00 210.00
ఉల్లిగడ్డలు	66.00 68.00
గోధుమలు (షర్బతి)	135.00 136.00
మక్క గోధుమలు	136.00 —
కుసుమలు	88.00 95.00
నువ్వులు	170.00 200.00
ఇలాతిపలుకులు, పెద్దవి	195.00 200.00
ఆముదాలు	105.00 108.00
వ్రత్తి గింజలు	65.00 80.00
పెద్ద కందిపప్పు	170.00 176.00
చిన్న కందిపప్పు	155.00 160.00
మినప్పప్పు	180.00 185.00
పెసరపప్పు	160.00 163.00
శనగపప్పు	118.00 120.00
వేరుశనగ పప్పు	165.00 166.00
ధనియాలు	145.00 170.00
ఇలాతికాయ	90.00 95.00

సత్యం చేసి దితనేనని పోలీసులు అనుమానంతో అతి త్వరలో విడుదల!



పాఠకులకు శుభవార్త — ప్రకటనదారులకు లాభవార్త

తెలుగు పాఠకలోకానికి వెలుగుదీపిక

ఆంధ్రజనత రాజకీయ సచిత్ర వార పత్రిక

అక్టోబరు 2వ తేదీ గాంధి జయంతినాడు వెలువడనున్నది.

ప్రతి సంచిక 16 పేజీలు, వెల 30 పైసలు.

సంవత్సర చందా : పోస్టు ద్వారా :	రు 15-00
6 మాసాలకు	రు. 7-50
3 మాసాలకు	రు. 3-75

తెలుగునాట ప్రతిచోట ఏజెంట్లు కావలెను.

8 కాపీలకు తక్కువకాకుండా ఏజన్సీ ఇవ్వబడదు. ఏజన్సీ కమీషను 10%

వివరములకు వెంటనే వ్రాయండి

మేనేజింగు డైరెక్టరు, "ఆంధ్ర జనత" గాంధి భవన్, హైదరాబాదు—1.

మీ చర్మాన్ని పుష్పదళంలాగ మెత్తగా, మృదువుగా, యౌవనంగా వుంచుకోండి

ఇందుకు మీ చర్మమందలి స్వాభావిక తేమను మీరు నిలబెట్టుకోవాలి. పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌లో గల ఒక ప్రత్యేకమైన పదార్థము, 'హ్యూమెక్టెంట్' చర్మపు తేమను నిలబెట్టి మీ చర్మాన్ని దుమ్ము, వాతావరణము నుండి రక్షిస్తుంది. □ తేలికైన, మంచువంటి పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మిమ్మలిని పొగమగా కనబడేటట్టు వుంచి మీ చర్మాన్ని ఎల్లప్పుడు అందంగా, మృదువుగా, యౌవనంగా వుంచుతుంది. □ పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ మాత్రమే రాసుకొంటే మీ ముఖము సహజ మనోహరత్వముతో వుంటుంది. లేకపోతే, అది రాసుకొని పౌడర్ అద్దుకోవచ్చును. పౌడర్ గంటలకొంది ఏకరీతిగా అంటుకొని వుంటుంది □ పాండ్స్-వ్యానిషింగ్ క్రీమ్—ప్రపంచమంతటా అందకత్తెలు వాడే క్రీమ్!

పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ పౌడర్ అద్దుకొనుటకు ఉత్తమమైనది

చిమ్మటో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

P-499

గౌరవాదరాలతో

శ్రీ మహాలక్ష్మిని శాశ్వతంగా తనయింట్లోనే కొలువుంచిన ఆదర్శ గృహిణి మధురగాథ!

అనుపమ సుబ్బారావు సమర్పించు బాబూ మూవీస్

"ఉండమ్మా బొట్టుపెడతా"

నిర్మాత: సి. సుందరం దర్శకుడు: కె. విశ్వనాథ్ B.A. సంగీతం: కె.వి. మహదేవన్

శ్రీ ఫిలిమ్స్

Printed and Published by K L N Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor Narla Venkateswara Rao.